


epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

సంపుటి : 19 సంచిక : 64 | 16-05-2026 శనివారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ Published from Nalgonda, circulated throughout Telangana state | పేజీలు : 12 వెల : రూ.1.00

# పెట్రో, డీజిల్ ధరల పెరుగుదల




## లీటర్‌పై కనీసంగా రూ.3 పెంపు

### ధరలు పెంచుతూ ఆయిల్ కంపెనీల నిర్ణయం

ఊహించినట్లుగానే.. దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగాయి. లీటరు పెట్రోల్‌పై సగటున రూ.3, డీజిల్‌పై రూ.3 పెంచుతూ ఆయిల్ కంపెనీలు నిర్ణయం తీసుకున్నాయి. పెరిగిన ధరలు శుక్రవారం ఉదయం 6 గంటల నుంచే అమల్లోకి వచ్చాయి. పశ్చిమాసియాలో కొనసాగుతోన్న సంక్షోభం నేపథ్యంలో.. ప్రపంచ వ్యాప్తంగా ముడి చమురు ధరలు పెరిగాయి. అయినప్పటికీ.. ప్రభుత్వరంగ చమురు కంపెనీలు దాదాపు 11 వారాల పాటు ఇంధన ధరలను స్థిరంగా ఉంచాయి. అయితే, అవి తీవ్ర ఆర్థికఒత్తిళ్లు ఎదుర్కొంటున్న నేపథ్యంలో.. లీటరుకు రూ.3 పెంచి వాహనదారులపై కొంత భారాన్ని మోపాయి. 2022 ఏప్రిల్ నుంచి పెట్రోల్, డీజిల్ ధరలు దాదాపు మారలేదు.

2






# వచ్చే ఏడాది నీట్ ఆన్‌లైన్ పరీక్ష

2

## లీకేజీని అరికట్టేందుకు చర్యలు

### కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్

నీట్ పేపర్ లీక్ వ్యవహారం సంచలనం సృష్టించింది. దాంతో మే 3న నిర్వహించిన పరీక్షను రద్దు చేసి, మళ్లీ జూన్ 21న ఈ పరీక్షను నిర్వహించనున్నట్లు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ శుక్రవారం వెల్లడించింది. ఈ నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ మీడియాతో మాట్లాడారు. వచ్చే ఏడాది నుంచి నీట్ పరీక్ష ఆన్‌లైన్‌లో నిర్వహిస్తామని వెల్లడించారు. జూన్ 21న నీట్ రీఎగ్జామ్ తేదీ ఖరారైంది. నీట్ ప్రశ్నపత్రం లీక్ ఆరోపణలపై విచారణకు ఆదేశించాం. ఇప్పటికే ఈ కేసును సీబీఐ విచారిస్తోంది. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం. విద్యార్థులకు ఎలాంటి నష్టం కలగకుండా చర్యలు తీసుకుంటున్నాం.



2

# ధరల పెంపుపై భగ్గుమన్న కాంగ్రెస్

దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరలను లీటర్‌కు రూ.3 చొప్పున పెంచుతూ ఆయిల్ కంపెనీలు కీలక నిర్ణయం తీసుకోవడంపై ప్రతి పక్షాలు తీవ్రంగా తప్పుబట్టాయి. ఈ క్రమంలో ప్రధాని మోదీపై కాంగ్రెస్ ఘాటు విమర్శలు చేసింది.



2

# పెట్రో ధరల పెంపు అనివార్యం

ఎట్రోల్, డీజిల్ ధరల పెంపును అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీలు రాజకీయంగా వాడుకొంటున్నాయని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి మండిపడ్డారు. ఈ రెండు పార్టీలకు పనీపాట్ లేదని.. అందువల్లే ఈ తరహా ఆరోపణలు చేస్తున్నాయం టూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# జహీరాబాద్‌లో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్

- రూ.650 కోట్ల పెట్టుబడితో భారీ ఫుడ్ ఇండస్ట్రీ
- దామోదరతో కలసి ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు
- త్రీ ట్రిలియన్ ఎకానమీ లక్ష్యం అని వెల్లడి

2

తెలంగాణ రైజింగ్‌తో త్రీ ట్రిలియన్ ఎకానమీ కోసం తాము పనిచేస్తున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు వ్యాఖ్యానించారు. జహీరాబాద్ లాంటి ప్రాంతంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు కోసం తాము కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. శుక్రవారం కొండాపూర్ మండలం తొగర్ పల్లిలో మంత్రులు శ్రీధర్ బాబు, దామోదర రాజనర్సింహలు పర్యటించారు. రూ.650 కోట్ల పెట్టుబడితో 44 ఎకరాల్లో భారీ ఫుడ్ ఇండస్ట్రీకి మంత్రులు భూమి పూజ చేశారు.






2

# హైస్పీడ్ రైలు కారిడార్ ప్రాజెక్టులు

## రైల్వేశాఖతో కలసి ప్రతిపాదనలు సిద్ధం చేయండి

### అధికారులను ఆదేశించిన సిఎస్ రామకృష్ణారావు

హైదరాబాద్ కేంద్రంగా ప్రతిపాదిత హైస్పీడ్ రైలు కారిడార్ ప్రాజెక్టులపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు.

# జవహర్ నగర్ దోపిడీ కేసులో పురోగతి

## ప్రధాన నిందితులను పట్టుకున్న పోలీసులు

హైదరాబాద్,

జవహర్‌నగర్ నేపాలీ ముఠా దోపిడీ కేసులో పోలీసులు పురోగతి సాధించారు. ఈ కేసులో ప్రధాన నిందితులుగా ఉన్న మమత అలియాస్ మీనా కడాయత్, ఆమె భర్త రమేశ్‌లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నేపాల్ సరిహద్దుల్లో ఈ దంపతులు అరెస్ట్ అయ్యారు. ఈ కేసులో నిందితులుగా ఉన్న మరో నలుగురి కోసం పోలీసులు ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. చోరీ జరిగిన రోజు యజమాని ద్విచక్ర వాహనాన్ని తీసుకుని దుండగులు పరారయ్యారు. ఆ బైక్‌ను యాప్రాల్లోని పెట్రోల్ బంకు వద్ద వదిలి వెళ్లినట్లు పోలీసులు గుర్తించారు. ఈ కేసుతో సంబంధం ఉన్న ఏజెంట్ భీమ్‌ను పోలీసులు విచారిస్తున్నారు. ప్రధాన నిందితులను రేపటిలోగా హైదరాబాద్‌కు తరలించనున్నట్లు సమాచారం. తలదాచుకున్నట్లు తెలుస్తోంది.



2

# కెసిఆర్ టిమ్స్ పేరుతో 4 ఆస్పత్రులకు శ్రీకారం చుట్టారు : కెటిఆర్

హైదరాబాద్ అంటే ఒకప్పుడు గాంధీ, నిమ్స్, ఉస్మానియా ఉండేవని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తెలిపారు. మాజీ సిఎం కెసిఆర్ పేదల వైద్యానికి అంతే ప్రాధాన్యత ఇచ్చారని, కెసిఆర్ ఉండి ఉంటే రెండేళ్ల క్రితమే పూర్తయ్యేదని అన్నారు. సనత్ నగర్ టిమ్స్ ను సందర్శించారు. టిమ్స్ వైద్యసేవల గురించి అడిగి తెలుసుకున్నారు. తదుపరి ఆయన మీడియాతో మాట్లాడారు. తొమ్మిదిన్నరేళ్లలోనే కెసిఆర్ జిల్లాలో మెడికల్ కాలేజీలు నిర్మించార కెటిఆర్ కొనియాడారు.

# వచ్చే ఏడాది నీట్ ఆన్‌లైన్ పరీక్ష

### లీకేజీని అరికట్టేందుకు చర్యలు

### కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్

**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**

నీట్ పేపర్ లీక్ వ్యవహారం సంచలనం సృష్టించింది. దాంతో మే 3న నిర్వహించిన పరీక్షను రద్దు చేసి, మళ్లీ జూన్ 21న ఈ పరీక్షను నిర్వహించనున్నట్లు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ శుక్రవారం వెల్లడించింది. ఈ నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ మీడియాతో మాట్లాడారు. వచ్చే ఏడాది నుంచి నీట్ పరీక్ష ఆన్‌లైన్‌లో నిర్వహిస్తామని వెల్లడించారు. జూన్ 21న నీట్ రీఎగ్జామ్ తేదీ ఖరారైంది. నీట్ ప్రశ్నపత్రం లీక్ ఆరోపణలపై విచారణకు ఆదేశించాం. ఇప్పటికే ఈ కేసును సీబీఐ విచారిస్తోంది. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం. విద్యార్థులకు ఎలాంటి నష్టం కలగకుండా చర్యలు తీసుకుంటున్నాం. వారు నష్టపోకూడదనే పరీక్ష రద్దు చేసి మళ్లీ నిర్వహిస్తున్నాం అని వివరించారు. విద్యార్థుల భవిష్యత్తు బాగుండేలా చూడటమే మా మొదటి లక్ష్యం. పరీక్ష పారదర్శకంగా నిర్వహించడమే మా ప్రధాన కర్తవ్యం. ఏటా కోటి మందికి ఎన్టీఏ పరీక్షలు నిర్వహిస్తోంది. పేపర్ ఎలా లీక్ అయింది.. ఎవరి నుంచి ఎక్కడికి వెళ్లిందన్న పూర్తి వివరాలు పూర్తి బహిర్గతమవుతాయి. ఈసారి ఎలాంటి పరిస్థితుల్లోనూ మాల్ ప్రాక్టీస్ జరగకుండా చూసుకుంటాం. రీటెస్ట్ కోసం విద్యార్థులు నచ్చిన నగరాన్ని ఎంచుకోవడానికి వారం రోజులు గడువు ఇస్తున్నాం. జూన్ 14న అడ్మిట్ కార్డులు విడుదల చేస్తాం. నీట్ కోసం మళ్లీ ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదు. సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతోన్న వార్తలు చూసి విద్యార్థులు ఆందోళన చెందొద్దని ధర్మేంద్ర ప్రధాన్ అన్నారు.

# ధరల పెంపుపై భగ్గుమన్న కాంగ్రెస్

### ఇక సైకిలే దిక్కన్న అఖిలేశ్ యాదవ్

**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**

దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరలను లీటర్‌కు రూ.3 చొప్పున పెంచుతూ ఆయిల్ కంపెనీలు కీలక నిర్ణయం తీసుకోవడంపై ప్రతిపక్షాలు తీవ్రంగా తప్పుబట్టాయి. ఈ క్రమంలో ప్రధాని మోదీపై కాంగ్రెస్ ఘాటు విమర్శలు చేసింది. 'ద్రవ్యోల్బణ వ్యక్తి మోదీ. ఈరోజు మరోసారి ప్రజలపై కొరడా ఝుళిపించారు' అంటూ కాంగ్రెస్ తన అధికారిక ఎక్స్ ఖాతా వేదికగా విమర్శలు చేసింది. పెట్రోల్, డీజిల్, సీఎన్‌జీ ధరల పెంపును ఇటీవల ముగిసిన అసెంబ్లీ ఎన్నికలకు ముడిపెట్టింది. ఎన్నికలు ముగిసిన వెంటనే మోదీ తన వసూళ్లు ప్రారంభించారంటూ ఆరోపించింది. ఎన్నికల తర్వాత ఇంధన ధరలు పెరుగుతాయన్నది ఊహించినదే అంటూ తృణమూల్ కాంగ్రెస్ దుయ్యబట్టింది. ప్రజలపై భారాన్ని తగ్గించేందుకు పెట్రోల్, డీజిల్‌పై విలువ ఆధారిత పన్ను తగ్గిస్తుందా అంటూ పశ్చిమబెంగాల్‌లో కొత్తగా కొలువుదీరిన భాజపా నేతృత్వంలోని ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. కేంద్రం ఇంధన ధరలు పెంచడంపై సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ వ్యంగ్యంగా స్పందించారు. 'మీరు ముందుకుసాగాలంటే.. సైకిల్ ఒక్కటే ఆప్షన్' అని ఎక్స్‌లో పోస్టు పెట్టారు. దీనికి సైకిల్ తొక్కుతూ ఉన్న క్యారికేచర్‌ను పంచుకున్నారు. 'సైకిల్ పైనే ప్రయాణం కొనసాగిస్తామని ఇదివరకే చెప్పాం' అని దానికి ఆయన క్యాప్షన్ పెట్టారు. కాగా.. సమాజ్‌వాదీ పార్టీ గుర్తు సైకిల్ కావడం గమనార్హం. ఇక, పశ్చిమాసియా సంక్షోభం కారణంగా ప్రపంచవ్యాప్తంగా ముడి చమురు ధరలు పెరిగాయి. దీంతో ప్రభుత్వరంగ చమురు కంపెనీలపై ఆర్థిక ఒత్తిళ్లు ఎక్కువయ్యాయి. ఈక్రమంలోనే లీటరు పెట్రోల్‌పై సగటున రూ.3, డీజిల్‌పై రూ.3 పెంచుతూ ఆయిల్ కంపెనీలు నిర్ణయం తీసుకున్నాయి.

# పెట్రో ధరల పెంపు అనివార్యం

### కాంగ్రెస్, బిఆర్ఎస్‌లవి పనీపాటలేని విమర్శలు

### మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

పెట్రోల్, డీజిల్ ధరల పెంపును అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీలు రాజకీయంగా వాడుకొంటున్నాయని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి మండిపడ్డారు. ఈ రెండు పార్టీలకు పనీపాట లేదని.. అందువల్లే ఈ తరహా ఆరోపణలు చేస్తున్నాయంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. దయచేసి ఆ యా పార్టీల నేతల మాటలు విని మోసపోవద్దంటూ ప్రజలకు స్పష్టం చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లో పెట్రోల్, డీజిల్ ధరలు పెంపుపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. దేశవ్యాప్తంగా పెట్రోలు ధరలు పెరిగాయన్నారు. ఈ పెంచిన ధరలు శుక్రవారం ఉదయం నుంచి అమల్లోకి వచ్చాయని చెప్పారు. అమెరికా, ఇరాన్ యుద్ధ ప్రభావంతోనే పెట్రోల్, డీజిల్ ధరలు పెంపు అనివార్య మైందన్నారు. అంతేకానీ ఇది ప్రజల మీద భారం వేసేందుకు కాదన్నారు. క్రూడాయిల్ దిగుమతికి భారీగా ఖర్చు అవుతుందని వివరించారు. అందుకోసమే కేంద్రం ఈ నిర్ణయం తీసుకుందని ఆయన వివరించారు. అంతర్జాతీయ స్థాయిలో అమెరికా, జర్మనీ, జపాన్ తదితర దేశాల్లో పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగాయని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సోదాహరణగా వివరించారు. పెట్రోల్, డీజిల్ లీటర్ ధరలు రూ.3కు పైగా పెంచుతూ ఆయిల్ కంపెనీలు నిర్ణయం తీసుకున్నాయి. వీటి ధరలు పెంచడం వల్ల ప్రజలపై అదనపు భారం పడుతుందంటూ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు విమర్శలు గుప్పిస్తున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పైవిధంగా స్పందించారు.

# హైస్పీడ్ రైలు కారిడార్ ప్రాజెక్టులు

### రైల్వేశాఖతో కలసి ప్రతిపాదనలు సిద్ధం చేయండి

### అధికారులను ఆదేశించిన సిఎస్ రామకృష్ణారావు

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

హైదరాబాద్ కేంద్రంగా ప్రతిపాదిత హైస్పీడ్ రైలు కారిడార్ ప్రాజెక్టులపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. శుక్రవారం డా.బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో ఆయన సమీక్షించారు. తెలంగాణ ప్రభుత్వం, కేంద్ర రైల్వే శాఖ భాగస్వామ్యంతో ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సి.ఎస్ అధికారులను ఆదేశించారు. ప్రాజెక్టు రిపోర్టులు, ప్రాజెక్టు అమలులో అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో కలసి పనిచేయాలని, ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ, కనెక్టివిటీ, మౌలిక వసతుల అభివృద్ధి, ఇతర అంశాలపై తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. హైదరాబాద్ నుండి ముంబై, చెన్నై, బెంగళూరు ప్రధాన నగరాలకు అనుసంధానించే హై స్పీడ్ రైల్ ప్రాజెక్టు వలన తెలంగాణ రైజింగ్ 2047 ఎకనామిక్ గ్రోత్ కారిడార్ గా అభివృద్ధి చెందే అవకాశం ఉందని సి.ఎస్ పేర్కొన్నారు. దేశంలో వేగవంతమైన రవాణా వ్యవస్థకు హై స్పీడ్ రైలు ప్రాజెక్టు నిలుస్తుందని, ప్రజల భవిష్యత్ అవసరాలకు, పారిశ్రామిక, ఐటి, పర్యాటక రంగాలలో అభివృద్ధికి ఈ ప్రాజెక్ట్ ఉపకరిస్తుందని సి.ఎస్ తెలిపారు. హైదరాబాద్, పూనే,ముంబై హై స్పీడ్ రైల్ మార్గానికి సంబంధించి డి.పి.ఆర్ సిద్ధం అయ్యిందని రైల్వే అధికారులు తెలిపారు. సూమారు 671 కి. మీటర్ల మార్గానికి ప్రతిపాదనలు సిద్ధం చేశామని, తెలంగాణ రాష్ట్రంలో 93 కి. మీటర్ల మేరకు భూ సేకరణ అవసరం ఉంటుందని, అదేవిధంగా హైదరాబాద్ – బెంగళూరు కారిడార్, హైదరాబాద్– చెన్నై కారిడార్ లో సూమారు 123 కి.మీటర్ల నిడివిలో భూసేకరణ అవసరమని, కోకాపేట, శంషాబాద్ ప్రాంతాలలో రైల్వే డిపోలకు కొంత భూసేకరణ చేయాలని అధికారులు పేర్కొన్నారు. వీటికి సంబంధించి రోడ్లు, భవనాల శాఖ, హెచ్.యం.డి.ఎ, జీఎంఆర్ ఎయిర్ పోర్టు అధికారులు కేంద్ర రైల్వే ప్రాజెక్టు అధికారులతో సమన్వయం చేసుకొని హై స్పీడ్ రైలు ప్రాజెక్ట్ కు సహకరించాలని సి.ఎస్ అన్నారు. ఈ సమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు వికాస్ రాజ్, నవీన్ మిట్టల్, ఊఓఆం మెట్రోపాలిటన్ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, కేంద్ర రైల్వే శాఖ అధికారులు, జీఎంఆర్ ఎయిర్ పోర్టు అధికారులు పాల్గొన్నారు.



# పెట్రో, డీజిల్ ధరల పెరుగుదల

### లీటర్‌పై కనీసంగా రూ.3 పెంపు ధరలు పెంచుతూ ఆయిల్ కంపెనీల నిర్ణయం

**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**



: ఊహించినట్లుగానే.. దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగాయి. లీటరు పెట్రోల్‌పై సగటున రూ.3, డీజిల్‌పై రూ.3 పెంచుతూ ఆయిల్ కంపెనీలు నిర్ణయం తీసుకున్నాయి. పెరిగిన ధరలు శుక్రవారం ఉదయం 6 గంటల నుంచే అమల్లోకి వచ్చాయి. పశ్చిమాసియాలో కొనసాగుతోన్న సంక్షోభం నేపథ్యంలో.. ప్రపంచవ్యాప్తంగా ముడి చమురు ధరలు పెరిగాయి. అయినప్పటికీ.. ప్రభుత్వరంగ చమరు కంపెనీలు దాదాపు 11 వారాల పాటు ఇంధన ధరలను స్థిరంగా ఉంచాయి. అయితే, అవి తీవ్ర ఆర్థికఒత్తిళ్లు ఎదుర్కొంటున్న నేపథ్యంలో.. లీటరుకు రూ.3 పెంచి వాహనదారులపై కొంత భారాన్ని మోపాయి. 2022 ఏప్రిల్ నుంచి పెట్రోల్, డీజిల్ ధరలు దాదాపు మారలేదు. అయితే, లోక్‌సభ ఎన్నికలకు ముందు 2024 మార్చిలో లీటరుకు రూ.2 చొప్పున తగ్గించాయి. తాజా ఉద్రిక్తతల నేపథ్యంలో దేశంలో ఇంధన ధరలు పెరుగుతాయంటూ ఇటీవల పెద్దఎత్తున ప్రచారం జరిగింది. అయితే, సరిపడా నిల్వలు ఉన్నాయంటూ కేంద్రం వాటిని ఎప్పటికప్పుడు తోసిపుచ్చుతూ వచ్చింది. ఈ క్రమంలో ధరలు పెంచడం గమనార్హం. కాగా.. ఈ ప్రకటనలకు ముందే ఇంధన ధరలు భారీగా పెరిగే అవకాశం ఉందనే వార్తలు దేశంలోని వాహనదారులను ఆందోళనకు గురిచేశాయి. దీంతో పెట్రోల్ బంకుల వద్ద బారులు తీరారు. ఈ క్రమంలో కొన్ని బంకుల్లో నో స్టాక్ బోర్డులు దర్శనమిస్తున్నాయి. సీఎన్‌జీ వాహనదారులకు కూడా గ్యాస్ కంపెనీలు షాకిచ్చాయి. కిలో సీఎన్‌జీని రూ.2 చొప్పున పెంచాయి. ఆంధ్రప్రదేశ్‌లో పెట్రోల్‌పై రూ3.29, డీజిల్‌పై రూ.3.14, తెలంగాణలో పెట్రోల్, డీజిల్‌పై రూ.3 చొప్పున ఆయిల్ కంపెనీలు పెంచాయి. పెట్రోల్ ధరలు: ఢిల్లీలో రూ.97.77, కోల్‌కతాలో 108.74, ముంబయిలో 106.68 , చెన్నైలో 103.67 (?2.83)గా ఉండనున్నాయి. ఇక డీజిల్ ధరలు: ఢిల్లీలో 90.67, కోల్‌కతాలో 95.13, ముంబయి 93.14, చెన్నైలో 95.25గా ఉండనున్నాయి. దాంతో దేశంలోని ప్రధాన మెట్రో నగరాల్లో వీటి ధరలు మారాయి. పశ్చిమాసియాలో చోటు చేసుకున్న పరిణామాల నేపథ్యంలో ప్రపంచంలో ముడి చమురు ధరలు విపరీతంగా పెరిగాయి. దీంతో పెట్రోల్, డీజిల్ ధరలు పెంచాలని ఆయిలు కంపెనీలు నిర్ణయించాయి. ఈ ఏడాది మార్చి, ఏప్రిల్ మాసాల్లోనే పెట్రోల్, డీజిల్ ధరలు పెంచిన సంగతి తెలిసిందే. ఆంధ్రప్రదేశ్‌లో పెట్రోల్‌పై రూ.3.29, డీజిల్‌పై రూ.3.14పై పెంచాయి. తెలంగాణలో పెట్రోల్, డీజిల్‌పై రూ.3 చొప్పున ధరలు పెంచాయి.

# జహీరాబాద్‌లో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్

### రూ.650 కోట్ల పెట్టుబడితో భారీ ఫుడ్ ఇండస్ట్రీ

### దామోదరతో కలసి ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు

### త్రీ ట్రిలియన్ ఎకానమీ లక్ష్యం అని వెల్లడి

**సంగారెడ్డి, అక్షరకలం ప్రతినిధి**







తెలంగాణ రైజింగ్‌తో త్రీ ట్రిలియన్ ఎకానమీ కోసం తాము పనిచేస్తున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు వ్యాఖ్యానించారు. జహీరాబాద్ లాంటి ప్రాంతంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు కోసం తాము కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. శుక్రవారం కొండాపూర్ మండలం తొగరపల్లిలో మంత్రులు శ్రీధర్ బాబు, దామోదర రాజనర్సింహలు పర్యటించారు. రూ.650 కోట్ల పెట్టుబడితో 44 ఎకరాల్లో భారీ ఫుడ్ ఇండస్ట్రీకి మంత్రులు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో నిర్మలా జగ్గారెడ్డి, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి పాల్గొన్నారు. 1500 మంది స్థానిక మహిళలకు ఉపాధి కల్పనే లక్ష్యంగా కేజేఎస్ యూనిట్‌కి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడారు. తొగరపల్లిలో ఇంత పెద్ద పరిశ్రమ రావడానికి నిర్మల జగ్గారెడ్డి, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి కారణమని చెప్పుకొచ్చారు. 1500 మంది మహిళలకు ఈ పరిశ్రమతో ఉపాధి లభిస్తుందని తెలిపారు. ఈ పరిశ్రమ పూర్తిగా కాలుష్య రహితమని అన్నారు. ఈ ప్రాంత ప్రజలకు ఉపాధి కల్పించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందని స్పష్టం చేశారు. రాబోయే కాలంలో అంతర్జాతీయ కారిడార్‌లో ఓ ఇండస్ట్రీ నెలకొల్పుతామని వెల్లడించారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో అంతర్జాతీయ సదస్సులో పాల్గొని పరిశ్రమల కోసం పెట్టుబడులను ఆకర్శిస్తున్నామని చెప్పుకొచ్చారు. స్థానిక యువతకు ఉపాధే లక్ష్యంగా తాము పనిచేస్తున్నామని తెలిపారు. రాబోయే కాలంలో 2047 నాటికి దేశ జాతీయ ఉత్పత్తిలో 10 శాతం ఉత్పత్తి పెంచేలా తాము పనిచేస్తున్నామని మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రంలోనే మొదట పరిశ్రమలు సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరులో ఏర్పడ్డాయని మంత్రి దామోదర రాజనర్సింహ వ్యాఖ్యానించారు. మంత్రి శ్రీధర్‌బాబుకి పరిశ్రమల శాఖ తగినవిధంగా సెట్ అవుతుందని తెలిపారు. మెదక్ ప్రజలు చాలా అదృష్టవంతులని చెప్పుకొచ్చారు. వెనుకబడ్డ ప్రాంతాల్లో పరిశ్రమలు వస్తే ఆ ప్రాంత ప్రజలకు ఉపాధి లభిస్తుందని దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు. మంత్రి శ్రీధర్ బాబు ఈ పరిశ్రమ ఏర్పాటు కోసం సహకరించారని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తెలిపారు. 1500 మంది మహిళలకు ఈ పరిశ్రమతో ఉపాధి లభిస్తుందని అన్నారు. సంగారెడ్డి జిల్లాకు కేంద్ర సంస్థలను తీసుకువచ్చామని జగ్గారెడ్డి తెలిపారు.

# కెసిఆర్ టిమ్స్ పేరుతో 4 ఆస్పత్రులకు శ్రీకారం చుట్టారు : కెటిఆర్

**హైదరాబాద్**

అంటే ఒకప్పుడు గాంధీ, నిమ్స్, ఉస్మానియా ఉండేవని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తెలిపారు. మాజీ సిఎం కెసిఆర్ పేదల వైద్యానికి అంతే ప్రాధాన్యత ఇచ్చారని, కెసిఆర్ ఉండి ఉంటే రెండేళ్ల క్రితమే పూర్తయ్యేదని అన్నారు. సనత్ నగర్ టిమ్స్ ను సందర్శించారు. టిమ్స్ వైద్యసేవల గురించి అడిగి తెలుసుకున్నారు. తదుపరి ఆయన మీడియాతో మాట్లాడారు. తొమ్మిదిన్నరేళ్లలోనే కెసిఆర్ జిల్లాలో మెడికల్ కాలేజీలు నిర్మించారని, హైదరాబాద్ చుట్టూ వైద్యసేవలు అందుబాటు లో ఉండాలని.. టిమ్స్ పేరుతో 4 ఆస్పత్రులకు కెసిఆర్ శ్రీకారం చుట్టారని కెటిఆర్ కొనియడారు. కార్పొరేట్ ఆస్పత్రులను తలదన్నేలా టిమ్స్ నిర్మాణం జరిగిందని, సర్కారు దవాఖానాకు వచ్చేలా ఏర్పాట్లు ఉన్నాయని తెలియజేశారు. వరంగల్ లో 2వేల పడకలతో ఎంజిఎం ఆస్పత్రిని నిర్మాణం చేశామని, సనత్ నగర్ టిమ్స్ లో 1000 బెడ్స్ తో నిర్మించారని అన్నారు. రోగుల అటెండెంట్స్ కోసం 200 పడకలతో ధర్మశాల నిర్మాణం చేశారని, ఒక్కొక్క టిమ్స్ ఆస్పత్రుల్లో 16 ఆపరేషన్ థియేటర్లు ఉన్నాయని, విఐపిల కోసం 30 సూట్లు కూడా ఏర్పాటు చేశారని చెప్పారు. పరిశోధనల కోసం అడామిక్, రీసెర్చ్ బ్లాక్, ఆడిటోరియం నిర్మించామని, 1000 కార్లు ఉండేలా పార్కింగ్ ఏర్పాటు చేశామని అన్నారు. సనత్ నగర్, అల్వాల్, గచ్చిబౌలి, ఎల్బీనగర్, వరంగల్ టిమ్స్ ను పూర్తి చేయాలని, ప్రభుత్వం బేషజాలకు పోకుండా నిర్మాణాలు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. 350 బస్తీదవాఖానాలు పెట్టినామని, 4 ఆస్పత్రుల్లో 1200 ఐసియూ బెడ్స్ ఏర్పాటు చేశామని కెటిఆర్ స్పష్టం చేశారు.

# యుద్ధరంగంలో డ్రోన్ టెక్నాలజీ గేమ్ ఛేంజర్

### రక్షణ రంగంలో భారత్ స్వావలంబన దిశగా పురోగతి

### పుట్టపర్తి పర్యటనలో కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్

**పుట్టపర్తి, క్షరకలం ప్రతినిధి**

యుద్ధరంగంలో డ్రోన్ టెక్నాలజీ గేమ్ ఛేంజర్ అని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ వ్యాఖ్యానించారు. ఆర్థిక, వ్యవసాయ శాఖల్లో డ్రోన్ కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. ఏపీలో రూ.480 కోట్లతో భారత్ డైనమిక్స్ లిమిటెడ్ ప్రారంభిస్తున్నామని చెప్పుకొచ్చారు. శుక్రవారం పుట్టపర్తిలో కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌సింగ్, సీఎం చంద్రబాబు పర్యటించారు. పుట్టపర్తిలో యుద్ధ విమానాల తయారీ పరిశ్రమకు శంకుస్థాపన చేశారు. రూ.15,803 కోట్లతో ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టారు. పుట్టపర్తి – కోడూరు రోడ్డులోని 130 ఎకరాల విస్తీర్ణంలో డిఫెన్స్ పరిశ్రమను ఏర్పాటు చేస్తున్నారు. ఈ సందర్భంగా రాజ్‌నాథ్‌సింగ్ మాట్లాడారు. ఆయుధ ఉత్పత్తిలో స్వావలంబన దిశగా భారత్ అధ్యయనం చేస్తోందని తెలిపారు. రక్షణ శాఖలో సంపూర్ణ స్వావలంబన సాధించాలనేది కేంద్ర లక్ష్యమని ఉద్ఘాటించారు. గత పదేళ్లలో ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల మధ్య అంతరం తగ్గించడానికి కృషి చేస్తున్నామని చెప్పుకొచ్చారు. డ్రోన్ హబ్‌గా కర్నూలు ఉంటుందని స్పష్టం చేశారు. ఆ దిశగా ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందని రాజ్‌నాథ్‌సింగ్ పేర్కొన్నారు. పబ్లిక్, ప్రైవేటు రంగాలు చేయిచేయి కలిపి నడుస్తున్నాయని తెలిపారు. గత పదేళ్లలో ప్రభుత్వ, ప్రైవేటు రంగాల మధ్య అంతరాన్ని తగ్గించామన్నారు. 'యుద్ధ రంగంలో డ్రోన్ టెక్నాలజీ ఒక గేమ్ ఛేంజర్‌గా నిలిచింది. 8 డ్రోన్ కంపెనీలు కలిసి కర్నూలులో డ్రోన్ సిటీ ప్రారంభానికి సిద్ధమయ్యాయి. ఇక నుంచి కర్నూలును డ్రోన్ హబ్‌గా పిలుస్తారు. ఆర్థిక వ్యవస్థ, వ్యవసాయరంగంలో కూడా డ్రోన్ పాత్ర కీలకంగా మారింది. హెచ్ఎఫ్‌సీఎల్ రూ.1294 కోట్ల పెట్టుబడితో రాబోతోంది. ఆయుధాల తయారీ రంగంలో స్వావలంబన దిశగా కొత్త అధ్యాయం ప్రారంభం కాబోతోంది.

# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయండి

## జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ క్షేత్రస్థాయిలో సమస్యలను పరిష్కరించాలని ప్రత్యేక అధికారులకు కీలక ఆదేశాలు

**ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం**





ధాన్యం కొనుగోళ్లను మరింత ముమ్మరం చేసేందుకు మండల ప్రత్యేక అధికారులు కొనుగోలు కేంద్రాలను సందర్శించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర ఆదేశించారు.శుక్రవారం ఆయన కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో ప్రభుత్వం ప్రాధామ్య పథకాలపై సమీక్షించారు. ప్రభుత్వ పథకాల లక్ష్యాల సాధనలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని చెప్పారు. ధాన్యం కొనుగోళ్లు ముమ్మరం చేసేందుకు గాను మండలాల ప్రత్యేక అధికారులు మండలాలకు వెళ్లి ధాన్యం కొనుగోళ్లు ఎక్కువగా పెండింగ్ ఉన్న కేంద్రాలను సందర్శించి కారణాలను విశ్లేషించాలని, లారీలు, హమాలీల కొరత ఉన్నట్లయితే వెంటనే సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. జిల్లాకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్లు నూటికి నూరు శాతం గ్రౌండింగ్ చేయాలని, గ్రౌండింగ్ కాని వాటిని రద్దుచేసి కొత్త లబ్ధిదారులను ఎంపిక చేసే ప్రక్రియ వేగవంతం చేయాలని చెప్పారు. ఎల్-3 నుండి ఎల్-1 కు వచ్చే కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. జూన్ 2న నిర్వహించనున్న లక్ష గృహప్రవేశాల కార్యక్రమానికి జిల్లాకు 6 వేల ఇళ్ల లక్ష్యం కేటాయించబడిందని, నిర్దేశించిన సమయానికి ఇండ్ల నిర్మాణం పూర్తి చేసి ప్రారంభోత్సవాలకు సిద్ధం చేయాలని ఆదేశించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో మీటర్లు, ఫ్యాన్లు, ట్యూబ్‌లైట్లు, టాయిలెట్లు తదితర మౌలిక వసతులను పూర్తిచేయాలని తెలిపారు. ఎన్ఆర్‌జీఎస్ నిధులతో చేపడుతున్న పనులపై మండలాల వారీగా లేబర్ రిపోర్టులు సేకరించాలని, జీపీ భవనాలు, వీవో భవనాలు, సీసీ రోడ్లు, స్కూల్ కాంపౌండ్ వాల్స్, అగ్రికల్చర్ గోదాములు, ఫుడ్ కోర్ట్ భవనాల నిర్మాణాలను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.జీవో నెంబర్ 32 ప్రకారం ఉద్యోగుల బదిలీలు పారదర్శకంగా నిర్వహించాలని, ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ప్రాధాన్యత క్రమంలో ఉద్యోగులకు అవకాశం కల్పించాలని, బదిలీలలో ఎలాంటి సమస్యలకు అవకాశం ఇవ్వకుండా బదిలీల ప్రక్రియ నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. జిల్లా అధికారులు నెలలో కనీసం 15 రోజులు క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు త్వరితగతిన అమలయ్యేలా పర్యవేక్షించాలని చెప్పారు. కాగా ప్రభుత్వ కార్యాలయాల పనులు మరింత వేగంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు ఏఐ టూల్స్ ను ఎలా వినియోగించుకోవాలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సమావేశానికి రెవిన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, జిల్లా పరిషత్ సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి, జిల్లా అధికారులు హాజరయ్యారు.

## జనగణన పేరుతో సైబర్ మోసాలు

### ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**ఎస్పీ శరత్ చంద్ర పవర్**

**అక్షరకలం నల్గొండ**

భారత ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న 'జనగణన--2027' ప్రక్రియలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని, అదే సమయంలో ఈ పేరుతో జరిగే సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ సూచించారు. శుక్రవారం స్వయంగా స్వీయ గణన ప్రక్రియలో పాల్గొన్న ఎస్పీ, వివరాల నమోదుపై ప్రజలకు పలు కీలక సూచనలు చేశారు.దేశ భవిష్యత్ ప్రణాళికలు, సంక్షేమ పథకాలు, మౌలిక సదుపాయాల కల్పనకు ఈ గణాంకాలే కీలకం.?విద్యా, వైద్యం, తాగునీరు వంటి రంగాల్లో అభివృద్ధికి సమగ్ర సమాచారం అవసరం.?ప్రజలు అందించే వ్యక్తిగత వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని పేర్కొన్నారు.జనగణన పేరుతో వచ్చే ఫోన్ కాల్స్, మెసేజ్‌లు లేదా లింకుల పట్ల జాగ్రత్తగా ఉండాలని ఎస్పీ హెచ్చరించారు. అధికారిక ఎన్యూమరేటర్లు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆధార్, బ్యాంక్ ఖాతా, ఏటీఎం పిన్, లేదా ఓటీపీ వివరాలు అడగరు.?కేవలం కుటుంబ సభ్యుల సంఖ్య, విద్య, ఉపాధి, గృహ వసతుల వంటి సాధారణ వివరాలు మాత్రమే చెప్పాలి. ఎవరైనా అనుమానాస్పదంగా వివరాలు అడిగితే వెంటనే 1930 హెల్ప్‌లైన్ నంబర్‌కు లేదా స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయాలి.ప్రభుత్వ గుర్తింపు కార్డులతో వచ్చే ఎన్యూమరేటర్లకు ప్రజలు పూర్తి సహకారం అందించి, సరైన సమాచారంతో జనగణన-2027ను విజయవంతం చేయాలని ఎస్పీ కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్యూమరేటర్లు ఎండి. ఉస్మాన్, మారోజు మల్లిక్ పాల్గొన్నారు.

## ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్**

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 15:**



ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం నిర్వహణలో భాగంగా ప్రజల సౌకర్యార్థం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ ప్రకటనలో తెలిపారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా జూన్ 15వ తేదీ నుండి 24వ తేదీ వరకు సన్నాహక, శిక్షణ, ముద్రణ కార్యక్రమాలు, జూన్ 25వ తేదీ నుండి జూలై 24వ తేదీ వరకు బూత్ స్థాయి అధికారుల ఇంటింటి సందర్శన, జూలై 24వ తేదీన పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ, 31వ తేదీన ముసాయిదా జాబితా ప్రచురణ నిర్వహించడం జరుగుతుందని, జూలై 31వ తేదీ నుండి ఆగస్టు 30వ తేదీ వరకు ఫిర్యాదులు, అభ్యంతరాలు స్వీకరించడం జరుగుతుందని, సెప్టెంబర్ 28వ తేదీ వరకు ఫిర్యాదులు, అభ్యంతరాల పరిష్కారం ప్రక్రియ తరువాత అక్టోబర్ 1వ తేదీన తుది జాబితా ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో ప్రజల సౌకర్యం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, పని దినాలలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు అందుబాటులో ఉంటుందని, సందేహాలు, సమాచారం కొరకు కంట్రోల్ రూమ్ నం.08736-250501 లో సంప్రదించవచ్చని తెలిపారు.

## కొనుగోలు చేసిన ధాన్యాన్ని గోదాములలో సక్రమంగా నిల్వ చేయాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి రాములు**

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 15:**



రైతుల వద్ద నుంచి కొనుగోలు కేంద్రాల ద్వారా నిబంధనల ప్రకారం కొనుగోలు చేసిన ధాన్యాన్ని గోదాములలో సక్రమంగా నిల్వ చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి రాములు తెలిపారు. శుక్రవారం జిల్లాలోని హాజీపూర్ మండలం నర్సింగాపూర్ లో గల ధాన్యం నిల్వ కొరకు గోదాముగా మార్చిన రాజరాజేశ్వరి డిఫాల్టర్ రైస్ మిల్లును సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ వి రాములు మాట్లాడుతూ, ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతుల వద్ద నుంచి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసి మద్దతు ధర చెల్లించడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించబడిన ప్రకారంగా రైస్ మిల్లులకు, గోదాములకు తరలించడం జరుగుతుందని, ఈ క్రమంలో గోదాములకు తరలించబడిన వరి ధాన్యాన్ని సక్రమంగా నిల్వ చేయాలని తెలిపారు. గోదాముల వద్ద తేమ శాతం తెలిపే పరికరం, వేయింగ్ మిషన్ , విద్యుత్తు సరఫరా తదితర సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. గోదాములకు కేటాయించబడిన లారీలలోని వరి ధాన్యాన్ని వేచి ఉంచకుండా త్వరితగతిన దిగుమతి చేసుకోవాలని, తదనగుణంగా హమాలీల సంఖ్యను పెంపొందించుకోవాలని తెలిపారు. అనంతరం మండలంలోని సబ్బెపల్లిలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు త్రాగునీరు, నీడ ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని తెలిపారు. రైతులతో మాట్లాడి కొనుగోలు చేసిన మొక్కజొన్నను తరలించేందుకు పడుతున్న ఇబ్బందిని తెలుసుకుని, లారీల ఏర్పాటు గురించి సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను వెనువెంటనే పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో హాజీపూర్ మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రభు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 64 లక్షల విలువ చేసే 128 కేజీల గంజాయి పట్టుకున్న వైరా పోలీసులు...

**ఒడిశా నుండి తమిళనాడుకు గంజాయిని తరలిస్తున్నట్లు గుర్తించిన పోలీసులు...**

**ఈ అక్రమ రవాణాకు సంబంధించి ముగ్గురు అంతర్రాష్ట్ర నిందుతులు అరెస్టు..**

**మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన వైరా ఏసీపీ సారంగపాణి...**

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**



వైరా ఎస్ఐ రామారావు తన సిబ్బందితో కలిసి వైరా మున్సిపాలిటీ పరిధిలోని సోమవరం గ్రామం వద్ద అంజనేయస్వామి దేవాలయం సమీపంలో వాహన తనిఖీలు నిర్వహించేందుకు వెళ్తుండగా, రోడ్డుపక్కన ఐదు గోనె సంచులతో అనుమానాస్పదంగా నిలబడి ఉన్న ముగ్గురు వ్యక్తులను గుర్తించారు.వారిని తనిఖీ చేయగా, ఐదు గోనె సంచులలో మొత్తం 60 ప్యాకెట్లలో సుమారు 64 లక్షల రూపాయల విలువ చేసే 128 కిలోల ఎండు గంజాయిని ఒరిస్సా లోని మల్కనగిరి ప్రాంతం నుండి తమిళనాడు కు అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించి గంజాయిని స్వాధీనం చేసుకొని, ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేశారు.

అరెస్టు చేసిన నిందితులు:

మనుయాల్ బోత్రా (22 సం॥లు), రాబా కాలనీ, దొరగూడ పంచాయతీ, చిత్రకొండ బ్లాక్, మల్కాంగిరి జిల్లా, ఒడిశా.చిటికల సన్యాసినాయుడు (25 సం॥లు), నాతవరం మండలం, అనకాపల్లి జిల్లా, ఆంధ్రప్రదేశ్.లక్ష్మణ్ కిలో (24 సం॥లు), కమర్గూడ, బోడపొద్దూర్, చిత్రకొండ పోలీస్ స్టేషన్ పరిధి, మల్కాంగిరి జిల్లా, ఒడిశా.పోలీసుల హెచ్చరిక: సమాజాన్ని నాశనం చేస్తున్న మాదకద్రవ్యాల వ్యాపారం, రవాణా, వినియోగం వంటి అక్రమ కార్యకలాపాలపై ఖమ్మం కమిషనరేట్ పోలీసులు కఠిన చర్యలు కొనసాగిస్తారు. యువతను డ్రగ్స్ బారిన పడకుండా కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత. గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలని ప్రజలను కోరుతున్నారు. "డ్రగ్స్‌కు దూరంగా ఉండండి -- భవిష్యత్తును కాపాడుకోండి" అని పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి

## డెంగ్యూ వ్యాధి నివారణకు సమిష్టిగా కృషి చేయాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 15:**

జిల్లాలో డెంగ్యూ వ్యాధి నివారణకు సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మే 16వ తేదీన జాతీయ డెంగ్యూ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ అనిత, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, జిల్లా మాస్ మీడియా అధికారి వెంకటేశ్వర్, అధికారులతో కలిసి డెంగ్యూ నివారణపై గోడప్రతులు, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, కీటక జనిత వ్యాధుల నిర్మూలన కోసం ముందస్తు చర్యలు చేపట్టాలని, ఎండాకాలం నుండి వర్షాకాలం ప్రారంభమయ్యే సమయంలో వాతావరణంలో దోమల ద్వారా వచ్చే వ్యాధులను అరికట్టేందుకు చర్యలు చేపట్టాలని తెలిపారు. దోమల ద్వారా మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా, జికా వ్యాధులు వ్యాపిస్తాయని, పరిసరాల శుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని తెలిపారు. డెంగ్యూ జ్వరము ఎముకలు, కండరాలు, కీళ్ల నొప్పులతో కూడిన తీవ్ర జ్వరము అకస్మాత్తుగా వస్తుందని, కళ్ళలో నొప్పి, శరీరంపై చిన్నపాటి దద్దుర్లు కనిపిస్తాయని తెలిపారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పరీక్ష



చేయించుకోవడానికి రాపిడ్ డయాగ్నొస్టిక్ కిట్లు అందుబాటులో ఉన్నాయని, జిల్లాలో తెలంగాణ డయాగ్నొస్టిక్, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఎలిసా టెస్ట్ అందుబాటులో ఉందని, ప్రజలు ఎలాంటి భయాందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు. దోమల నివారణలో భాగంగా వారానికి ఒకసారి డ్రైడే పాటించాలని, ఇంటి ఆవరణలో నీటి నిల్వలు లేకుండా చూడాలని, మురుగు కాలువలలో చెత్తా చెదారం తొలగించాలని తెలిపారు. గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో తగు చర్యలు చేపట్టాలని, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సంబంధిత శాఖల సమన్వయంతో పని చేస్తూ జిల్లాలో వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు . ప్రజలందరూ ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మలేరియా టెక్నికల్ సూపర్వైజర్ రవి కిరణ్, సిబ్బంది పాల్గొన్నారు.

## బండి భగీరథ ని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలి.

**సిపిఐఎం పట్టణ కార్యదర్శి గడ్డం. స్వామి,**

**అక్షర కలం / భద్రాచలం**

మైనర్ బాలికపైజరిగినహత్యాచారం కేసునిష్పక్షపాతంగావిచారణజరగాలంటే కేంద్ర హోంశాఖ సహాయమంత్రి పదవినుండిబండి.సంజయ్,నిబర్తరఫ్ చేయాలి.మైనర్ బాలికపై అత్యాచారంచేసిస్వేచ్ఛగాతిరుగుతున్న బండి భగీరథుని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని సిపిఐ ఎం భద్రాచలం పట్టణ కార్యదర్శి గడ్డం. స్వామి,డిమాండ్ చేశారు. బండి.భగీరథ,విషయంలోతెలంగాణ పోలీస్ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ సిపిఐ ఎం ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక అంబేద్కర్ సెంటర్లో ప్లే కార్డులతో నిరసనను తెలియజేశారు.ఈ సందర్భంగా సిపిఐ ఎం భద్రాచలం పట్టణ కార్యదర్శి వర్గ



సభ్యులు డి. సీతాలక్ష్మి,అధ్యక్షతన జరిగినసభలో గడ్డం.స్వామి,మాట్లాడారు.కేంద్ర హోం సహాయ మంత్రి కుమారుడు తన కుమార్తెనుసంవత్సరకాలంగాఅత్యాచారం చేస్తున్నాడని ఓ తల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన నేటి వరకు పోలీసులు సరైన స్థాయిలో స్పందించడం లేదని అన్నారు.మైనర్ బాలికపైఅత్యాచారంచేయటంతీవ్రమైన నేరమైనప్పటికీబండి.సంజయ్, కుమారుడికి నోటీసులుఇచ్చిచేతులు దులుపుకుంటున్నారనిఆయనఆవేదన వ్యక్తం చేశారు.బిజెపి అధికారం చేపట్టిన నాటినుండి ఆడపిల్లలపై చిన్నారులపై దేశవ్యాప్తంగా ప్రతిరోజు ఎక్కడో ఒక చోట అత్యాచారాలు హత్యలుజరుగుతున్నాయనిఅన్నారు.ఇప్పుడు స్వయానాకేంద్రసహాయ హోం మంత్రి కొడుకే మైనర్ బాలికపై అత్యాచారం చేశారని అన్నారు.ఈ కేసునుపక్కదోవపట్టించేందుకుబండి. సంజయ్,తనకున్న పలుకుబడిని ఉపయోగిస్తున్నారనిఅన్నారు.ఇప్పటికే మీడియాను వ్యవస్థలనుమేనేజ్ చేసినబండి.సంజయ్,న్యాయమూర్తులను సైతం కొనుగోలు చేసేందుకు ప్రయత్నాలుచేస్తున్నారన్నఆరోపణలు వినిపిస్తున్నాయని అన్నారు. మైనర్ బాలికప్ అత్యాచార ఘటన నిష్పక్షపాతంగా విచారణజరగాలంటే సంజయ్ ఆ పదవిలో ఉంటే అది సాధ్యం కాదని గడ్డం స్వామి స్పష్టం చేశారు.మోడీకి నిజంగా చిత్తశుద్ధి ఉంటే బండి.సంజయ్,ని వెంటనే మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని బండి.సంజయ్,పాత్రపై కూడా విచారణ జరిపేలా ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## జంతు హింసకు పాల్పడితే కఠిన చర్యలు

**అదనపు కలెక్టర్ శ్రీనివాస్ హెచ్చరిక**

**అక్షరకలం నల్గొండ**




జంతు హింసకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ శ్రీనివాస్ హెచ్చరించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన "జంతు హింస నివారణ సంఘం జిల్లా స్థాయి సమావేశంలో " మాట్లాడుతూ జంతువులను హింసించరాదని, ప్రేమా, దయ,మానవత్వంతో చూసుకోవాలని చెప్పారు. జంతు హింసకు పాల్పడిన వారిపై జంతు సంరక్షణ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.జంతువుల రవాణా విషయంలో నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ,ఒకే వాహనంలో అధిక సంఖ్యలో జంతువులను మరణించరాదని, ప్రతి వాహనంలో పరిమిత సంఖ్యలో మాత్రమే తరలించాలని , పశు వైద్యాధికారి సర్టిఫికేట్ లేకుండా జంతువులను తరలించడం నేరమని స్పష్టం చేశారు. రవాణా వాహనాల్లో ఫస్ట్ ఎయిడ్ బాక్స్ తప్పనిసరిగా ఉండాలని, ట్రాన్స్‌పోర్ట్ అధికారులు అప్రమత్తంగా ఉండి జంతువుల అక్రమ రవాణాను అడ్డుకోవాలని సూచించారు. ఇతర మార్గాల ద్వారా జంతువులను అక్రమంగా తరలించే వారిని గుర్తించి పోలీసులుకఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.మున్సిపాలిటీల్లో జంతువులకు ఆశ్రయం కల్పించే విధంగా షెల్టర్లు ఏర్పాటు చేయాలని, రోడ్లపై తిరిగే పశువులను గోశాలలకు తరలించాలని సూచించారు. వీధి కుక్కల నియంత్రణ కోసం త్వరలో కుక్కల దత్తత కార్యక్రమాన్ని చేపడతామని తెలిపారు. ఏబీసీ సెంటర్లు లేని ప్రాంతాల్లో త్వరితగతిన వాటిని ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు.పిల్లలు వీధి కుక్కల బారిన పడకుండా ప్రతి పాఠశాలలో అవగాహన కల్పించాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. అదనపు ఎస్పీ రమేష్, జిల్లా పశు సమర్థ అధికారి డాక్టర్ రమేష్, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

# సంపాదకీయం...

## కాన్వాయ్‌ల కార్లు తగ్గితే పొదుపు కాదు !

అధికార పార్టీ నేతల విన్యాసాలు మొదలయ్యాయి. చమురు సంక్షోభం దృష్ట్యా ఖర్చులు తగ్గించుకోవాలని, వర్క్ ఫ్రమ్ హోమ్ పెరగాలని, బంగారం కొనొద్దని ఇలా..ప్రధాని పలు సూచనలు చేశారు. వాటిని బిజెపి పాలిత రాష్ట్రాల సిఎంలు, ఎన్డిఎ పాలిత సిఎంలు స్వాగతించారు. ఇందులో కాన్వాయ్‌లో కార్ల సంఖ్యను మాత్రమే తగ్గించారు. ప్రధాని కూడా కాన్వాయ్ తగ్గించారు. నిజానికి రాజకీయంగా దుబరా ఖార్చుల గురించి ఆలోచించడం లేదు. ఓ వైపు విమాన ఇంధన ధరలు పెంచడంతో విమానాలను రద్దు చేస్తున్నారు. ఇది సామాన్యులపై పెనుభారం మోపుతోంది. విదేశీయానం అంటే ప్రజలు ఎంజాయ్ చేయడానికి వెళ్లడం లేదు. తమ పిల్లల దగ్గరకు వెళ్లాలన్న తల్లిదండ్రులకు వియారన టిక్కెట్ ధరలు తడిసి మోపెడు అవుతున్నాయి. వీటిని ఆదా చేసేందుకు ప్రభుత్వాలు ఆలోచించడం లేదు. కాన్వాయ్‌ల తగ్గింపుతో ఆర్థిక వ్యవస్థ బలోపేతం కాదు. ఆర్థిక వ్యవస్థకు గుదిబండగా ఉన్న వందలాది పతకాలు, రాజకీయ పార్టీల ఖర్చులు వంటివి తగ్గాలి. శాసనమండళ్లతో పెద్దగా పనిలేదు. జడ్పీటిసి, ఎంపిటిసిలతో పెద్దగా పనిలేదు. వీటిని తగ్గించాలి. ప్రజాప్రతినిధులు రెండేసి పెన్షన్లు తీసుకుంటున్నారు. ఈ పెన్షన్లను పూర్తిగా రద్దు చేయాలి. ఈ ఖర్చు ఎంతో లెక్క కట్టాలి. దేశ ఆర్థిక వ్యవస్థ ప్రమాద ఘంటికలు మోగిస్తోన్న వేళ ఎక్కడ ఖర్చులు తగ్గించాలో మోడీ చెబితే బాగుంటుంది. ఆచరిస్తే మరీ మంచిది. ప్రజాస్వామ్యం పేరుతో ప్రజాప్రతినిధులు ప్రజల డబ్బుతో విలాసాలు చేస్తున్నారు. దీనిపై ప్రధాని మోడీ దృష్టి సారించాలి. పశ్చిమాసియాలో చోటుచేసుకుంటున్న పరిణామాలు మన దేశ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఆర్థిక సంక్షోభం దిశగా పయనిస్తున్న తీరును చూస్తున్నాం. వరుసగా స్టాక్ మార్కెట్లు కుప్పకూలడం, విదేశీ పెట్టుబడుల ఉపసంహరణ, రూపాయి విలువ పతనం కొనసాగడం, ద్రవ్యోల్బణం అడ్డు అదుపులేకుండా పెరగడం, అంతర్జాతీయంగా ముడి చమురు ధరల పెరుగుదల, ఇవన్నీ కలిపి దేశ ఆర్థిక స్థితిపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. ఈ క్రమంలో దేశ ఆర్థిక వ్యవస్త బలోపేతానికి పొదుపు చర్యలు తీసుకోవాల్సిందే. కఠిన చర్యలకు ఉపక్రమించాలి. కేవలం కాన్వాయ్‌ల కార్ల రద్దుతో చేతులు దులుపుకుంటే సరిపోదు. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ చేసిన పొదుపు సూచనలు పరిస్థితి తీవ్రతను మరింత స్పష్టం చేశాయి. స్టాక్‌మార్కెట్లు కుప్పకూలి, లక్షల కోట్ల రూపాయల సంపద ఆవిరి కావడం, విదేశీ పెట్టుబడు దారులు పెద్ద ఎత్తున నిధులు వెనక్కి తీసుకోవడం వంటి పరిణామాలన్నీ ఆర్థికసంక్షోభ తీవ్రతకు అద్దం పడుతున్నాయి. అదే సమయంలో ద్రవ్యోల్బణం పెరుగుతున్న తీరు మరింత ఆందోళనకరం. ఏప్రిల్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం 3.48 శాతానికి చేరి 13 నెలల గరిష్ఠాన్ని నమోదు చేసింది. ఆహార ద్రవ్యోల్బణం 4.2 శాతానికి పెరగడం సామాన్య కుటుంబాల పై తీవ్రమైన భారం మోపుతోంది. పప్పుధాన్యాలు, కూరగాయలు, వంటనూనెలు, పాల ఉత్పత్తుల ధరలు వరుసగా పెరుగుతుండగా, ప్రజల ఆదాయం మాత్రం పెరగడం లేదు. దేశ వ్యాప్తంగా నిరుద్యోగం పెరుగు తుండటం, అసంఘటిత రంగంలో ఉపాధి క్షీణించడం, గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పనుల నిధులను తెగ్గోయడం వంటి చర్యలు ఇప్పటికే ప్రజల కొనుగోలు శక్తిని దారుణంగా దెబ్బతీశాయి. దీనికితోడు ఇప్పుడు పెట్రోల్, డీజిల్ ధరలు పెంచక తప్పదని సూచనలు చేస్తున్నారు. ఆర్‌బిఐ గవర్నర్ మల్హోత్రా కూడా ఇదే విషయం చెప్పారు. ధరాఘాతం నుండి ప్రజలకు ఊరటనిచ్చే చర్యలు తీసుకోవడానికి బదులుగా కేంద్ర ప్రభుత్వం మరింతగా భారాలు మోపేందుకు కసరత్తు చేయడం దారుణం! అంతర్జాతీయ ముడి చమురు ధరలు పెరుగుతుండటాన్ని సాకుగా చూపుతూ పెట్రో ఉత్పత్తుల ధరలు పెంచడానికి ఇప్పటికే సిద్ధమైంది. 'పెట్రో ధరలు పెరగవని నేను చెప్పలేను అంటూ సాక్షాత్తు కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్‌దీప్ సింగ్ పూరీ ప్రకటించారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు ఇదే మాదిరి కొనసాగితే పెట్రోల్, డీజిల్ ధరల పెంపు తప్పకపోవచ్చంటూ రిజర్వు బ్యాంకు గవర్నర్ సంజయ్ మల్హోత్రా చేసిన వ్యాఖ్యలతో దేశంలో పెట్రో మోత తప్పదని తేలిపోయింది. అయితే, ఏ స్థాయిలో ధరలు పెరుగుతాయి, ఎప్పటి నుండి పెరుగుతాయి అన్న అంశంపైనే స్పష్టత రావాల్సిఉంది. నాలుగేళ్లుగా పెట్రో ధరలు పెరగలేదంటూ తాజాగా చేయబోయే పెంపునకు సమర్ధనగా కేంద్రం చేస్తున్న వాదనలు ఏ మాత్రం సమర్ధనీయం కాదు. పెట్రో ధరలు పెరగ్గానే అమాంతంగా అన్ని వస్తువుల ధరలు పెరుగుతాయి. నిత్యావసరాలు ఆకాశాన్ని అంటుతాయి. కాబట్టి ప్రత్యామ్నాయ మార్గాలు ఆలోచించాలి. పొదుపు అన్నది ప్రజాప్రతినిదుల దుబారాలను తగ్గించడంతో మొదలు కావాలి. చమురు ధరలు పెరిగితే రవాణా వ్యయం పెరిగి, దాని ప్రభావం



అన్ని వస్తువులపై పడటం ఖాయం. బంగారం కోనుగోళ్లను ఏడాదిపాటు నిలిపి వేయాలని ప్రధాని సూచించగా, కేంద్ర ప్రభుత్వం తాజాగా బంగారం, వెండిపై దిగుమతి సుంకాలను 6 నుండి 15 శాతానికి పెంచడం కూడా ప్రజలపై భారాలు మోపడం తప్ప మరోటి కాదు. ప్రజలు త్యాగాలు చేస్తే ప్రజాప్రతినిధులు ఎంజాయ్ చేయడం ఎంతవరకు సమంజసం. లక్షల్లో జీతు, భత్యాలు, ఉచిత బంగళాలు, కరెంట్ ఫ్రీ, ఫోన్లు ఫ్రీ ఎందుకో చెప్పాలి. ఇవన్నీ ప్రజలను ఉద్ధరించే చర్యలు ఎంతమాత్రం కావు. దీనికితోడు చిన్న మధ్య తరహా పరిశ్రమలు ఒత్తిడిలో ఉండటం, రైతాంగ ఆదాయం స్థిరంగా లేకపోవడం వంటి అంశాలు దేశ ఆర్థిక వృద్ధిని తీవ్రంగా దెబ్బతీస్తున్నాయి. ధరల నియంత్రణ చర్యలు, ఉపాధి హామీ, వ్యవసాయ, చిన్న పరిశ్రమల రక్షణపై దృష్టి పెట్టాలి. పొదుపును సీరియస్‌గా తీసుకుని ప్రజాప్రతినిధుల జీతాలు, పెన్షన్లు రద్దు చేయాలి. వారి విదేశీ ప్రయాణాలను, విమానాలను వేసుకుని ఊరేగడాన్ని, హెలకాప్టర్లు వేసుకుని ఊరూరా తిరగడాన్ని అడ్డుకోవాలి. ఇవి మాత్రమే దేశానికి మేలు చేస్తాయి. ఈ దిశగా విప్లవాత్మక చర్యలకు దిగాలి.

## రక్తదానం చేయడంతో అత్యవసర పరిస్థితులలో ప్రాణాలను కాపాడవచ్చు

### జిల్లా కలెక్టర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ప్రెసిడెంట్ కుమార్ దీపక్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 15:**

రక్తదానం చేయడం ద్వారా అత్యవసర పరిస్థితులలో ప్రాణాలను కాపాడవచ్చు అని జిల్లా కలెక్టర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ప్రెసిడెంట్ కుమార్ దీపక్ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో జిల్లా కార్మిక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రెడ్ క్రాస్ ప్రత్యేక సభ్యత్వ నమోదు కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రెడ్ క్రాస్ జిల్లా ఉపాధ్యక్షుడు పి చంద్రయ్య, జిల్లా కార్మిక శాఖ అధికారి, నోడల్ అధికారి దుర్గం క్రాంతి లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, రక్తదానం చేయడం ద్వారా గర్భిణులకు



ప్రసవ సమయంలో, రోడ్డు ప్రమాదాలకు గురైన వారికి అత్యవసర పరిస్థితులలో, సికిల్ సెల్ తల సేమియా వ్యాధిగ్రస్తుల ప్రాణాలు కాపాడవచ్చని తెలిపారు. యువత రక్తదాన శిబిరాలలో స్వచ్ఛందంగా పాల్గొని ప్రజల ప్రాణ రక్షణలో భాగస్వాములు కావాలని తెలిపారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి అంతర్జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ, ఈ సంస్థ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా ప్రజలు స్వచ్ఛందంగా తమ వివరాలతో సభ్యత నమోదు చేసుకొని, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి అందించే సేవా కార్యక్రమాలలో భాగస్వాములు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, రెడ్ క్రాస్ సొసైటి ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

### జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 15:**

నిరుపేదల సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు తమ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య తెలిపారు. శుక్రవారం జిల్లాలోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 32వ డివిజన్ లో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనుల పురోగతిని మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అన్వేష్, మేయర్ ధర్ని మధుకర్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య మాట్లాడుతూ, ప్రభుత్వం నిరుపేదలకు గూడు కల్పించే



ఉద్దేశంతో ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా అర్హులైన లబ్ధిదారులకు ఇండ్లు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈ క్రమంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలని, పనుల వేగవంతానికి ప్రభుత్వం తరపున పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. పెండింగులో ఉన్న ఇండ్ల నిర్మాణాలకు సంబంధించి ఆలస్యానికి గల కారణాలపై లబ్ధిదారులతో మాట్లాడి ఆయా ఇండ్ల నిర్మాణాలు చేస్తున్న గుత్తేదారులను పిలిపించి త్వరగా పూర్తి చేయాలని సూచించారు. డివిజన్ లో పర్యటించి నెలకొన్న సమస్యల వివరాలను స్థానిక ప్రజలను అడిగి తెలుసుకుని పరిష్కరించే విధంగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధికారి, గృహ నిర్మాణ శాఖ అధికారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 15:**

దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య తెలిపారు. శుక్రవారం ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా సమగ్ర శిక్ష, అలింకో సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన దివ్యాంగుల సహాయ ఉపకరణాల పంపిణీ శిబిరానికి జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ యాదయ్య, అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య మాట్లాడుతూ, ప్రభుత్వం విద్య, ఉద్యోగాలలో దివ్యాంగులకు రిజర్వేషన్లు కల్పించి ప్రోత్సహిస్తుందని, దివ్యాంగులకు అన్ని విధాలుగా సహకరిస్తుందని తెలిపారు. జిల్లాలో ప్రత్యేక అవసరాలు గల



152 మంది పిల్లలకు వివిధ రకాల సహాయ ఉపకరణాలు అందించడంలో అలింకో సంస్థ చేసిన కృషి అభినందనీయమని తెలిపారు. ప్రభుత్వం దివ్యాంగులకు కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకోవాలని తెలిపారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లల తల్లిదండ్రులు వారి పిల్లల ఉన్నతికి తోడ్పాటు అందించాలని, పిల్లలను అందుబాటులో ఉన్న భవిత కేంద్రానికి పంపించాలని తెలిపారు. ప్రతి శనివారం హోమ్ బేస్డ్ లర్నింగ్, వారానికి రెండుసార్లు ఫిజియోథెరపీ శిబిరాలు ఉంటాయని, దివ్యాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారులు కృష్ణమూర్తి, భరత్ కుమార్, జె సత్తయ్య, దండేపల్లి, జైపూర్ మండల విద్యాధికారులు రాజు, శ్రీనివాస్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.3

## ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ పూర్తి అయ్యేవరకు అధికారులు క్షేత్రస్థాయిలోనే ఉండాలి.....

- ప్రతి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి, పర్యవేక్షించాలి....
- కొనుగోలు, రవాణాలో ఎలాంటి సమస్య లేకుండా చూడాలి.....
- ధాన్యం కొనుగోళ్లను వేగవంతంగా పూర్తి చేయాలి.....
- మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్....



**మెదక్/ కొల్చారం మే 15(అక్షరకలం):-**

ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ పూర్తి అయ్యేవరకు అధికారులు క్షేత్రస్థాయిలోనే ఉండాలని, అధికారులు ప్రతి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి, పర్యవేక్షించాలని కొనుగోలు, రవాణాలో ఎలాంటి సమస్య లేకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ అధికారులను ఆదేశించారు. వెల్దుర్తి మండల కేంద్రంలో ప్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తూప్రాన్ ఆర్డీవో జై చంద్రారెడ్డి, తాసిల్దార్ శ్రీనివాస్ తో కలిసి కలెక్టర్ ప్రతి మాసింగ్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూకొనుగోలు ప్రక్రియ పూర్తయ్యే వరకు అధికారులు నిరంతర పర్యవేక్షణ చేయాలని కొనుగోలు ప్రక్రియలో. జాప్యానికి తావు లేదన్నారు. కొనుగోలు రవాణాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు కొనుగోలు కేంద్రాల వద్ద తార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని అన్నారు. రవాణా సమస్య ఉంటే వెంటనే అధికారులకు సమాచారం అందించాలని స్పష్టం చేశారు. సరిపడా లారీలు కొనుగోలు కేంద్రాలకు పంపాలని ఆదేశించారు. కచ్చితమైన రిజిస్టర్లు ఏర్పాటు చేసి వివరాలు నమోదు చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో దాన్యాన్ని శుభ్రపరచాలని తాలు, రాళ్లు ,మట్టి గుల్లలు లేని నాణ్యమైన ధాన్యాన్ని మిల్లులకు పంపించేందుకు రైతుల సహకరించాలన్నారు. ప్యాడి క్లీనింగ్ పరికరాలు అందుబాటులో లేకపోతే మరొక చోట నుంచి తెప్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ ఆర్డీవో జై చంద్రారెడ్డి, తాసిల్దార్ శ్రీనివాస్ సంబంధిత కొనుగోలు కేంద్ర నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాల నిర్మూలనకు పోలీస్ జాగిలంతో ప్రత్యేక తనిఖీలు.. టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు

**(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, మే 15)**

జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు నారాయణపేట: జిల్లాలో మత్తు పదార్థాల నిర్మూలనకు చేపడుతున్న ప్రత్యేక చర్యల్లో భాగంగా శుక్రవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో ఈగల్ ఫోర్స్ టీంతో ప్రత్యేక శిక్షణ పొందిన నార్కోటిక్స్ స్నైపర్ పోలీసు జాగిలంతో ఆకస్మిక తనిఖీలు నిర్వహించినట్లు నారాయణపేట టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా కొరియర్ కార్యాలయాలు, పాన్ షాపులు, బస్టాండ్ ప్రాంతాలు తదితర ప్రదేశాల్లో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. మత్తు పదార్థాల రవాణా, నిల్వ, విక్రయాలు మరియు వినియోగాన్ని పూర్తిగా అరికట్టేందుకు పకడ్బందీగా తనిఖీలు నిర్వహిస్తున్నామని ఎస్ఐ తెలిపారు.



ప్రజలు ఎవరైనా గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలను వినియోగిస్తున్నా, రవాణా చేస్తున్నా లేదా సరఫరా చేస్తున్నా వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1908 లేదా డయల్-100కు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఈ తనిఖీల్లో నార్కోటిక్స్ స్నైపర్ డాగ్ విక్కి, డాగ్ హ్యాండ్లర్ పరమేశ్, పీసీ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బడి బాటకార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ లోడే రఘు గౌడ్


**అక్షర కలం,(చౌటుప్పల్):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమంలో భాగంగా నేడు మన గ్రామ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ లోడే రఘు గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఆచార్య జయశంకర్ కలలుగన్న విద్యావంత తెలంగాణను సాకారం చేసే దిశగా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. బడి ఈడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి,వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ జయశంకర్ గ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన సర్పంచ్. ఇంటింటికీ వెళ్లి విద్యార్థుల నమోదు ప్రక్రియను పర్యవేక్షించడం. ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న ఇంగ్లీష్ మీడియం బోధన, ఉచిత పుస్తకాలు,మధ్యాహ్న భోజన పథకంపై అవగాహన కల్పించడం. ఉపాధి హామీ ప్రదేశం లో కూలీలకు ప్రభుత్వం స్కూల్ పై అవగాహనా కలిపించడం. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎర్ర సుశీల లక్ష్మయ్య,హెచ్ఎం కత్తుల ఉదయ,పాఠశాల ఉపాధ్యాయులు, తదితరు,పాల్గొన్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

# ఆట







# రాజకీయ బ్యానర్లు, జెండాలు, హోర్డింగ్‌లు తీసుకురావద్దు

ఐపీఎల్?లో భాగంగా ఆదివారం జరిగే మ్యాచ్? నేపథ్యంలో చెన్నై సూపర్ కింగ్స్? తన అభిమానులకు ఓ విజ్ఞప్తి చేసింది. ఈ మ్యాచ్?కు రాజకీయ పార్టీలకు చెందిన ఎలాంటి బ్యానర్లు, జెండాలు, హోర్డింగ్?లు తీసుకురావద్దని సూచించింది. "మైదానానికి వచ్చి క్రికెట్, క్రీడాస్ఫూర్తిని ఆస్వాదించండి. మా సూపర్ ఫ్యాన్స్‌కు ప్రేమతో ఓ విజ్ఞప్తి. పార్టీలు, వ్యక్తులకు సంబంధించిన జెండాలు, హోర్డింగ్స్, బ్యానర్లు తీసుకురావొద్దు. పసుపు రంగుపై ప్రేమతో గేమ్‌ను ఎంజాయ్ చేయండి" అని సీఎస్?కే ఓ ప్రకటనలో పేర్కొంది. తమిళనాడు ముఖ్యమంత్రిగా సినీ నటుడు విజయ్ ప్రమాణ స్వీకారం చేసిన నేపథ్యంలోనే ఈ విజ్ఞప్తి చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. కాగా, ఆదివారం చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియం వేదికగా లఖ్?నవూ సూపర్ జెయింట్స్‌తో చెన్నై జట్టు తలపడనుంది. విజయ్? నేతృత్వంలోని తమిళ వెట్రిగ కళగం పార్టీ అధికార గుర్తు విజిల్ కావడమే ఇందుకు కారణం. అటు సీఎస్?కే అభిమానులకు సైతం విజిల్?తో విడదీయరాని అనుబంధం ఉంది. కొన్నేళ్లుగా సీఎస్?కే 'విజిల్ పోడు' అనే నినాదాన్ని ప్రచారం చేస్తోంది. దీంతో సీఎస్?కే మ్యాచ్? జరిగిన ప్రతీ సారి అభిమానులు మైదానంలోకి విజిల్? తీసుకుని వచ్చి ఎంజాయ్ చేస్తుంటారు. కాగా, చెన్నైలోని స్టేడియంలోకి రాజకీయ చిహ్నాలను అనుమతించకపోవడం ఇదే తొలిసారి కాదు. ఈ ఏడాది జరిగిన ప్రపంచకప్ సమయంలో కూడా ఫ్యాన్స్‌ను టీవీకే గుర్తు అయిన విజిల్‌ను అభిమానులు మైదానంలోకి తీసుకెళ్లకుండా అడ్డుకొన్నారు. అప్పట్లో స్టేడియం బయట కూడా విజిల్స్ విక్రయాలను పోలీసులు నిషేధించారు. ఇది అభిమానులను తీవ్ర కలవరానికి గురి చేసింది. ఈ క్రమంలోనే స్పందించిన తమిళనాడు క్రికెట్ అసోసియేషన్ దీనిపై వివరణ ఇచ్చింది. తాము లేదా బీసీసీఐ, ఐసీసీ విజిల్‌పై ఎటువంటి ఆంక్షలు విధించలేదని వెల్లడించింది. ఇది కేవలం స్థానిక పోలీసు యంత్రాంగం విధించిన ఆంక్షలు మాత్రమేనని క్లారిటీ ఇచ్చింది. ఇదిలా ఉండగా, తమిళనాడు రాజధాని చెన్నై బిజీబిజీగా మారింది. చెన్నైలోని నెహ్రూ ఇండోర్ స్టేడియంలో తమిళనాడు సీఎంగా విజయ్ ప్రమాణ స్వీకారం అట్టహాసంగా జరిగింది. ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయించారు.

# ఆఫ్ఘాన్‌తో తలపడే భారత జట్టు ఇదేనా?

అజిత్ అగార్కర్ నేతృత్వంలోని బీసీసీఐ సెలక్షన్ కమిటీ, ఆఫ్ఘనిస్తాన్‌తో జరగనున్న ఏకైక టెస్ట్ మ్యాచ్ కోసం భారత బ్యాటింగ్ విభాగంలోని ప్రధాన ఆటగాళ్లను కొనసాగించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఆఫ్ఘనిస్తాన్ క్రికెట్ జట్టు భారత్‌లో పర్యటించి ఒక టెస్ట్ మ్యాచ్, మూడు వన్డేలు ఆడనుంది. ఈ ఏకైక టెస్ట్ మ్యాచ్ జూన్ 6 నుంచి 10 వరకు చండీగఢ్‌లోని ముల్లన్‌పూర్ స్టేడియంలో జరగనుంది. కాగా, ఈ మ్యాచ్‌కు సంబంధించిన భారత టెస్ట్ జట్టు వివరాలు లీక్ అయ్యాయి. ఇందులో గుజరాత్ టైటాన్స్ స్టార్ ప్లేయర్‌ను తప్పించినట్లు సమాచారం. మ్స ఆఫ్ ఇండియా నివేదిక ప్రకారం, బ్యాటింగ్ కోర్ గ్రూపులో సెలక్టర్లు ఎలాంటి మార్పులు చేయడం లేదు. గతంలో శుభ్‌మన్ గిల్‌కు విశ్రాంతినిస్తారని వార్తలు వచ్చినప్పటికీ, తాజా నివేదికల ప్రకారం గిల్ జట్టులో ఉండటమే కాకుండా జట్టును నడిపించే అవకాశం ఉంది. ఈ జట్టులో కేఎల్ రాహుల్, రిషబ్ పంత్, యశస్వి జైస్వాల్ వంటి అనుభవజ్ఞులు ఉండనున్నారు. గుజరాత్ టైటాన్స్ ఓపెనర్ బి. సాయి సుదర్శన్ టెస్ట్ క్రికెట్‌లో ఆశించిన స్థాయిలో రాణించకపోవడంతో (సగటు 27.4), అతని స్థానంలో కర్ణాటక బ్యాటర్ దేవదత్ పడిక్కల్‌ను ఎంపిక చేసే అవకాశం ఉంది. పడిక్కల్ డొమెస్టిక్ క్రికెట్‌లో అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. జస్‌ప్రీత్ బుమ్రా గాయాల బెడద దృష్ట్యా, ఈ టెస్ట్ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ లో భాగం కానందున అతనికి విశ్రాంతినివ్వనున్నారు. మహమ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణల ఎంపిక ఐపీఎల్ పనిభారంపై ఆధారపడి ఉంటుంది. రంజీ ట్రోఫీలో రాణించిన ఆకిబ్ నబీ వంటి కొత్త ముఖాలకు అవకాశం దక్కవచ్చు.

ఆఫ్ఘనిస్తాన్‌తో తలపడే భారత ప్రాబబుల్ టెస్ట్ జట్టు: శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), కేఎల్ రాహుల్, యశస్వి జైస్వాల్, దేవదత్ పడిక్కల్, రిషబ్ పంత్ (కీపర్), ధ్రువ్ జురెల్ (కీపర్), నితీష్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్, మహమ్మద్ సిరాజ్, ఆకిబ్ నబీ, హర్ష్ దూబే, మహమ్మద్ షమీ, అన్షుల్ కాంబోజ్.

# ప్రియాన్ష్ ఆర్యపరుగుల విధ్వంసం

ధర్మశాల వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఢిల్లీ కెప్టెన్ అక్షర్ పటేల్ ముందుగా పంజాబ్ జట్టును బ్యాటింగ్‌కు ఆహ్వానించాడు. అయితే, ప్రియాన్ష్ ఆర్య రూపంలో తన నిర్ణయం ఎంత తప్పో అతనికి వెంటనే అర్థమైంది. ఇన్నింగ్స్ తొలి బంతికే మిచెల్ స్టార్క్ బౌలింగ్‌లో భారీ సిక్సర్ బాదిన ఆర్య, తన ఉద్దేశాన్ని స్పష్టం చేశాడు. మైదానం నలుమూలలా బౌండరీల వర్షం కురిపిస్తూ కేవలం ఆరు ఓవర్ల లోపే ఢిల్లీ బౌలింగ్ విభాగాన్ని చిన్నాభిన్నం చేశాడు. ఈ మెరుపు ఇన్నింగ్స్‌తో ప్రియాన్ష్ ఆర్య ఒక అరుదైన ఘనతను సొంతం చేసుకున్నాడు. ఐపీఎల్ చరిత్రలో పవర్ ప్లే (తొలి 6 ఓవర్లు) ముగియకముందే అత్యధిక సార్లు 50 కంటే ఎక్కువ పరుగులు చేసిన భారతీయ ఆటగాళ్ల జాబితాలో రెండో స్థానానికి చేరుకున్నాడు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# సినిమా
CINEMA



# రెజ్లింగ్ నేపథ్యంలో పెద్ది మూవీ

ప్రస్తుతం రామ్ చరణ్ అభిమానులు ఎదురుచూస్తోన్న చిత్రం 'పెద్ది'. బుచ్చిబాబు దర్శకత్వంలో రానున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. జూన్ 4న ప్రేక్షకుల ముందుకు రానుండడంతో టీమ్ ప్రచారం జోరు పెంచింది. ఈ నేపథ్యంలో తాజాగా 'పెద్ది' ఆర్ట్ డైరెక్టర్ అవినాశ్ కొల్లా ఓ ఇంటర్వ్యూలో మేకింగ్ విశేషాలు పంచుకున్నారు. ఈ సినిమా కూడా కుస్తీ (రెజ్లింగ్) నేపథ్యంలో సాగుతుంది. దీంతో ఇది బాలీవుడ్ బ్లాక్ బస్టర్ 'దంగల్'ను గుర్తుచేయకుండా ఉండటమే తమ ముందున్న ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ సినిమా చూస్తున్నప్పుడు ప్రేక్షకులకు 'దంగల్' సినిమా అస్సలు గుర్తుకు రాకూడదనేది మా టీం ముందున్న అతిపెద్ద సవాలు. అందుకే సెట్ వర్క్ విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకున్నాం. ఎక్కడా దంగల్‌ను పోలిన సెట్‌లు వేయలేదు. అలా ఉండకూడదనేదే ప్రధాన ఉద్దేశంగా పని చేశాం. ప్రేక్షకులు ఇదివరకే ఇలాంటి సెట్స్ చూశామనే భావన కలగకుండా ఉండటానికి మేము ఎన్నో ప్రయోగాలు చేశాం. 'పెద్ది'లో కొన్ని కొత్త ఆలోచనలు కూడా చేశాం' అని అవినాశ్ కొల్లా చెప్పారు. తన కెరీర్‌లోనే ఇది అత్యుత్తమ స్క్రిప్ట్ అని, ఇలాంటి గొప్ప చిత్రానికి పనిచేసే అవకాశం రావడం తన అదృష్టమని తెలిపారు. కథలోని ఎమోషన్‌ను ప్రేక్షకులకు కనెక్ట్ అయ్యేలా చేయడంలో తన వంతు కృషి చేస్తున్నట్లు చెప్పారు. రామ్ చరణ్‌కు జోడీగా జాన్వీకపూర్ నటించిన ఈ సినిమాను రూ.300 కోట్ల భారీ బ్జడెట్‌తో రూపొందిస్తున్నారు. మే 18న దీని ట్రైలర్ విడుదల కానుంది. కన్నడ స్టార్ శివరాజ్‌కుమార్, దివ్యేందు, జగపతిబాబు, బొమన్ ఇరానీ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. శ్రుతిహాసన్ స్పెషల్ సాంగ్‌లో మెరవనున్నట్లు సమాచారం.



# కేడీ ట్రైలర్ విడుదల

ధ్రువ్ సర్జా హీరోగా ప్రేమ్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం

'కేడీ: ది డెవిల్' మే 15న ప్రేక్షకుల ముందుకు రానుంది. సంజయ్ దత్ కీలకపాత్రలో నటించారు. తాజాగా దీని తెలుగు ట్రైలర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. 'ఇది అంతం కాదు.. ఆరంభం' అని ధ్రువ్ తన డైలాగులతో ఆకట్టుకుంటున్నారు. ఈ సినిమాలోని ఓ పాట పలు వివాదాలకు కారణమైన విషయం తెలిసిందే. దాన్ని అన్ని సోషల్ మీడియా వేదికల్లోనూ తొలగించారు. దీంతో తెలుగులో ఆ పాటను ఉంచుతారా లేదా అనేది ఆసక్తికరంగా మారింది.




# విడాకులకపై నటి మౌనీ రాయ్ చిరాకు

## అవాస్తవ ప్రచారాలు ఆపాలని పోస్ట్

తన భర్త సూరజ్ నంబియార్‌తో విడిపోతున్నట్టుగా వచ్చిన రూమర్లపై నటి మౌనీరాయ్ స్పందించారు. అవాస్తవాలను ప్రచారం చేయడం మానుకోవాలని సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. తమ వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగించొద్దని విజ్ఞప్తి చేశారు. మౌనీరాయ్, సూరజ్ ఇన్‌స్టాగ్రామ్‌లో ఒకరినొకరు అన్‌ఫాలో కావడంతో విడిపోతున్నారన్న ప్రచారం జరగ్గా నటి రియాక్ట్ అయ్యారు. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే మౌనీరాయ్ కొన్ని రోజులుగా భర్తతో ఉన్న ఫొటోలు పోస్ట్ చేయలేదు. మరోవైపు, సూరజ్ నంబియార్ ఇన్‌స్టాలో పెళ్లి ఫొటోలు కూడా కనిపించడం లేదు. ప్రస్తుతం ఆయన ఇన్‌స్టాగ్రామ్ ఖాతా అందుబాటులో లేకపోవడం గమనార్హం. అకౌంట్‌ను డిలీట్ చేసినట్టు సమాచారం. 2022 జనవరిలో సూరజ్ నంబియార్- మౌనీరాయ్ వివాహం జరిగింది. 'నాగిని' సీరియల్‌తో ఆకట్టుకున్న మౌనీరాయ్.. 'గోల్డ్', 'బ్రహ్మాస్త్ర' తదితర సినిమాల్లో నటించారు. 'కేజీయఫ్ చాప్టర్ 1' (కన్నడ), 'వేదా' (హిందీ) తదితర చిత్రాల్లో స్పెషల్ సాంగ్స్‌తో అలరించారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# రైతును నట్టేట ముంచిన కాంగ్రెస్ సర్కార్: మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్



అక్షరకలం దేవరకొండ

పంట కొనుగోళ్ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం దారుణంగా విఫలమైందని, అన్నదాతలను రాబందుల్లా పీక్కుతింటున్నారని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ తీవ్రస్థాయిలో విమర్శించారు. ధాన్యం కొనుగోళ్లలో జరుగుతున్న జాప్యాన్ని నిరసిస్తూ కొండమల్లెపల్లిలో నిర్వహించిన 'మహా ధర్నా' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. రైతులు పండించిన పంటను అమ్ముకోవడానికి కొనుగోలు కేంద్రాల వద్ద నెల రోజులుగా పడిగాపులు కాస్తున్నారని రవీంద్ర కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. "40 రోజులుగా రైతులు కల్లాల్లోనే ఉంటున్నారు. గంపెడు ఆశతో వస్తే.. అక్కడ గింజ కొనే నాథుడే లేడు. బ్యాగులు ఇవ్వరు, కాంటా పెట్టరు, లారీలు రావు. ఇదా మీరు రైతులకు ఇచ్చే గౌరవం?" అని ఆయన ప్రశ్నించారు.

**నమ్మించి గద్దెనెక్కి.. నట్టేట ముంచారు**

ఎన్నికల ముందు అలవికాని హామీలిచ్చి, రైతులను నమ్మించి గద్దెనెక్కిన కాంగ్రెస్.. ఇప్పుడు వారిని ముప్పుతిప్పలు పెడుతోందని మండిపడ్డారు.పంట వేసిన సమయంలో యూరియా కోసం రైతులను చెప్పులరిగేలా క్యూ లైన్లలో నిలబెట్టారని విమర్శించారు.ప్రభుత్వం తరుగు పేరిట 2 కేజీలు, మిల్లర్లు మరో 3 కేజీల వడ్లు కట్ చేస్తూ రైతుల పొట్ట కొడుతున్నారని ధ్వజమెత్తారు. కొత్త కొత్త నిబంధనలు పెట్టి రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు."ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఇప్పటికైనా నిద్ర లేవాలి. ఢిల్లీ చుట్టూ తిరగడం మానేసి, కల్లాల్లో కన్నీరు పెడుతున్న రైతన్న కష్టాలను చూడాలి."

--- రమావత్ రవీంద్ర కుమార్

కొనుగోలు కేంద్రాలను ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు వెంటనే సందర్శించాలని డిమాండ్ చేశారు. అధికారులు ఏసీ గదుల్లో కూర్చోకుండా క్షేత్రస్థాయిలో పర్యటించాలని, వర్షాలు పడి పంట తడవకముందే యుద్ధ ప్రాతిపదికన కొనుగోళ్లు పూర్తి చేయాలని హెచ్చరించారు. రైతులను ఆగం చేసిన ఈ ప్రభుత్వానికి అన్నదాతలే తగిన బుద్ధి చెబుతారని, రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని రైతులు బొందపెట్టడం ఖాయమని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో రైతులు, పార్టీ కార్యకర్తలు పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

# ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

యాదాద్రి భువనగిరి అక్షర కలం

యాదాద్రి భువనగిరి జిల్లాలోని రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు, లోడింగ్ ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా జరపాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. శుక్రవారం పోచంపల్లి మండలం జాలూరు గ్రామంలోని పి.ఏ.సి.ఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రంలో జరుగుతున్న ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియపై అధికారులను, నిర్వాహకులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు ప్రారంభించి ఎన్ని రోజులు అయ్యిందని, ఇప్పటి వరకు ఎంత మేర ధాన్యం కొనుగోలు చేశారని కలెక్టర్ అడిగారు. ప్రస్తుతం కొనుగోలు కేంద్రంలో ఎంత ధాన్యం నిల్వ ఉందని ఆరా తీశారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వేగంగా కొనుగోళ్లు కొనసాగించాలని సూచించారు. రోజుకు ఎన్ని లారీల ధాన్యం లోడింగ్ చేసి పంపుతున్నారని అడిగి తెలుసుకున్నారు. లారీలు సరిపడా ఉన్నాయా? అని ఆరా తీశారు. లారీలు తక్కువగా రావడం వల్ల కాంటా ప్రక్రియలో ఏమైనా ఆలస్యం జరుగుతుందా? అని



అడిగి తెలుసుకున్నారు. రైతులు ధాన్యాన్ని కేంద్రానికి తీసుకొచ్చిన తర్వాత ఎక్కువ సమయం వేచి ఉండాల్సిన పరిస్థితి రాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతిరోజూ కనీసం 8 నుంచి 10 లారీలు లోడ్ అయ్యేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అందుకు అనుగుణంగా ధాన్యం కాంటా వేయాలని తెలిపారు. మిల్లుల వద్ద ధాన్యం వెంటనే అన్‌లోడ్ అయ్యేలా చూడాలని అన్నారు. ధాన్యం కొనుగోలు మాత్రం ఎట్టి పరిస్థితుల్లో ఆలస్యం చేయవద్దని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై మేనేజర్ హరికృష్ణ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సామాన్యుడి జేబుకు "పెట్రో" చిల్లు

**నల్లగొండలో భగ్గుమన్న ధరలు**

**రూ.110 దాటేసిన పెట్రోల్.. సెంచరీకి చేరువలో డీజిల్**

**రవాణా, సాగు భారమై.. మధ్యతరగతి విలవిల.!**

**పాలు, కూరగాయలకు రెక్కలు..!!**

**కృత్రిమ కొరత సృష్టించే వ్యాపారులపై అధికారులు నిఘా పెట్టేనా.?**

**జిల్లాలో 250కి పైగా బంకులు**

**రోజుకు 30వేల లీటర్ల డిజిల్ వినియోగిస్తున్న ఆర్టీసీ**

**ధరలు అదుపు తప్పకుండా చూడాలంటున్న ప్రజలు**

ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం

సామాన్యుడి నెత్తిన మరోసారి 'ధరల పిడుగు' పడింది. ఎండల వేడి కంటే పెట్రోల్, డీజిల్ ధరల సెగ ఇప్పుడు ప్రజలను ఎక్కువగా దహిస్తోంది. గత కొంతకాలంగా స్థిరంగా ఉన్న ఇంధన ధరలు ఒక్కసారిగా పెరగడంతో జిల్లాలో ఆందోళన వ్యక్తమవుతోంది. నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఉన్న సుమారు 250 పెట్రోల్ బంకుల్లో శుక్రవారం ఉదయం నుంచే పెంచిన ధరలు అమల్లోకి రావడంతో వాహనదారులు బంకుల వద్ద గగ్గోలు పెడుతున్నారు.

**చుక్కలు చూపిస్తున్న ధరలు...**

లీటర్ పెట్రోల్‌పై ఏకంగా రూ.3.39, డీజిల్‌పై రూ.3.26 అదనపు భారం పడింది. పాత ధరలతో పోలిస్తే ప్రస్తుత పరిస్థితి ఇలా ఉంది. పెట్రోల్ 107.38 నుంచి రూ.110.77 కు చేరింది. డీజిల్ రూ.95.60 నుంచి రూ.98.86 కు పెరిగింది. ప్రస్తుతం పెట్రోల్‌పై డీలర్లకు రూ.4 వరకు, డీజిల్‌పై రూ.2 వరకు కమిషన్ అందుతున్నప్పటికీ, సామాన్యుడి జేబుకు మాత్రం చిల్లు పడుతోంది.

**బహుముఖ ప్రభావం...**

జిల్లాలో డీజిల్ ధరల పెంపు ప్రభావం బహుముఖంగా ఉండనుంది. ఆర్టీసీకి కోలుకోలేని దెబ్బ..ఉమ్మడి నల్గొండ జిల్లాలోని డిపోల్లో రోజుకు సుమారు 30 వేల లీటర్ల డీజిల్ వినియోగిస్తున్నారు. తాజా పెంపుతో ఆర్టీసీపై ప్రతిరోజూ లక్ష రూపాయల వరకు అదనపు భారం పడనుంది. అయితే తాము బలుకులవారిగా నేరుగా ఆయిల్ కంపెనీల నుండి డీజిల్ తీసుకుంటున్నామని పెరిగిన ధరలకు సంబంధించి ఎటువంటి సమాచారం ఇంకా తమకు



రాలేదని సంబంధిత ఆర్టీసీ అధికారులు పేర్కొంటున్నారు. అయితే పెరిగిన ధరలు ఆర్టీసీకి కూడా వర్తిస్తే మాత్రం రోజుకు లక్ష రూపాయలకు పైగా భారం పడనుంది. వ్యవసాయంపై సెగ..ప్రస్తుతం ధాన్యం కొనుగోళ్ల సమయం. హార్వెస్టర్లు, ట్రాక్టర్ల కిరాయిలు కూడా పెరిగే అవకాశం ఉంది. దీంతో ఎకరాకు సాగు ఖర్చు ఊహించని రీతిలో పెరగనుంది. రవాణా ఖర్చు పెరిగితే ఆ ప్రభావం నేరుగా రైతుపైనే పడుతుంది. నిత్యావసరాలకు రెక్కలు.. లారీలు, గూడ్స్ వాహనాల కిరాయిలు పెరిగితే మార్కెట్‌కు వచ్చే పాలు, కూరగాయలు, కిరాణా సరుకుల ధరలు అమాంతం పెరిగే ప్రమాదం ఉంది.

**నిఘా ఎక్కడ.?**

పెట్రో ధరలు పెరగడాన్ని సాకుగా చూపి కొందరు వ్యాపారులు సరుకులను నిల్వ ఉంచి 'కృత్రిమ కొరత' సృష్టించే అవకాశం ఉందని వినియోగదారులు భయపడుతున్నారు. పెరిగిన రవాణా ఖర్చుల సాకుతో ఇష్టానుసారంగా ధరలు పెంచకుండా అధికారుల పర్యవేక్షణ అత్యవసరం.అయితే గోడౌన్లలో సరుకులను దాచిపెట్టి, రేట్లు పెరిగిన తర్వాత అమ్మే వ్యాపారుల గుట్టు రట్టు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఏది ఏమైనా ధరల పెరుగుదల ధాటికి సామాన్య, మధ్యతరగతి జీవి బతుకు చిత్రం ఛిద్రమవుతోంది. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి నియంత్రణ చర్యలు చేపట్టకపోతే సామాన్యుడు 'విలవిల'లాడక తప్పదు.

**పెట్రో' వంచనపై సమర శంఖం పూరించాలి**

**ఎన్నికలు అయిపోగానే ధరల బాంబు పేల్చారు**

**పెంచిన ధరలను తక్షణమే ఉపసంహరించాలి**

(సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి డిమాండ్)



పెట్రోల్, డీజిల్ ధరలను భారీగా పెంచి సామాన్య, మధ్యతరగతి ప్రజల నడ్డి విరిచిన కేంద్ర ప్రభుత్వ చర్యను సిపిఎం నల్లగొండ జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి తీవ్రంగా ఖండించారు. ధరల పెంపును నిరసిస్తూ ప్రజలు పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఐదు రాష్ట్రాల ఎన్నికలు ముగిసే వరకు ధరల ఊసే ఎత్తని కేంద్ర ప్రభుత్వం, ఓట్లు పడగానే ధరలు పెంచి ప్రజలను దారుణంగా వంచించింది. ఇప్పటికే వంట గ్యాస్‌పై రూ.50, కమర్షియల్ గ్యాస్‌పై దాదాపు రూ.1000 పెంచడం వల్ల సామాన్యులు బతకలేని స్థితికి చేరారు. టిఫిన్ సెంటర్లు, చిన్న హోటళ్లు మూతపడి ఉపాధి కోల్పోతున్నారు. తాజా ఇంధన ధరల పెంపుతో రవాణా రంగం సంక్షోభంలో కూరుకుపోనుంది. దీని ప్రభావంతో నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకనున్నాయి. కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తెచ్చి ధరలు తగ్గించేలా చూడాలి. లేనిపక్షంలో సామాన్యుడికి మిగిలేది కన్నీళ్లే. పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే ఉపసంహరించుకోవాలి.

**ధరల నియంత్రణ కోసం ప్రజలంతా ఏకమై ఉద్యమించాలి.**



"రెక్కలు ముక్కలు చేసుకుని పండించిన పంటకు గిట్టుబాటు ధర రావడం లేదు. మరోవైపు డీజిల్ ధరలు పెంచి మా పొట్ట కొడుతున్నారు. ప్రభుత్వం వెంటనే వ్యవసాయ అవసరాలకు సబ్సిడీ డీజిల్ అందించి ఆదుకోవాలి." ---

పొలగోని అంజయ్య, రైతు తాటికోల్

# విపత్తులు ఎదుర్కోవడంలో 'నల్గొండ' సన్నద్ధం

**ఈ నెల 18న రాష్ట్రస్థాయి మాక్ డ్రిల్**

**కలెక్టర్ చంద్రశేఖర్ ఆదేశం**

**వరదలు, అడవి మంటలు, పారిశ్రామిక ప్రమాదాలపై ముందస్తు విన్యాసాలు**

ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం

వరదలు, అడవి మంటలు (చిచ్చు) పారిశ్రామిక ప్రమాదాల సమయంలో అత్యవసర ప్రతిస్పందన, వ్యవస్థలను బలోపేతం చేయడం, సంసిద్ధతను అంచనా వేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 18 న నిర్వహించనున్న రాష్ట్రవ్యాప్త మాక్ డ్రిల్ కు జిల్లా అధికారులు సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ బి.చంద్ర శేఖర్ ఆదేశించారు. వరదలు, అడవి మంటలు మరియు పారిశ్రామిక ప్రమాదాలు సంభవించినప్పుడు వాటిని ఎదుర్కొనే సంసిద్ధత పై ఈ నెల 18 న రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్న మాక్ డ్రిల్స్ (నమూనా విన్యాసాలు) నిర్వహణ పై శుక్రవారం రాష్ట్ర విపత్తుల నిర్వహణ సెక్రటరీ డి. హరిచందన కమాండ్



కంట్రోల్ సెంటర్‌లో అధికారులతో కలిసి సమీక్షించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో మాక్ డ్రిల్ నిర్వహణ ఏర్పాట్లపై సమీక్షిస్తూ నల్గొండ జిల్లా ప్రమాదాల మాక్ డ్రిల్ కు ఎంపికైందని, ఈనెల 18న నిర్వహించే మాక్ డ్రిల్ కు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ చెప్పారు. కాగా ఈ విన్యాసాల సమయంలో సమర్థవంతమైన సమన్వయం, సకాలంలో స్పందన ఉండేలా అన్ని శాఖలు, జిల్లా యంత్రాంగాలు పని చేయవలసిన అవసరం ఉంటుంది.?వివిధ శాఖలు మరియు అత్యవసర సేవల సంస్థలు విపత్తులను ఎంతవరకు ఎదుర్కోగలవో పరీక్షించడానికి ఈ మాక్ డ్రిల్స్ నిర్వహించబడతాయి. ?ఫైర్ సర్వీసెస్ డిజి. విక్రమ్ సింగ్ మాన్, ఎన్డిఎంఎ ? లీడ్ కన్సల్టెంట్ మేజర్ జనరల్ సుధీర్ బెహ్లా (రిటైర్డ్), జిల్లా నుండి అడిషనల్ ఎస్పీ రమేష్,జిల్లా పరిశ్రమల మేనేజర్ సతీష్, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి సందేశ్, ఇతర అధికారులు హాజరయ్యారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# ధాన్యం సేకరణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

మిల్లర్లు కటింగ్ పేరుతో వేధిస్తే ఉపేక్షించేది లేదు

దేవరకొండలో అధికారులతో ఎమ్మెల్యే సుదీర్ఘ సమీక్ష



**అక్షరకలం దేవరకొండ:**

దేశ చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా తెలంగాణ రైతాంగం అత్యధిక వరి ధాన్యాన్ని పండించి రికార్డు సృష్టించిందని దేవరకొండ శాసనసభ్యులు శ్రీ నేనావత్ బాలు నాయక్ గారు అన్నారు. దేవరకొండ పట్టణంలోని తన నివాస ప్రాంగణంలో గల వ్యవసాయ మార్కెట్ యార్డులో ధాన్యం సేకరణపై అధికారులు, రైస్ మిల్లర్లు మరియు ట్రాన్స్‌పోర్ట్ ప్రతినిధులతో ఆయన కీలక సమీక్షా సమావేశం నిర్వహించారు. ధాన్యం సేకరణ ప్రక్రియలో పారదర్శకత ఉండాలని, ముఖ్యంగా తూకంలో ఎలాంటి అవకతవకలు జరగకూడదని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్న ఆయన, కొన్నిచోట్ల ఉన్న లారీలు, హమాలీల కొరతను అధిగమించడానికి ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని సూచించారు. "అవసరమైతే ఇతర అవసరాలకు వాడే లారీలు, డీసీఎంలను కొద్దిరోజుల పాటు ధాన్యం తరలింపుకు ఉపయోగించాలి" అని ఆయన స్పష్టం చేశారు. ధాన్యంలో తాలు, చెత్త పేరుతో మిల్లర్లు రైతులను ఇబ్బంది పెట్టి, ధాన్యం కటింగ్ చేస్తే సహించేది లేదని బాలు నాయక్ గారు హెచ్చరించారు. రైతుల శ్రమను దోచుకోవాలని చూస్తే కఠిన చర్యలు తప్పవని మిల్లర్లకు తేల్చి చెప్పారు.వరి వేస్తే ఉరి" అన్న గత పాలకుల తీరును ఎమ్మెల్యే తీవ్రంగా విమర్శించారు. రైతుల చేతులకు సంకెళ్లు వేసిన చరిత్ర గత ప్రభుత్వానిదని, కానీ నేడు ప్రజా ప్రభుత్వం రైతులను ప్రోత్సహిస్తూ సన్నవడ్లకు బోనస్ కూడా ఇస్తోందని గుర్తుచేశారు. ఈ యాసంగిలో రూ. 22 వేల కోట్లతో సుమారు 85 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రైతులెవరూ ఆందోళన చెందవద్దు. ప్రతిపక్షాల అసత్య ప్రచారాలను నమ్మకండి. ప్రభుత్వం మీ వెంటే ఉంది. చివరి గింజ కొనేవరకు కొనుగోలు కేంద్రాలు కొనసాగుతాయని తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో దేవరకొండ ఆర్డీఓ రమణా రెడ్డి, డిఎస్పీ, తహసీల్దార్లు, పోలీస్,వ్యవసాయ శాఖ అధికారులు, రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండ డీజీసీలో 'గ్రంథాలయ జ్ఞానోత్సవం'



**అక్షరకలం దేవరకొండ:**

స్థానిక మునగాల కొండల్ రావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గ్రంథాలయ విభాగం ఆధ్వర్యంలో 'గ్రంథాలయ జ్ఞానోత్సవం' నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రామావత్ రవి మాట్లాడుతూ.. కళాశాల గ్రంథాలయంలోని 12 వేల పుస్తకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. అనంతరం కామర్స్ విభాగానికి ఆయన పుస్తకాలను విరాళంగా ఇచ్చారు. ఈ వేడుకలో బెస్ట్ రీడర్లుగా ఎంపికైన విద్యార్థి పి. రవీందర్, అధ్యాపకుడు ఆర్. హనుమలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ జి. కోటయ్య, కోఆర్డినేటర్లు సి. లింగమయ్య, డా. కె. రేణుక, ఎస్. వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అదనపు కలెక్టర్, జిల్లా సంక్షేమ అధికారి ని కలిసిన "ఉదయ్" కమిటీ సభ్యులు

సమస్యలు పరిష్కరించాలని అదనపు కలెక్టర్ కు వినతి



**యాదాద్రి భువనగిరి అక్షర కలం**

యాదాద్రి భువనగిరి జిల్లాలోని వికలాంగులకు ఉద్యోగ రిజర్వేషన్లు, హక్కులు, రక్షణ కల్పించాలని కోరుతూ శుక్రవారం జిల్లా అదనపు కలెక్టర్ వెంకారెడ్డి, జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారి నర్సింహారావు లను వేరు వేరుగా కలిసి వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఉదయ్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు ఎం. శ్రీనివాసులు మాట్లాడుతూ బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేయాలని, ఔట్ సోర్సింగ్ ఉద్యోగాల్లో వికలాంగులకు 4 శాతం రిజర్వేషన్లు పక్కాగా అమలు చేయాలని, ప్రైవేటు సంస్థల సీ ఎస్ ఆర్ ( కార్పోరల్ సోషల్ రెస్పాన్సిబిలిటీ) నిధులను దివ్యాంగుల స్వయం ఉపాధికి ఉపయోగించాలని కోరారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరేష్ మాట్లాడుతూ ప్రభుత్వ/ ప్రైవేటు భవనాల ప్రధాన ద్వారం వద్ద ర్యాంపులు/లిఫ్టులు ఏర్పాటు చేయాలని, దివ్యాంగుల కొరకు ప్రతి వారం ప్రత్యేక ప్రజావాణి ( గ్రీవెన్స్ డే) నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ రాష్ట్ర కమిటీ సభ్యులు, కుమార్ మల్లు, రంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రటరీ అంజి గౌడ్, హైదరాబాద్ వైస్ ప్రెసిడెంట్ వెంకట్ రెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా నూతన అధ్యక్షులు జి. స్వామి, ప్రధాన కార్యదర్శి ఎస్ వెంకటేష్, వైస్ ప్రెసిడెంట్స్ ఏ. గోపాల్, ఆర్ వెంకటేష్, కోశాధికారి సత్యనారాయణ, కార్యవర్గం సభ్యులు మహేష్, రాజేష్, వెంకటేష్, మల్లారెడ్డి, సిద్దార్థ్ నాయక్, సీ.హెచ్ శివ, సాయి కుమార్, బాలరాజు, జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్ సభ్యత్వ నమోదు మాసోత్సవం ప్రారంభం

---అదనపు కలెక్టర్ కే. వెంకారెడ్డి

**అక్షరకలం యాదాద్రి భువనగిరి**

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు మాసోత్సవం (మే 15 నుండి జూన్ 15 వరకు) ప్రారంభమైంది. శుక్రవారం భువనగిరిలోని కార్యాలయంలో సభ్యత్వ నమోదు కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్, ఐఆర్ సీ ఎస్ వైస్ ప్రెసిడెంట్ కే. వెంకారెడ్డి ప్రారంభించారు.

?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రెడ్ క్రాస్ సంస్థ ద్వారా సమాజానికి అందుతున్న విశేష సేవలను కొనియాడారు. తలసేమియా, క్యాన్సర్ బాధితులకు, అత్యవసర సమయాల్లో ఉచితంగా రక్తాన్ని అందించడం. ప్రకృతి విపత్తుల సమయంలో బాధితులకు అండగా నిలవడం. ఉచిత వైద్య శిబిరాలు, ప్రథమ చికిత్సపై అవగాహన, సీనియర్ సిటిజన్ హోమ్స్ నిర్వహణ. విద్యార్థులకు సామాజిక సేవపై అవగాహన కల్పించడం సిపిఆర్ ట్రైనింగ్ ఇవ్వడం. 18 ఏళ్లు నిండిన ప్రతి భారతీయ పౌరుడు ఈ సేవా సంస్థలో భాగస్వామ్యం కావచ్చుని ఆయన పిలుపునిచ్చారు. వెబ్‌సైట్: ఫ్ట్రజూం://తీవసఎతీశీం.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.ఱఅ/ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు.

గూగుల్ ప్లే స్టోర్ నుండి 'ఏవశ్రీఖఅస్త్రుఱఖ =వసఁ జతీశీం' మొబైల్ యాప్ డౌన్లోడ్ చేసుకోవచ్చు. ? పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో, ఆధార్/ఓటర్ ఐడి/పాన్ కార్డ్. ? జిల్లా నోడల్ ఆఫీసర్లు (ఎంప్లాయిమెంట్ ఆఫీసర్/ డిఆర్డిఓ ) లేదా జిల్లా డాటా సెంటర్‌ను సంప్రదించవచ్చు. మానవతా దృక్పథంతో సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలనుకునే వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు.

INDIAN RED CROSS SOCIETY
YADADRI BHUVANAGIRI DIST - BRANCH

## నిరుపేద కుటుంబానికి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి భరోసా

**అక్షర కలం,(చౌటుప్పల్):**



చౌటుప్పల్ మున్సిపాలిటీ 14వ వార్డుకు చెందిన పబ్బు శివ అనారోగ్యంతో మరణించారు.వారి కుటుంబానికి ఆర్థిక సాయం చేస్తానని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హామీ ఇచ్చారు.హామీ మేరకు కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా 2 లక్ష రూపాయలు ఆర్థిక సహాయం చెక్కును మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి క్యాంప్ కార్యాలయం,లక్కారంలో చెక్కును బాధిత కుటుంబానికి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్,ఉబ్బు వెంకటయ్య,చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ మొగుదాల పావని రమేష్ గౌడ్,మునుగోడు ఎన్నికల ఇన్చార్జ్ పబ్బు రాజు గౌడ్,చేతుల మీదగా అందజేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు,కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షులు,కో ఆప్షన్ నెంబర్స్,నాయకులు,కార్యకర్తలు,తదితరులు,పాల్గొన్నారు.

## గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోండి

సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి


**అక్షర కలం,(చౌటుప్పల్):**



యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని శాఖ గ్రంథాలయంలో ప్రజా పాలన ప్రగతి ప్రాణాలిక లో భాగంగా గ్రంథాలయ దినోత్సవం సందర్భంగా పుస్తక ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించరు.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామిగారు ఉప సర్పంచ్ పల్లె మల్లారెడ్డి విచ్చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రంథాలయాభివృద్ధికి ప్రభుత్వ సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయన్నారు.రానున్న రోజుల్లో డిజిటల్ లైబ్రరీగా తీర్చిదిద్దడానికి తమ వంతుగా కృషి చేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సురపల్లి వెంకటేష్ నేత, పందుల యాదగిరి గౌడ్,కట్ల వనజ భాస్కరాచారి,నీళ్ల అనిత శంకర్ ముదిరాజ్, సింగపంగా ప్రశాంతి రమేష్,మహమ్మద్ అలీమా యూసఫ్ ఖాన్,గ్రంథాలయ పాలకురాలు గంగాపురం ఉదయశ్రీ,క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్,రిపోర్టర్ గంగాపురం సాయి గౌడ్,సింగం కృష్ణ,బద్దుల యాదగిరి, ౧, పాల్గొన్నారు.

## తుంబురి దయాకర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన ఇల్లందు మున్సిపల్ చైర్‌పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డేనియల్.

**అక్షర కలం / ఇల్లందు.**



తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మేనల్లుడు ఖమ్మం పొంగులేటి కార్యాలయ ఇన్చార్జిగా సేవలందిస్తున్న తుంబురి దయాకర్ రెడ్డి విదేశీ పర్యటనను విజయవంతంగా ముగించుకొని స్వదేశానికి తిరిగి వచ్చిన సందర్భంగా, ఇల్లందు మున్సిపల్ చైర్‌పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డేనియల్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఇల్లందు పట్టణ అభివృద్ధి, ప్రజా సమస్యలు, మౌలిక వసతుల కల్పన, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలపై చర్చించినట్లు తెలిపారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నాయకత్వంలో ఖమ్మం జిల్లా అభివృద్ధి దిశగా వేగంగా ముందుకు సాగుతోందని, ప్రజల ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వం పనిచేస్తోందని దొడ్డ కిరణ్ మిత్ర డేనియల్ పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా మంత్రి కార్యాలయం సమర్థవంతంగా పనిచేస్తోందని, తుంబురి దయాకర్ రెడ్డి ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని ఆమె కొనియాడారు. ఇల్లందు నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి మంత్రి పొంగులేటి ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఐస్ తయారీ కేంద్రాలపై 'ఆహార భద్రత' అధికారుల దాడులు

**అక్షరకలం నల్గొండ**

వేసవి కాలం దృష్ట్యా జిల్లాలో ఐస్ వినియోగం విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో, ఆహార భద్రత అధికారులు రంగంలోకి దిగారు. జిల్లా ఆహార భద్రత అధికారి ఎన్. శివ శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణంలోని పలు ఐస్ తయారీ యూనిట్లపై శుక్రవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో నిబంధనలు పాటించని నిర్వాహకులపై అధికారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.తనిఖీల సమయంలో పలు యూనిట్లు కనీస ప్రమాణాలు పాటించడం లేదని అధికారులు గుర్తించారు. ఎఫ్ఎస్ఎస్ఏఐ చట్టం--2006 ప్రకారం ఉండాల్సిన ఆహార లైసెన్స్ లేకుండానే కొన్ని యూనిట్లు నడుస్తున్నట్లు గుర్తించారు.? ఆర్వో నీటి నిర్వహణ రిజిస్టర్లు, ఐస్ సరఫరా వివరాలు, ఉత్పత్తి రికార్డులు నిర్వహించకపోవడంపై అధికారులు మండిపడ్డారు. నీటి నాణ్యత పరీక్ష నివేదికలు, తప్పనిసరిగా ఉండాల్సిన మైక్రోబయోలాజికల్ టెస్ట్ రిపోర్టులు నిర్వాహకులు చూపించలేకపోయారు. ఆర్వో ప్లాంట్లలో యూవీ ట్రీట్‌మెంట్ వ్యవస్థ లేకపోవడం, "బాహ్య వినియోగం కోసం మాత్రమే" అనే బోర్డులు ప్రదర్శించకపోవడాన్ని అధికారులు తప్పుబట్టారు. ఈ సందర్భంగా జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి శివ శంకర్ రెడ్డి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఐస్ బార్‌ల లోడింగ్ ప్రాంతాల్లో ఎలివేటెడ్ ప్లాట్‌ఫారమ్‌లు లేకపోవడం వల్ల ఐస్ కలుషితమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఐస్‌ను నేరుగా తినకపోయినా.. చేపలు, మాంసం, పండ్లు వంటి ఆహార పదార్థాల నిల్వకు వాడతారు కాబట్టి, ఇది నేరుగా ప్రజల ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. అందుకే ప్రతి యూనిట్ ఖచ్చితంగా నిబంధనలు పాటించాలని హెచ్చరించారు.



**--- 200 కిలోల చికెన్ పట్టివేత...**

ఐస్ యూనిట్ల తనిఖీ అనంతరం, ప్రకాశం బజార్‌లోని సఫా చికెన్ సెంటర్ నుండి ఏచూరి గార్డెన్ ఫంక్షన్ హాల్‌కు ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా ఆటోలో తరలిస్తున్న సుమారు 200 కిలోల చికెన్‌ను అధికారులు అడ్డుకున్నారు. అది ఫంక్షన్ హాల్ అవసరాల కోసమేనని నిర్ధారించుకున్నాక, నిర్వాహకులకు నిబంధనలపై అవగాహన కల్పించి వదిలివేశారు. ఇకపై ఫుడ్ లైసెన్స్, రవాణా పత్రాలు తప్పనిసరిగా ఉండాలని అధికారులు ఆదేశించారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడమే కాకుండా, యూనిట్లను సీజ్ చేస్తామని అయన హెచ్చరించారు. నిర్వాహకులు వెంటనే తమ లోపాలను సరిదిద్దుకొని, పరిశుభ్రమైన వాతావరణంలో ఐస్ తయారు చేయాలని సూచించారు.



అక్షర కలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# ఎంపీ వద్దిరాజు ఖమ్మం జిల్లాలోని 10 అసెంబ్లీ సీట్లను బీఆర్ఎస్ కైవసం చేసుకోవడం ధీమా

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం సమస్యల సుడిగుండంలో చిక్కుకున్నదని,అన్ని వర్గాల ప్రజలు అసహనంతో ఉన్నారని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు.కాంగ్రెస్ నాయకులకు పాలించడం చేతకావడం లేదని,ఎన్నికలకు ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా అమలు చేయట్లేదన్నారు.ఎంపీ రవిచంద్ర ఖమ్మం తెలంగాణ భవన్ లో శుక్రవారం పార్టీ ప్రధాన కార్యదర్శి,ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావు,మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య,కందాళ ఉపేందర్ రెడ్డి తదితర ప్రముఖులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిపోవడంతో, సంక్షేమ ఫలాలు అందకపోవడంతో ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని పేర్కొన్నారు.రైతుభరోసా అందక, రుణమాఫీ కాక, ధాన్యం కొనుగోళ్లు లేక, విద్యుత్ కోతలతో అన్నదాతలు అల్లాడిపోతున్నారని, ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఎంపీ రవిచంద్ర ఆవేదన వ్యక్తంచేశారు.అదేవిధంగా



విద్యార్థులు,యువత,మహిళలు,కార్మికులతో అన్ని వర్గాల ప్రజలు పదేళ్ల కేసీఆర్ సుపరిపాలనను గుర్తు చేసుకుంటూ చేసిన తప్పుకు బాధపడుతున్నారని వివరించారు.అసెంబ్లీ ఎన్నికలు 2028లో లేదా 2029లో, ఎప్పుడొచ్చినా కూడా గతంలో మాదిరిగా కాకుండా జిల్లాలోని ముగ్గురు మంత్రుల దిమ్మెతిరిగేలా 10 సీట్లను బీఆర్ఎస్ కైవసం చేసుకోవడం తథ్యమని ఎంపీ వద్దిరాజు ధీమాగా చెప్పారు.ఇందుకుగాను మనమందరం కూడా మరింత సంఘటితంగా ముందుకు సాగుదామన్నారు. ఇప్పుడు అంతటా కూడా డిజిటల్ యుగం నడుస్తున్నదని,ఆ బాటలోనే బీఆర్ఎస్ ముందుకు వెడుతూ పార్టీ సభ్యత్వ నమోదు ప్రక్రియను ఆన్ లైన్ ద్వారా మొదలుపెట్టాలని నిర్ణయించిందని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.పార్టీ అధినేత నిర్ణయాన్ని,ఆదేశాన్ని స్వాగతిస్తూ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో గులాబీ శ్రేణులు, అభిమానులు, శ్రేయోభిలాషులు స్వచ్ఛందంగా పాల్గొని దిగ్విజయం చేస్తూ బీఆర్ఎస్ ను మరింత శక్తివంతం చేద్దామని ఎంపీ రవిచంద్ర పిలుపునిచ్చారు.పార్టీ సభ్యత్వ నమోదు, కమిటీల నిర్మాణానికి సంబంధించి ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంఛార్జి గా నియమితులైన ఎమ్మెల్సీ తక్కళ్లపల్లిని ఎంపీ వద్దిరాజు శాలువాతో సత్కరించారు.ఈ సమావేశంలో పార్టీ నాయకులు లింగాల కమల్ రాజ్,కూరాకుల నాగభూషణం,ఆర్జేసీ, పగడాల నాగరాజు,శీలంశెట్టి వీరభద్రం,బచ్చు విజయ్ కుమార్, బెల్లం వేణు,మంజుల, కృష్ణ, గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## డిఎల్ఇడి.కోర్సులో ప్రవేశం కొరకు.ఐటిడిఎ,పిఓ,బి. రాహుల్,

**అక్షర కలం / భద్రాచలం**

2026-28విద్యాసంవత్సరమునకు గాను రాష్ట్రంలోని ఏజెన్సీ షెడ్యూల్ ప్రాంత గిరిజన అభ్యర్థులసంక్షేమార్థం భద్రాచలం ఐటిడిఏ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్నప్రత్యేకగిరిజన డిఎల్ఈడి.కళాశాలలో తెలుగు మీడియం (పన్నెండోబ్యాచ్)రెగ్యులర్ డిఎల్ఇడి. కోర్సులోప్రవేశం నిమిత్తం ఏజెన్సీ షెడ్యూల్డ్ ప్రాంతగిరిజన అభ్యర్థులనుండినేరుగాదరఖాస్తులను ఈనెల ముప్పై ఒకటో తేదీవరకు అందజేయవచ్చునని ఐటిడిఏప్రాజెక్టు అధికారి బి.రాహుల్,శుక్రవారంనాడు ఒక ప్రకటనలో తెలిపారు.ప్రభుత్వ ఉపాధ్యాయ విద్యా కళాశాలలో మొత్తంయాభైసీట్లుకలవని,కళాశాలలో ప్రవేశానికి అర్హతలు తెలంగాణకు చెందిన అభ్యర్థులు ఏజెన్సీషెడ్యూల్ ప్రాంతములకు చెందిన గిరిజన అభ్యర్థులై ఉండవలెనని,మే/జూన్ రెండు వేల ఇరవై ఈకానీ అంతకు ముందు కానీ ఇంటర్మీడియట్ పాసై కనీసం నలభై ఐదు శాతంమార్కులు సాధించి ఉండాలని,సంబంధిత ఇంటర్మీడియట్ పరీక్షలో సాధించిన మెరిట్ నిబట్టిఎంపికజరుగుతుందని, ప్రభుత్వ నియమనిబంధనప్రకారము మహిళలకు ప్రత్యేక కేటగిరి వారికే సీట్లు రిజర్వు చేయబడ్డాయని, ప్రభుత్వ ఉత్తర్వులు నెంబర్ 01.తేదీ 04-08-2014,నెంబర్63.తేదీ28-10-2013,నెంబర్22.తేదీ29-05-2014మరియు నెంబర్ 10. తేదీ 12-04-2017 ప్రకారం పూర్తి మెరిట్ ఆధారంగా ఎంపిక చేయడం జరుగుతుందని ఆయన అన్నారు.ఈ కళాశాలలో ప్రవేశానికి ప్రాస్పెక్టస్ మరియుదరఖాస్తులు ఉచితంగా లభిస్తాయని,ఏటూరు నాగారం,ఉట్నూర్,మన్ననూరుఐటిడిఏ కార్యాలయంలలోను మరియు గిరిజనడిఎల్ఈడి.కళాశాలభద్రాచలం నందు ప్రోస్పెక్టరేస్ మరియు దరఖాస్తులుఉచితంగాపొందవచ్చునని ఆయన అన్నారు.దరఖాస్తు పోస్టు ద్వారా పొందగోరు అభ్యర్థులు తమ సొంత అడ్రస్ గలకవర్



(పది రూపాయల స్టాంపుతో)ను ప్రిన్సిపాల్,గిరిజన విద్యా కళాశాల, భద్రాచలంకు పంపి పొందవచ్చునని, దరఖాస్తు మరియు ప్రాస్పెక్టస్ క్షుణ్ణంగాచదివిదరఖాస్తునిసక్రమంగా పూర్తి చేసి ఈ నెల ముప్పై ఒక్కాటో వ తారీకు వరకు సమర్పించాలని ఆయనకోరుతూఅసంపూర్తిదరఖాస్తులు తిరస్కరించబడునని అన్నారు.
మరిన్ని వివరాలకు 9959575539, 8639084543, 8309972776 ఫోన్ నెంబర్లను సంప్రదించి వివరాలు తెలుసుకోవాలని ఆయన కోరారు.

## రహదారిని ఆక్రమించి గోడ కట్టి కబ్జాచేసిన సూర చంద్రయ్య పై విచారణ చేసి పాదా చారులకు న్యాయం చేయాలి.,---- మేకల శ్యామ్ మాదిగ, రెండోవార్డు ప్రజలు.

**అక్షర కలం / ఇల్లెందు.**

ఇల్లందు పట్టణంలోని రెండో వార్డులో కాళీమాత గుడి నుండి పూర్వ బాలాజీ థియేటర్ వరకు 25,30 సంవత్సరాల నుండి నడుస్తున్న ప్రజా రహదారి పై అడ్డంగా గోడ కట్టి కబ్జా చేసిన రెండో వార్డు మాజీ కౌన్సిలర్ సూర్య చంద్రయ్యను విచారించి తగు న్యాయం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మేకల శ్యామ్ మాదిగ రెండో వార్డు ప్రజలు కళావతి,రాణి,జానకి, వెంకన్న, పద్మ,మని కుమారి, అమర్నాథ్, సరస్వతి,దేవేంద్ర, కళావతి,ఈరమ్మ, శ్రీకాంత్, మల్లేష్ తదితరులు రెండు సంవత్సరముల క్రితం ఇల్లందు మున్సిపల్ కమిషనర్ కు జిల్లాకలెక్టర్కు ఫిర్యాదు చేశారు. ఇట్టి విషయమై జిల్లా కలెక్టర్ ఆర్డీవోకు లెటర్ రాస్తూ ఇల్లందు మున్సిపల్ కమిషనర్ ఇల్లందు ఎమ్మార్వో సమన్వయంగా వెళ్లి కబ్జాకు గురైన రహదారి విషయం పరిశీలించి రిపోర్టును పంపవలసిందిగా కోరినప్పటికీ ఇల్లందు మున్సిపల్ పాలకులు కలెక్టర్ నుండి ఆర్డీవో నుండి వచ్చిన లెటర్ ను పక్కకు పెట్టి పరిశీలించకుండా దారి లేదని నిర్ణయించి తమకు లెటర్ పంపడం ఖాజాదారునికి వారు అన్నారు. కలెక్టర్ ఆదేశి ప్రకారం ఆర్డిఓ ఆదేశ ప్రకారం ఇల్లందు ఎమ్మార్వో,ఇల్లందు మున్సిపల్ పాలకులు



సమన్వయంతో ఎందుకు విచారణ చేయలేదని రెండో వార్డు ప్రజలు మేకల శ్యామ్ మాదిగ శుక్రవారం మున్సిపల్ అధికారులను ప్రశ్నించడంతో రేపు శనివారం కలెక్టర్ నుండి వచ్చిన ఆదేశాలను స్థానిక ఎమ్మార్వో కు పంపుతామని వారు పేర్కొన్నట్టు శ్యామ్ తెలిపారు. సుమారు 40 ఫీట్ల గోడను రహదారికి అడ్డంగా కట్టి తను కొన్న ఎకరంలో ప్రభుత్వం భూమి అయిన నాలుగు కుంటల స్థలాన్ని కబ్జా చేసిన సూర చంద్రయ్య పై విచారణ చేసి పూర్వం మాదిరిగా రెండో వార్డు నుండి కాళీమాత గుడికి వెళ్లేందుకు అవకాశం కల్పించాలని ఇల్లందు ఎంఆర్ఓ కు మున్సిపల్ కమిషనర్ రెండవ వార్డ్ ప్రజలు మేక్ శ్యామ్ మాదిగ మనవి చేశారు. గత రెండు సంవత్సరాల నుండి సీఎం ఫేషికి కలెక్టర్కు మున్సిపల్ పాలకులకు లికిత పూర్వకంగా రెండో వార్డు ప్రజలు తాము ఫిర్యాదు చేసినప్పటికీ మున్సిపల్ పాలకులు తొక్కి పట్టి కబ్జాదారునికి అండగా నిలుస్తున్నారని స్థానిక ఎమ్మార్వో మున్సిపల్ పాలకులు క్షేత్రస్థాయికి వెళ్లి కబ్జాదారుని స్థలాన్ని పరిశీలించి పూర్వం మాదిరిగా కాళి మాత గుడికి రెండో వార్డు ఒకటవ వార్డు ప్రజలు వెళ్లేందుకు అవకాశం కల్పించాలని వారు కోరారు.

## భద్రాచలంలోని హోటళ్ల పై ఆకస్మిక తనిఖీలు.

**ఆహార భద్రత అధికారి శరత్,**

**అక్షర కలం / భద్రాచలం**

భద్రాచలంలోఅందినఫిర్యాదుమేరకు పలు హోటళ్లు,బిర్యానీ పాయింట్లలో ఆహార భద్రత శాఖ ఆధ్వర్యంలో శుక్రవారంఆకస్మికతనిఖీలునిర్వహించినట్లు ఆహార భద్రత అధికారి శరత్ తెలిపారు.ఈ తనిఖీలలో ఆహార పదార్థాలనాణ్యత,పరిశుభ్రత,వంటశాలల నిర్వహణ,నిల్వ విధానాలు, లైసెన్సులఅంశాలనుపరిశీ లించినట్లు తెలిపారు.తనిఖీల సందర్భంగాకొన్ని హోటళ్లు,ఆహార విక్రయ కేంద్రాలు సరైనలైసెన్సులులేకుండానిర్వహిస్తున్నట్లు గుర్తించిన అధికారులు, సంబంధిత యాజమాన్యాలకు ఒక వారంగడువులోగాలైసెన్సులుపొందాలని సూచించారు.అలాగే హోటల్ ప్రాంగణాలు,వంటశాలలుపరిశు భ్రంగాఉంచుతూఆహారభద్రతప్రమాణాలనుపాటించాలనిఆదేశించారు.పరిశుభ్రత లోపాలు గుర్తించినహోటళ్లకు



ఒకవారంగడువుఇచ్చినట్లు,అనంతరంమళ్లీతనిఖీలునిర్వహించిపరిస్థితులను సమీక్షిస్తామని ఆహారభద్రత అధికారిశరత్,తెలిపారు.నిబంధనలు పాటించని వారిపై చట్టపరమైన చర్యలుతీసుకుంటామనిహెచ్చరించారు.ఈతనిఖీలలోభాగంగాఅధికారులు మూడు యాక్ట్ నమూనాలు
తొమ్మిది సర్వైలెన్స్ నమూనాలు సేకరించి ప్రయోగశాలకు విశ్లేషణ నిమిత్తం పంపించినట్లు తెలిపారు. నివేదికలువచ్చినఅనంతరంతదుపరి చర్యలు చేపడతామని అన్నారు .
ప్రజలకు నాణ్యమైన,సురక్షిత ఆహారం అందించడమే లక్ష్యంగా ఇటువంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని ఆహార భద్రత అధికారి శరత్,తెలిపారు.



## ప్రమాదవశాత్తు మరణించిన కామ్రేడ్ మల్లెల రామన్న.

**అక్షర కలం/ పినపాక.**

కామ్రేడ్ మల్లెల.రామన్న మృతి సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీకి, ట్రేడ్ యూని యన్ సెంటర్ ఆఫ్ ఇండియా( టీ యు సి



ఐ) కి తీరని లోటు అని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ మణుగూరు డివిజన్ కార్యదర్శి ఆర్.మధుసూదన్ రెడ్డి,టి యు సి ఐ జిల్లా నాయకులు మిట్టపల్లి. రాజేందర్ అన్నారు.శు క్రవారం రామన్న మరణ వార్త తెలుసుకొని వారి స్వగృహానికి వెళ్లి,మృతదేహాన్ని సందర్శించి,మృతదేహం పై ఎర్రగుడ్డ, మాస్ లైన్ జెండా కప్పి, పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశా రు.ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ కామ్రేడ్ రామన్న పార్టీ కార్యక్ర మాలలో,ట్రేడ్ యూనియన్ కార్య క్రమాలలో చురుకుగా పాల్గొంటూ మణుగూరు ప్రాంతంలో పార్టీ విస్తరణ కు, ట్రేడ్ యూనియన్ విస్తరణకు కృషి చేస్తున్న సమయంలో అకస్మాత్తుగా ప్రమాదవశాత్తు ఇంటి రేకులపై నుండి క్రిందపడి మరణించ డం బాధాకరమన్నారు.కామ్రేడ్ రామన్న మరణం వారి కుటుంబా నికి,మణుగూరు ప్రాంత పార్టీకి,ట్రేడ్ యూనియన్కి తీరని లోటు అన్నా రు.కామ్రేడ్ రామన్న ఆశయ సాధన కోసం పార్టీ,ట్రేడ్ యూనియన్ కార్య కర్తలు కృషి చేయాలన్నారు. మణుగూరు ప్రాంతంలో పార్టీని,ట్రేడ్ యూనియన్ ను బలోపేతం చేయడమే కామ్రేడ్ రామన్నకు ఇచ్చే ఘనమైన నివాళి అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ,ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా నాయకులు పి.సజీవ రెడ్డి, బత్తుల.వెంకటేశ్వర్లు,జల్లా. అశోక్, వి.జానయ్య,ఆర్.ప్రభాకర్,జే. యాకయ్య,సత్యనారాయణ,మబ్బు. రాములు,లక్ష్మణ్,అయోధ్య, మల్సూరు,భరత్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బెస్ట్ రీడర్స్ వెంకటేష్ సాయిలను సన్మానించిన ఎంఈఓ ఉమా శంకర్ లైబ్రేరియన్ రుక్మిణి.

**అక్షర కలం / ఇల్లెందు.**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రగతి పాలన కార్యాచరణలో భాగంగా విద్యావారోత్సవం, గ్రంధాలయ దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఇల్లెందు జే కే లోని



సెంట్రల్ డిజిటల్ లైబ్రరీలో పుస్తక ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఇల్లందు మండల విద్యాశాఖ అధికారి మాచర్ల ఉమా శంకర్ లైబ్రేరియన్ రుక్మిణి లు "బెస్ట్ రీడర్స్" అయిన టి.వెంకటేష్ ను బి. సాయిల ను గుర్తించి వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఇల్లందు ఎంఈఓ మాచర్ల ఉమాశంకర్ మాట్లాడుతూ ప్రభుత్వం 99 రోజుల ప్రగతి పాలన కార్యాచరణలో భాగంగా విద్యా వారోత్సవాలను నిర్వహించాలని ఆదేశించిన నేపథ్యంలో నేడు శుక్రవారం గ్రంధాలయ దినోత్సవాన్ని పురస్కరించుకొని జెకె లోని సెంట్రల్ లైబ్రరీ లో పుస్తక ప్రదర్శన నిర్వహించుకోవడం, బెస్ట్ రీడర్స్ ను ఎంపిక చేసి వారిని సన్మానించడం అభినందించదగ్గ విషయమని ఎంఈఓ ఉమాశంకర్ అన్నారు. విద్యార్థులు, పెద్దవారు నిత్యం పుస్తక పఠనం చేస్తే ఎంతో విజ్ఞానాన్ని సంపాదించడంతో పాటు సమాజంలో ఏర్పడే సమస్యల నివారణ లను కనుగొనవచ్చు అన్నారు. మనకున్న 24 గంటలలో ఒక గంట పాటు అధ్యయనం చేస్తే మెదడుకు విజ్ఞానంతో పాటు వివేకం తో పాటు వ్యాయామం లభిస్తుందని అప్పుడు మనిషి ఆరోగ్యంగా ఉంటాడని ఆయన తెలిపారు. ప్రతి ఒక్క విద్యావంతుడు ఏదో ఒక సమయంలో సెంట్రల్ లైబ్రరీని ని ఉపయోగించుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సంజయ్ నగర్ ఉపసర్పంచ్ కట్టోజీ ఈశ్వరమ్మ, వార్డు నెంబర్ అఖిల్ గ్రంథాలయ పాలకురాలు డి. రుక్మిణి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రాబోయేది మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వమే..

**బిఆర్ఎస్ శ్రేణులు కలిసికట్టుగా పనిచేయాలి.**

**భట్టుపల్లిలో బిఆర్ఎస్ నూతన కార్యాలయ ప్రారంభం లో మాజీ ఎమ్మెల్యే రేగా పిలుపు.**

**అక్షర కలం/ పినపాక.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం భట్టుపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నూతన కార్యాల యాన్ని జిల్లా అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే,పినపాక అభివృద్ధి ప్రదాత శ్రీ రేగా కాంతారావు ప్రారంభించారు. గ్రామశాఖ అధ్యక్షుడు ముద్దం సాంబయ్య అధ్యక్షతన,మండల అధ్యక్షుడు రావుల సోమయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమన్వయ సమావేశం నిర్వహించి గ్రామ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రేగా కాంతారావు మాట్లాడుతూ గ్రామంలో పార్టీ కార్యాలయం ప్రారంభం కావడం శుభపరిణామమని పేర్కొన్నారు. పార్టీ నాయకులు,కార్యకర్తలు భేదాభిప్రాయాలు పక్కనపెట్టి కలిసికట్టుగా పనిచేస్తూ బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.రాబోయేది మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వమేనని,కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల ను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కరోనా పరిస్థితుల్లో కూడా రైతుల వద్ద వడ్లు కొనుగోలు చేసి రైతుబంధు, రైతుభీమా, పింఛన్లు సకాలంలో అందించామని గుర్తుచేశారు.ప్రస్తుతం రైతులకు రైతుబంధు,రైతుభీమా,పింఛన్లు సకాలంలో అందకపోవడమే కాకుండా వడ్ల కొనుగోలులో కూడా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరి స్తోందని ఆరోపించారు.యూరియా కట్టలపై యాప్ విధానం తీసుకొచ్చి రైతులను ఇబ్బందులకు గురి చేశారని మండిపడ్డారు.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని,ఆంధ్రప్రదేశ్, తమిళనాడులో కాంగ్రెస్ పార్టీకి ఎదురైన పరిస్థితులే త్వరలో తెలంగాణలో కూడా ఎదురుకాను న్నాయని అన్నారు.బిఆర్ఎస్ కుటుంబ సభ్యులు ఎవరూ అధైర్య పడవద్దని,పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అక్కిరెడ్డి వెంకటరెడ్డి,బైరిశెట్టి చిరంజీవి, కొమరం రాంబాబు,సర్పంచ్ బట్టలు సందీప్,ఉపసర్పంచ్ బుడగం రాము, ఉప్పల శ్రీధర్,ముద్దం సతీష్,ఉప్పల ఆదినారాయణ,ఓర్సు సత్యనారా యణ,కుంటిగొర్ల వెంకన్న,బిర్ర విష్ణు, ఏగ్గడి భాస్కర్,కుంచం వీరన్న,గవిని లింగయ్య,సుర మధు,కరకాపల్లి శ్రీను ఈసం నాగమణి,ఉప్పలి కాంతారావు ,ఓర్సు భాస్కర్,ఉప్పలి సాంబశివ రావు,ఈసం శంకరయ్య ,శివరాత్రి సాంబశివరావు,తో లేం రాంబాబు, లక్ష్మీరాయణ,ప్రభాకర్,శ్రీదేవి,సోషల్ మీడియా వారియర్స్,పార్టీ నాయకు లు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత క్రికెట్ సమ్మర్ క్యాంప్ మెటీరియల్ పంపిణీ చేసినా మహబూబ్ నగర్ డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్




**జోగులాంబ గద్వాల జిల్లా అక్షర కలం ప్రతినిధి**

ఉచిత క్రికెట్ సమ్మర్ క్యాంప్ మెటీరియల్ పంపిణీ చేసినా మహబూబ్ నగర్ డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ రాజశేఖర్ , ప్రెసిడెంట్ సురేష్ ఈ నెల 12 వ తేదీ రోజు న ఉచిత క్రికెట్ శిక్షణ ప్రారంభించిన సంగతి తెలిసిందే అయితే దానికి సంబంధించిన క్రికెట్ మెటీరియల్ నిన్న జరిగిన కార్యక్రమంలో మహబూబ్ నగర్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ సెక్రటరీ రాజశేఖర్ మరియు డిస్టిక్ క్రికెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సురేష్ చేతులమీదుగా క్రికెట్ మెటీరియల్ ను అందజేశారు, ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ జోగులాంబ గద్వాల క్రికెట్ అసోసియేషన్ కు అన్ని రకాలుగా మహబూబ్నగర్ క్రికెట్ అసోసియేషన్ నుంచి సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు, మరియు జోగులాంబ గద్వాల్ క్రికెట్ అసోసియేషన్ ద్వారా నడిచే క్రికెట్ క్యాంప్ నే అఫీషియల్ గా పరిగణించబడుతుంది ఇక్కడి నుంచి వచ్చే ప్రతిభావంతులైన క్రికెటర్లకు మాత్రమే సెలక్షన్ స్కోప్ ఎక్కువగా ఉంటుంది, ఈ సమ్మర్ క్యాంప్ లో అండర్ 12, 14, 16 వయసు గల ప్రతిభావంతులైన క్రికెటర్ల వాళ్ళ వాళ్ళ ఏజ్ గ్రూప్ మ్యాచెస్ నిర్వహించబడుతుంది అట్టి మ్యాచ్ లో మంచి ప్రతిభ కనబరిచిన క్రికెటర్లకు మహబూబ్నగర్ తరఫునుంచి ఆడే అవకాశం లభిస్తుంది, ఈ కార్యక్రమంలో గద్వాల మున్సిపల్ చైర్మన్ జయలక్ష్మి తుమ్మల నర్సింలు ముఖ్యఅతిథిగా పాల్గొనడం జరిగింది వారు మాట్లాడుతూ మహబూబ్నగర్ డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ వారికి ప్రత్యేక అభినందనలు చెప్పడం జరిగింది, ఈ కార్యక్రమంలో డి వై ఎస్ ఓ ఇంచార్జి బషీర్, గద్వాల్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శరత్ చంద్ర కుమార్, జనరల్ సెక్రటరీ బి శ్రీనివాస్, కోశాధికారి పి వెంకటేష్, కోచస్ రుశేంద్రకుమార్, కలీం, ఖయోం, రామకృష్ణ, ప్రదీప్ సాగర్, హుస్సేన్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

**సీఐటీయు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్**

**సీఐటీయు ఆధ్వర్యంలో సదస్సు పోస్టర్ల ఆవిష్కరణ**




**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 15:**

ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని సీఐటీయు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ కోరారు. శుక్రవారం సీఐటీయు ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని సీఐటీయు కార్యాలయంలో ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ రాష్ట్ర సదస్సు పోస్టర్ లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దుంపల రంజిత్ కుమార్ మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణకై మే 17న సుందరయ్య విజ్ఞాన కేంద్రం, బాగులింగంపల్లి, హైదరాబాద్ లో సదస్సు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా సీఐటీయు అఖిల భారత ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ ఎలమారం కరీం హాజరవుతారని అన్నారు. ఈ సదస్సుకు జిల్లాలోని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు, పరిశ్రమలలో పనిచేస్తున్న ఉద్యోగులు, కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మౌలాలి సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు, సిఐటియు నాయకులు శ్రీధర్, సుధాకర్ రెడ్డి, సంతోష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో శ్రీ సుదర్శన నరసింహ మహాయాగం..

## నీలం మధు కవిత దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు..

**సంగారెడ్డి ప్రతినిధి,అక్షరకలం..**



నీలం మధు – కవిత దంపతుల వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఇస్నాపూర్ మున్సిపాలిటీ చిట్కుల్ లోని ఆయన నివాసంలో నిర్వహించిన శ్రీ సుదర్శన నరసింహ హవన మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా జరిగింది. లోక కల్యాణార్థం, ఆయురారోగ్య ఐశ్వర్య సిద్ధి కోసం చేపట్టిన ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం శుక్రవారం ఉదయం 10 గంటలకు వేద పండితుల మంత్రోచ్చారణలతో ఘనంగా ప్రారంభమైంది. శాస్త్రోక్తంగా సాగిన ఈ మహోత్సవంలో భాగంగా తొలుత ఏ కార్యమైనా విఘ్నాలు లేకుండా సాగాలని కోరుతూ విశ్వక్సేన ఆరాధనను నిర్వహించారు. అనంతరం పూజా ద్రవ్యాలను, ప్రాంగణాన్ని పవిత్రం చేస్తూ పుణ్యాహవాచనం జరిపారు. ఈ వేడుకలో ప్రధాన ఘట్టమైన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి అభిషేకం నేత్రపర్వంగా సాగింది. పంచామృతాలు, పవిత్ర జలాలతో స్వామివారిని అభిషేకించిన వేద పండితులు, అనంతరం ప్రధాన కుంభారాధన నిర్వహించి దైవ శక్తిని కలశంలోకి ఆహ్వానించారు. కార్యక్రమ పరాకాష్టగా శ్రీ సుదర్శన నరసింహ మహా యాగాన్ని వైభవంగా తలపెట్టారు. హోమ గుండంలో హవిస్సులను సమర్పిస్తూ, లోకంలోని సకల పీడలు తొలగి శాంతి సౌఖ్యాలు వర్ధిల్లాలని ప్రత్యేక పూజలు చేశారు. తమ వివాహ వార్షికోత్సవం రోజున ఆధ్యాత్మిక మార్గంలో ఈ యాగం నిర్వహించిన నీలం మధు – కవిత దంపతులను విచ్చేసిన అతిథులు, బంధుమిత్రులు అభినందించారు.



# అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

**ఒప్పందం ప్రకారం సకాలంలో పనులు పూర్తి చేయాలి.**

**ఇంజనీరింగ్ శాఖల సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్.**

**జోగులాంబ గద్వాల జిల్లా అక్షర కలం ప్రతినిధి**



అభివృద్ధి పనులను వేగవంతం చేసేందుకు సంబంధిత శాఖల అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. జిల్లాలో పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, పబ్లిక్ హెల్త్ , విద్యా, వైద్య, తదితర ఇంజనీరింగ్ శాఖల పర్యవేక్షణలో చేపట్టిన ఆయా నిర్మాణాల పురోగతిపై శుక్రవారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎంపీ నిధులతో చేపట్టిన ఆయా పనులను రెండు నెలల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. రూసా, నాబార్డ్, నేషనల్ హెల్త్ మిషన్, కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ, తదితర నిధులతో చేపట్టాల్సిన పనులు పెండింగ్ లో ఉండకూడదని, టెండర్స్ పూర్తి చేసి కాంట్రాక్టర్లతో ఒప్పందం ప్రకారం పనులు చేయించాలన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, మెడికల్ కళాశాల భవనం, ఇతర నిర్మాణాల పనులను కూడా వేగవంతం చేయాలన్నారు. క్వాలిటీ కంట్రోల్, ఎంబీలు, తదితర రికార్డులను పక్కాగా నిర్వహించాలన్నారు. ఆయా చేసిన పనులకు సంబంధించిన ఫోటోలు సకాలంలో పంపించాలని ఆదేశించారు. కేజీబీవీ లలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యను పరిష్కరించేందుకు ప్రతిపాదనలు చేసి పంపాలన్నారు. పీఎం శ్రీ నిధులతో ఆయా పాఠశాలల్లో చేపట్టాల్సిన లైబ్రరీ, కంప్యూటర్ ల్యాబ్ వంటి నిర్మాణాలను పూర్తి చేయాలన్నారు. పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్మాణ పనులు నిర్దేశిత సమయంలోగా పూర్తి చేయాలన్నారు. అంగన్వాడి భవనాలు, ఇతర ఆన్ గోయింగ్ పనులన్నింటినీ త్వరగా పూర్తి చేయాల్సిందిగా సంబంధించిన శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు ఆయా శాఖల ఈఈలు ప్రభాకర్, ప్రగతి, రామచందర్, డీఈలు, ఏఈఈ లు, తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి ప్రాంతంలో పరిశ్రమలస్థాపనే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ విశేష కృషి







**సంగారెడ్డి ప్రతినిధి,అక్షరకలం..**

సంగారెడ్డి నియోజకవర్గం కొండాపూర్? మండలం తొగర్? పల్లి గ్రామంలో కేజేఎస్? పరిశ్రమ నిర్మాణానికి శుక్రవారం భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్? బాబు, దామోదర్? రాజనర్సింహ, ఎంపీలు సురేష్? షెట్కార్?, మాధవనేని రఘునందన్? రావు, ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి, సెట్విన్? ఛైర్మన్? గిరిధర్? రెడ్డి, కలెక్టర్? ప్రతీక్? జైన్?, ఎస్పీ పరితోష్? పంకజ్?, కేజేఎస్? సంస్థ ఎండీ గిరీష్? తదితరులు పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా టీపీసీసీ వర్కింగ్? ప్రెసిడెంట్? జగ్గారెడ్డి మాట్లాడారు.లి ఈ రోజు నాకు చాలా సంతోషంగా ఉంది. సంగారెడ్డి లో వేల మంది మహిళలకు ఉపాధి కల్పించే పరిశ్రమ రావడం సంతోషంగా ఉంది. సంగారెడ్డి ప్రజలు నన్ను ఓడించినందుకు నిర్మలకు టీజీఐఐసీ ఛైర్? పర్సన్? పదవి వచ్చింది. సీఎం రేవంత్? రెడ్డి, మంత్రులు శ్రీధర్? బాబు, దామోదర్? రాజనర్సింహ ఈ నిర్ణయం తీసుకున్నారు. నన్ను అడగకుండానే వారు నిర్మలకు టీజీఐఐసీ ఛైర్? పర్సన్? పదవి ఇచ్చారు.లి సంగారెడ్డి ప్రాంతంలో పరిశ్రమల స్థాపన జరగాలి. ఎక్కువ మందికి ఉపాధి దొరకాలి అనే లక్ష్యంతో మేం ఏడాది కాలంగా అన్ని రకాల ప్రయత్నాలు చేస్తూ వచ్చాం. ప్రజాప్రతినిధులు, అధికారులను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్నాం. ఈ క్రమంలో తాము పరిశ్రమ పెడతామని కేజేఎస్? సంస్థ ఎండీ గిరిష్? ముందుకొచ్చారు. పరిశ్రమ వల్ల ఎంత మందికి ఉపాధి వస్తుందని నేను ఆయనను అడిగాను. 1,600 మందికి ఉపాధి దొరుకుతుందని, అందులోనూ 1,000 మంది మహిళలకు అవకాశం ఉంటుందని ఆయన నాకు చెప్పారు. ఈ పరిశ్రమ వల్ల ప్రధానంగా తొగర్? పల్లి, అలియాబాద్?, కొండాపూర్? ప్రాంతాల వారికి ఉపాధి దొరుకుతుంది. వీరితో పాటు సంగారెడ్డి చుట్టుపక్కల ఉన్న వారికి కూడా ఉపాధి లభించనుంది. ఇదొక చక్కని అవకాశం. సీఎం రేవంత్? రెడ్డితో పాటు మంత్రులు కూడా మాకు ఫ్రీడం ఇచ్చారు. పనులు వేగంగా జరిగేలా వారు అధికారులకు సూచనలు చేశారు. దీంతో పరిశ్రమల స్థాపన వేగంగా జరుగుతోంది.లి సంగారెడ్డికి చాలా పెద్ద చరిత్ర ఉంది. నాడు ఇందిరా గాంధీ మెదక్? ఎంపీగా, ప్రధానిగా ఉంటూ ఈ ప్రాంతంలో బీడీఎల్?, ఓడీఎఫ్? లాంటి ఎన్నో పరిశ్రమలు స్థాపించారు. అనంతర కాలంలో బాగారెడ్డి, పి.రామచంద్రారెడ్డి, అలాగే మంత్రి దామోదర్? రాజనర్సింహ తండ్రి కూడా ఈ ప్రాంతంలో పరిశ్రమల స్థాపనకు కృషి చేశారు.లి ప్రజలకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా కాంగ్రెస్? ప్రభుత్వం సర్వీస్? అందిస్తోంది. తొగర్ పల్లిలో ఇంత మందికి ఉపాధి కల్పించేలా పరిశ్రమ త్వరలోనే అందుబాటులోకి రానుండటం నాకు చాలా సంతోషాన్నిస్తోంది.లి సంగారెడ్డి జిల్లాలోని ఇంకా చాలా చోట్ల పరిశ్రమలు నెలకొల్పి, స్థానికులకు ఉపాధి కల్పించేలా కృషి కొనసాగిస్తాం.

# ఫుడ్ ప్రాసెసింగ్ హబ్‌గా తెలంగాణ రూపు దిద్దుకుంటోంది .......మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

**సంగారెడ్డి ప్రతినిధి,అక్షర కలం..**

రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తో కలిసి సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం తోగారపల్లి గ్రామ శివారులో కే జేఎస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్--×× కు శుక్రవారం శంకుస్థాపన చేశారు. రూ.650 కోట్ల పెట్టుబడితో 44 ఎకరాల విస్తీర్ణంలో నిర్మాణం చేపడుతున్న ఈ పరిశ్రమ ద్వారా ప్రత్యక్షంగా 1500 మందికి, పరోక్షంగా సుమారు 5 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం




పారిశ్రామికాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతాల్లో పరిశ్రమల స్థాపన ద్వారా స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో భారీ స్థాయిలో ఫుడ్ ప్రాసెసింగ్ హబ్‌లు ఏర్పాటుకానున్నాయని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఫుడ్ ప్రాసెసింగ్ రంగం 9 ట్రిలియన్ డాలర్ల మార్కెట్‌గా ఎదగనున్న నేపథ్యంలో తెలంగాణ కూడా ఈ రంగంలో ప్రత్యేక గుర్తింపు సాధించే దిశగా అడుగులు వేస్తోందన్నారు. జహీరాబాద్ ప్రాంతాన్ని కేంద్రంగా చేసుకొని నిమ్జ్ (చీ×ఫ్జీ) ను అతిపెద్ద పారిశ్రామిక కారిడార్‌గా అభివృద్ధి చేసే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. భవిష్యత్తులో ఈ ప్రాంతం అంతర్జాతీయ పారిశ్రామిక కారిడార్‌గా రూపుదిద్దుకుంటుందని పేర్కొన్నారు. 65 శాతం పైగా యువత నైపుణ్యాలను వినియోగించుకొని తెలంగాణను మరింత శక్తివంతమైన రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. వ్యవసాయ ఆధారిత ప్రాంతాలను గుర్తించి విలువ ఆధారిత పరిశ్రమల స్థాపనకు ప్రోత్సాహం అందిస్తున్నామని తెలిపారు. తెలంగాణ దేశంలో అత్యధిక వరి ధాన్యం ఉత్పత్తి చేసే రాష్ట్రంగా నిలిచిందని, పాలు, పండ్లు, కూరగాయలు, పసుపు వంటి ఉత్పత్తులలో కూడా రాష్ట్రం ముందంజలో ఉందన్నారు. ఈ ఉత్పత్తులకు విలువను పెంచే ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు ఏర్పాటవడం ౧, యువతకు ఎంతో మేలు చేస్తుందని చెప్పారు. పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తోందన్నారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ, ఉమ్మడి రాష్ట్రంలోనే అతిపెద్ద పారిశ్రామిక వాడగా పటాన్‌చెరు గుర్తింపు పొందిందన్నారు. అదే తరహాలో వెనుకబడిన ప్రాంతాల్లో కూడా పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పరిశ్రమల స్థాపనకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందన్నారు. జిల్లాలో ఇంత పెద్ద స్థాయిలో పరిశ్రమ ఏర్పాటు చేస్తున్న కే జేఎస్ ఇండియా యాజమాన్యాన్ని మంత్రి అభినందించారు. పరిశ్రమలు పెద్ద ఎత్తున వస్తే స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు విస్తృతంగా లభిస్తాయని పేర్కొన్నారు. మెదక్ ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి చెందడానికి స్వర్గీయ ఇందిరా గాంధీ ఎంపీగా ఉన్న సమయంలో ఏర్పడిన పారిశ్రామిక ప్రోత్సాహక చర్యలే కారణమన్నారు. సంగారెడ్డి జిల్లా పారిశ్రామికంగా మరింత అభివృద్ధి చెందేందుకు ఇంకా అనేక ప్రాంతాల్లో పరిశ్రమలు స్థాపించేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలని కోరారు. యువతకు విస్తృత స్థాయిలో ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు, సురేష్ షెట్కర్, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి, టి జి ఐ ఐ సి చైర్మన్లు నిర్మల జగ్గారెడ్డి, గిరిధర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పి పరితోష్ పంకజ్, టీజీఐఐసి ఎండి శశాంక్ , మాజీ శాసనసభ్యులు జయప్రకాశ్ రెడ్డి,
స్థానిక ప్రజాప్రతినిధులు, కంపెనీ చైర్మన్ గిరీష్ జైన్,ఎండి
సి.పి. రాంకా , అధికారులు, తదితరులు పాల్గొన్నారు.






# ఎస్‌సీఎన్‌ఎమ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో క్యాంపస్ ఇంటర్వ్యూ ;



(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, మే 15)

ప్రత్యేక నియామక డ్రైవ్, 16 మే 2026:నారాయణపేటలోని శ్రీ చిట్టెం నర్సిరెడ్డి మెమోరియల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (ఎస్ సి ఎన్ ఎం) ప్లేస్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో పుస్కల్ అగ్రోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ సహకారంతో 16-05-2026 తేదీన ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు కళాశాల ప్రాంగణంలో క్యాంపస్ ఇంటర్వ్యూ మరియు ప్రత్యేక నియామక డ్రైవ్ నిర్వహించబడుతుంది. ఈ నియామక కార్యక్రమం ద్వారా విద్యార్థులు మరియు నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇందులో మొత్తం 60 ఉద్యోగ ఖాళీలు అందుబాటులో ఉన్నాయి. ఎంపికైన అభ్యర్థులు సేల్స్ మరియు మార్కెటింగ్ విభాగంలో పనిచేయనున్నారు.

ఇంటర్మీడియట్, డిగ్రీ పూర్తి చేసిన వారు లేదా మార్కెటింగ్ రంగంలో అనుభవం ఉన్న వారు ఇంటర్వ్యూకు హాజరు కావడానికి అర్హులు. ఉద్యోగ ప్రాంతాలు మక్తల్, ఐజ , జహీరాబాద్ మరియు ప్రగ్నాపూర్ ప్రాంతాల్లో ఉంటాయి. ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ.15,000/- వేతనంతో పాటు టిఎ,డిఎ మరియు పనితీరు ఆధారిత ఆకర్షణీయమైన ఇన్సెంటివ్‌లు అందజేయబడతాయి. ఆసక్తి గల అభ్యర్థులు తమ అప్‌డేటెడ్ రెజ్యూమ్‌తో నేరుగా కళాశాలకు వచ్చి ఇంటర్వ్యూకు హాజరు కావాలని ప్లేస్‌మెంట్ సెల్ కోరింది. విద్యార్థులు మరియు యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ భవిష్యత్తును నిర్మించుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ ఇతీ. మెర్సీ వసంత మేడం సూచించారు.

మరిన్ని వివరాలకు సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు : షైక్ సుజాత్ అలీ సార్ 8801263821 9966074263 9966929212 ప్రిన్సిపాల్ ఎస్‌సీఎన్‌ఎమ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, నారాయణపేట.

# జిల్లాలో ప్రశాంతంగా ధాన్యం కొనుగోలు...- కలెక్టర్ ప్రతిమాసింగ్.....



మెదక్ /కొల్చారం మే 15(అక్షరకలం):-

పౌరసరఫరాల,రెవిన్యూ, పోలీస్, సహకార, డి ఆర్ డి ఓ శాఖల సమన్వయంతో క్షేత్రస్థాయిలో కొనుగోలు కేంద్రాల పటిష్ట పర్యవేక్షణ, 29,670 మంది రైతుల నుండి 1,32,992.760 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు.14,966 రైతులకు 171.91 కోట్ల రూపాయలు ఎకౌంట్లో జమమెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్.జిల్లాలో ప్రశాంతంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ కొనసాగుతుందని కలెక్టర్ ప్రతిమాసింగ్ స్పష్టం చేశారు.మెదక్ జిల్లాలో ఇప్పటివరకు 29,670 మంది రైతుల నుండి 1,32,992.760 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని14,966 రైతులకు 171.91 కోట్ల రూపాయలు ఎకౌంట్లో జమ చేశామన్నారు.

# ధన్వాడ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నూతన కమిటీ ఎన్నిక...

(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, మే 15)

నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల కేంద్రంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నూతన కమిటీకి శుక్రవారం నాడు సంఘం కార్యాలయం వద్ద సంఘం సభ్యుల ఆధ్వర్యంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ధన్వాడ పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడిగా అచ్చిబాబు ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా సాయిబాబా, కార్యదర్శిగా సందరాజు ఎన్నికయ్యారు. అదేవిధంగా డైరెక్టర్లుగా రాము, బాలరాజు, బాలయ్య ,అశ్విని మంజుల నీరటి బాబాలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం సంఘం సభ్యుల ఆధ్వర్యంలో శాలువాలో పూలమాలతో ఘన సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ధన్వాడ మండల పరిధిలోని యమునోనిపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ భారతి సచిన్, ఎద్దుల రాఘవేంద్ర, నారాయణ,అదేవిధంగా మాజీ చైర్మన్ రామచంద్రయ్య ఉపాధ్యక్షులకు కమిటీ డైరెక్టర్లకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. సంఘం సభ్యులకు శాలువాలతో పూలమాలతో సన్మానించారు. ఈ



కార్యక్రమంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు పి వెంకటేష్, శివరాములు రామచంద్రయ్య,నరేష్, నాగరాజు కథలప్ప మంజుల లక్ష్మి రాములు బాలరాజు చంద్రయ్య,తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ పోలీసు అకాడమీతో గీతం కౌటిల్యా స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ అవగాహనా ఒప్పందం

సంగారెడ్డి ప్రతినిధి,అక్షరకలం..



హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయానికి చెందిన కౌటిల్యా స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ (కె.ఎస్.పి.పి) శుక్రవారం రాజా బహద్దూర్ వెంకట్ రామిరెడ్డి (ఆర్బీవీఆర్ఆర్) తెలంగాణ పోలీసు అకాడమీతో అవగాహనా ఒప్పందం (ఎంవోయూ) కుదుర్చుకుంది. విద్యా సంస్థలు, చట్ట అమలు సంస్థల మధ్య సహకారాన్ని బలోపేతం చేసే దిశగా ఒక ముఖ్యమైన అడుగు వేస్తూ కుదుర్చుకున్న ఈ ఎంవోయూ పత్రాలను పోలీసు అకాడమీ డైరెక్టర్ అభిలాష బిష్ట్, గీతం రిజిస్ట్రార్ డాక్టర్ డి.గుణశేఖరన్ లాంఛనంగా పరస్పరం మార్చుకున్నారు. ఈ సందర్భంగా ఆ ఇద్దరు ప్రముఖులు మాట్లాడుతూ, ఈ భాగస్వామ్యాన్ని స్వాగతించారు. విధాన పరిశోధన, పరిపాలన అధ్యయనాలు, నాయకత్వ అభివృద్ధి, సామర్థ్య నిర్మాణాన్ని ప్రోత్సహించడంలో పోలీసు శిక్షణా సంస్థలు, విద్యా సంస్థల మధ్య సహకార కార్యక్రమాల ప్రాముఖ్యతను వారు నొక్కి చెప్పారు.ప్రజా విధానం, పరిపాలన, నాయకత్వం, చట్ట అమలు పద్ధతులు వంటి కీలక రంగాలలో జ్ఞాన మార్పిడిని సులభతరం చేయడం, సామర్థ్యాన్ని పెంపొందించడం ఈ భాగస్వామ్యం యొక్క లక్ష్యం. ఈ సహకారంలో భాగంగా, రెండు సంస్థలు కలిసి పోలీసు అధికారులు, సిబ్బంది కోసం శిక్షణా కార్యక్రమాలు, కార్యశాలలు, చర్చాగోష్ఠులు, సమావేశాలను నిర్వహిస్తాయి. పోలీసు అకాడమీలోని శిక్షణా కార్యక్రమాలకు కె.ఎస్.పి.పి. అధ్యాపకులు తమ విద్యా నైపుణ్యాన్ని అందిస్తారు. అదే సమయంలో ఈ అవగాహన ఒప్పందం అధ్యాపకులు, నిపుణులు, వనరుల వ్యక్తుల మార్పిడికి కూడా వీలు కల్పిస్తుంది. ఈ సహకారం సైబర్ చట్టం, సైబర్ భద్రత, మానవ హక్కులు, రాజ్యాంగ చట్టం, ప్రజా విధానం, పరిపాలన, నాయకత్వం, నిర్వహణ వంటి కీలక రంగాలపై దృష్టి సారిస్తుంది. ఈ చొరవ, వృత్తిపరమైన విద్యను బలోపేతం చేయడానికి, సమకాలీన పరిపాలన, పోలీసింగ్ సవాళ్లకు అంతర్-విషయ విధానాలను ప్రోత్సహించడానికి ఉన్న ఉమ్మడి నిబద్ధతను ప్రతిబింబిస్తుంది.తొలుత, తెలంగాణ పోలీసు అకాడమీ డిప్యూటీ డైరెక్టర్ (ఇన్-సర్వీస్) జి.కవిత స్వాగతోపన్యాసం చేస్తూ, వృత్తి విద్యాభ్యాసం, ప్రజా విధాన భాగస్వామ్యాన్ని పెంపొందించడంలో సంస్థాగత భాగస్వామ్యాల ప్రాముఖ్యతను ప్రధానంగా ప్రస్తావించారు. తెలంగాణ పోలీసు అకాడమీ డిప్యూటీ డైరెక్టర్ (ఓడీ) పి. శ్రీరామమూర్తి వందన సమర్పణతో ఈ కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమానికి కె.ఎస్.పి.పి. తరఫున జనరల్ మేనేజర్ (ప్రోగ్రామ్స్) శివాంగి శర్మ, ప్రోగ్రామ్స్ మేనేజర్ (ఎంపీపీ) శివాంగి పాండే తదితరులు హాజరయ్యారు.

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు.. గండీడ్‌లో రైతులకు సాగు

### సలహాల వెల్లువ వ్యవసాయాభివృద్ధికి శాస్త్రీయ పద్ధతులే మార్గం

### రైతులతో కలిసి అవగాహన సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్ నేతలు, ప్రజాప్రతినిధులు







గండీడ్ .మే .15 (అక్షర కలం )

గండీడ్ మండలంలోని అంకిల్లా రైతు వేదికలో నిర్వహించిన "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" అవగాహన సమావేశం ఉత్సాహభరితంగా జరిగింది. రైతులకు ఆధునిక సాగు పద్ధతులు, పంటల సంరక్షణ, అధిక దిగుబడులు సాధించే మార్గాలపై శాస్త్రవేత్తలు విలువైన సూచనలు చేశారు. ఈ కార్యక్రమానికి గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనంత లక్ష్మారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, సర్పంచుల సంఘం అధ్యక్షులు భగవంతరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. రైతులు శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులను అవలంబించి ఆర్థికంగా బలపడాలని వారు సూచించారు. సమావేశంలో వివిధ గ్రామాల సర్పంచ్‌లు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, రైతు ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను శాస్త్రవేత్తల దృష్టికి తీసుకెళ్లగా, వాటి పరిష్కార మార్గాలపై వారు సమగ్రంగా వివరించారు. వ్యవసాయ రంగంలో కొత్త సాంకేతికతలను రైతులకు చేరవేయడంలో ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని పాల్గొన్న నాయకులు అభిప్రాయపడ్డారు.

# బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ ప్రవేశాలకు పారదర్శకంగా లక్కీడ్రా



జోగులాంబ గద్వాల జిల్లా అక్షర కలం ప్రతినిధి

శుక్రవారం ఐడీఓసీ తమ ఛాంబర్ నందు గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 2026-27 విద్యా సంవత్సరానికి బెస్ట్ అవైలబుల్ స్కూల్స్‌లో ప్రవేశాల కోసం లక్కీ డ్రా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందన్నారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్‌లో ప్రవేశాల కోసం వచ్చిన దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిశీలించి లక్కీ డ్రా పద్ధతిలో ఎంపిక చేపట్టామని తెలిపారు.మూడవ తరగతిలో 3 సీట్లు,ఐదవ తరగతిలో 2 సీట్లు,ఎనిమిదో తరగతిలో 1 సీటు కలిపి మొత్తం 6 సీట్ల భర్తీకి లక్కీ డ్రా నిర్వహించినట్లు పేర్కొన్నారు.ఇందుకు మొత్తం 12 దరఖాస్తులు అందినట్లు తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో పూర్తి పారదర్శకతతో డ్రా నిర్వహించినట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ రాజశేఖర్, హెచ్‌డబ్ల్యూఓ పవన్ కుమార్,విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి

### నిరుద్యోగులు లక్ష్యాలకు అనుగుణంగా చదవాలి.

### జిల్లా గ్రంథాలయం అభివృద్ధికి కృషి.

### లైబ్రరీ డే లో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్.

జోగులంబ గద్వాల జిల్లా అక్షర కలం ప్రతినిధి

గ్రంథాలయంలోని పత్రికలు, పుస్తకాలను పాఠకులు, విద్యార్థులు, నిరుద్యోగులు చదివి సద్వినియోగం చేసుకోవాలని, గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేస్తానని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల షెడ్యూల్లో భాగంగా నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాల్లో శుక్రవారం లైబ్రరీ డే సందర్భంగా గద్వాలలోని జిల్లా గ్రంథాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ముందుగా సరస్వతి దేవి చిత్రపటానికి పూజలు నిర్వహించి, రిబ్బన్ కట్ చేసి పుస్తక ప్రదర్శనను ప్రారంభించారు. లైబ్రరీలో వివిధ విభాగాలను పరిశీలించిన కలెక్టర్ విద్యార్థులకు, నిరుద్యోగులకు అవసరమైన అప్డేట్ పుస్తకాలను తెప్పిస్తామన్నారు. విద్యార్థులు ఒక కమిటీగా ఏర్పడి తమకు కావాల్సిన పుస్తకాల లిస్ట్ రాసి ఇవ్వాలన్నారు. గ్రూప్స్, బ్యాంకింగ్, టీచర్, తదితర ఉద్యోగాలకు సాధన చేస్తున్న నిరుద్యోగులు పక్కా ప్రణాళికతో లక్ష్యాలకు అనుగుణంగా చదివితే పోటీ పరీక్షల్లో విజయం సాధిస్తారన్నారు. ఒకే నోటిఫికేషన్ కోసం కాకుండా నిరుద్యోగులు తాము చదివిన కోర్సులకు రిలేటెడ్ గా ఉండే ఇతర ఉద్యోగాల కోసం కూడా సాధన చేస్తే ప్రయోజనం ఉంటుందనీ సూచించారు. గ్రంథాలయ పక్కా భవన నిర్మాణం పూర్తయ్యే వరకు ప్రస్తుతం నిర్వహిస్తున్న గ్రంథాలయాన్ని సమీపంలో ఉన్న పాత కోర్టు భవనంలోకి మార్చడానికి సంబంధిత అధికారులతో మాట్లాడతానన్నారు. ప్రస్తుతం ఉన్న గ్రంథాలయంను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. నూతన భవన నిర్మాణానికి ప్రస్తుతం ఉన్న నిధులేకాక ఎంపీ నిధులతో పాటు కలెక్టర్ నిధులను కూడా మంజూరు చేస్తామన్నారు. టాయిలెట్స్, ఫ్యాన్లు, లైట్లు, కంప్యూటర్స్ అప్డేట్, ఇంటర్నెట్, ఇన్వర్టర్, తదితర సమస్యలను పలువురు నిరుద్యోగులు తన దృష్టికి తీసుకొచ్చినందున పరిష్కరిస్తామన్నారు. మరుగుదొడ్ల సమస్య తీవ్రంగా ఉండడంతో అందుబాటులో ఉన్న నిధులతో త్వరలోనే నిర్మిస్తామన్నారు. గ్రంథాలయంకు వచ్చే పాఠకులు తప్పనిసరిగా రిజిస్టర్లో సంతకాలు పెట్టాలని, లైబ్రరీ మెంబర్షిప్ కార్డును తీసుకొని సద్వియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు గ్రంథాలయంలోని వివిధ సమస్యలపై కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం కలెక్టర్ గ్రంథాలయ పరిసరాలను పరిశీలించి మరుగుదొడ్లను శుభ్రం చేసేందుకు స్కావెంజర్ ను నియమిస్తామన్నారు. సమీపంలోని నీటిపారుదల శాఖ కార్యాలయాన్ని సందర్శించి అక్కడి ఉద్యోగులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు, డీఈవో విజయలక్ష్మి, లైబ్రేరియన్ రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.



# ఎండల్లో జనగణన విధులు... వెంటనే బడిబాటా?

### ఉపాధ్యాయులపై భారం మోపొద్దు -- జూన్ 12 నుంచి కార్యక్రమం నిర్వహించాలి

### టీఎస్ యుటీఎఫ్ గండీడ్ మండల నాయకుల డిమాండ్




**గండీడ్. మే 15 (అక్షర కలం ):**

రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుత పరిస్థితుల్లో బడిబాట కార్యక్రమాన్ని చేపట్టడం ఉపాధ్యాయులపై అదనపు భారం మోపినట్లేనని టీఎస్ యుటీఎఫ్ గండీడ్ మండల అధ్యక్షుడు గంట శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పగిడ్యాల బోరు కృష్ణయ్య విమర్శించారు. బడిబాట కార్యక్రమాన్ని తక్షణమే వాయిదా వేసి జూన్ 12 నుంచి నిర్వహించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. వారు మాట్లాడుతూ ప్రస్తుతం మండుతున్న ఎండల మధ్య ఉపాధ్యాయులు జనగణన (సెన్సస్) విధుల్లో నిమగ్నమై తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అలాంటి సమయంలోనే బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించాలనే నిర్ణయం సరైనది కాదన్నారు. ఒకవైపు ప్రభుత్వ విధులు, మరోవైపు బడిబాట కార్యక్రమం కారణంగా ఉపాధ్యాయులపై తీవ్ర ఒత్తిడి పెరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంపు లక్ష్యంగా నిర్వహించే బడిబాట కార్యక్రమం ఎంతో ముఖ్యమైనదేనని, అయితే దానికి సరైన సమయం, ప్రణాళిక అవసరమని పేర్కొన్నారు. ఉపాధ్యాయులకు కనీస విశ్రాంతి లేకుండా వరుస కార్యక్రమాలు అప్పగించడం వల్ల విద్యా వ్యవస్థపై ప్రతికూల ప్రభావం పడే అవకాశముందని హెచ్చరించారు. ఉపాధ్యాయుల ఓట్లతో గెలిచిన ఎమ్మెల్సీలు ఉపాధ్యాయుల సమస్యలపై స్పందించకపోవడం బాధాకరమని వారు విమర్శించారు. ఉపాధ్యాయుల సంక్షేమం, పని భారం, విధుల నిర్వహణలో ఎదురవుతున్న ఇబ్బందులపై ప్రభుత్వం దృష్టి సారించాలని కోరారు. వెంటనే బడిబాట కార్యక్రమాన్ని వాయిదా వేసి జూన్ 12 నుంచి ప్రారంభించేలా నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# బక్రీద్ వేళ అక్రమ పశు రవాణాపై పోలీసుల ఉక్కుపాదం

### నవాబుపేట్‌లో దాడులు.. కేసులు నమోదు.. పశువుల స్వాధీనం

### జంతు హింస, అక్రమ వధలపై కఠిన చర్యలు తప్పవన్న పోలీసులు

**మహబూబ్‌నగర్. మే 15.(అక్షర కలం) :**



బక్రీద్ పండుగ నేపథ్యంలో జిల్లాలో పశువుల అక్రమ రవాణా, అక్రమ వధలు మరియు సరఫరాపై మహబూబ్‌నగర్ జిల్లా పోలీసులు ఉక్కుపాదం మోపారు. జిల్లా ఎస్పీ డి. జానకి, ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లావ్యాప్తంగా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి విస్తృత తనిఖీలు చేపడుతున్నారు. పండుగను పురస్కరించుకుని చట్టవిరుద్ధ కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయాలని పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు అమలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో గురువారం నమ్మదగ్గ సమాచారం అందుకున్న నవాబుపేట్ పోలీస్ స్టేషన్ సిబ్బంది మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. రైతుల వద్ద నుంచి పశువులను కొనుగోలు చేసి ఇతరులకు విక్రయించేందుకు, అలాగే అక్రమ వధ కోసం తరలించేందుకు సిద్ధంగా ఉంచినట్లు సమాచారం రావడంతో పోలీసులు వెంటనే రంగంలోకి దిగారు. తనిఖీల సందర్భంగా కొందరు వ్యక్తులు చట్టవిరుద్ధంగా పశువులను తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు గుర్తించిన పోలీసులు వారిపై కేసులు నమోదు చేసి ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు వెల్లడించారు. తరలింపునకు సిద్ధంగా ఉంచిన పశువులను స్వాధీనం చేసుకుని వాటిని సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు తెలిపారు. ఈ ఘటనపై పూర్తి స్థాయి దర్యాప్తు కొనసాగుతోందని పేర్కొన్నారు. జిల్లాలో పశువుల అక్రమ రవాణా, జంతు హింస, అక్రమ వధలు వంటి చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అదనపు ఎస్పీ హెచ్చరించారు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండి ఇటువంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలపై సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. బక్రీద్ సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణతో పాటు చట్టబద్ధమైన విధానాల అమలుపై జిల్లా పోలీసులు ప్రత్యేక దృష్టి సారించినట్లు అధికారులు వెల్లడించారు.

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

**కోయిలకొండ. మే 15 .(అక్షర కలం) :**



అంకిల్ల గ్రామ రైతు వేదికలో "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం మరియు వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, నూతన వంగడాలు, సమగ్ర ఎరువుల నిర్వహణపై శాస్త్రవేత్తలు ప్రత్యక్షంగా అవగాహన కల్పించారు. వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు డాక్టర్ నర్సయ్య, డాక్టర్ పరిమళ పాల్గొని పరిశోధనల ద్వారా వచ్చిన ఫలితాలను క్షేత్రస్థాయిలో రైతులకు వివరించారు. ఖరీఫ్ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని అధిక దిగుబడులు ఇచ్చే నూతన రకాలపై రైతులకు సూచనలు అందించారు. ముఖ్యంగా ఆరుతడి వరి సాగు వల్ల నీటి వినియోగం తగ్గడంతో పాటు అధిక లాభాలు పొందవచ్చని డాక్టర్ పరిమళ వివరించారు. డాక్టర్ నర్సయ్య మాట్లాడుతూ సమగ్ర ఎరువుల నిర్వహణపై రైతులకు సూచనలు చేశారు. యూరియా అధిక వాడకం వల్ల నేల సారవంతత తగ్గిపోతుందని, మోతాదుకు మించి రసాయన ఎరువులు వినియోగించడం వల్ల పంటలతో పాటు పర్యావరణానికి కూడా నష్టం కలుగుతుందని తెలిపారు. విత్తనాల కొనుగోలులో నాణ్యతను పరిశీలించాలని, ధృవీకరించిన విత్తనాలనే ఉపయోగించాలని సూచించారు. భూగర్భ జలాల పరిరక్షణ కోసం సాగునీటి వినియోగంలో జాగ్రత్తలు తీసుకోవాలని, పంటల మార్పిడి విధానాన్ని పాటించడం ద్వారా నేల ఆరోగ్యం మెరుగుపడుతుందని వివరించారు. సహజ వ్యవసాయం, పర్యావరణ పరిరక్షణ, ఖర్చులు తగ్గించే సాగు విధానాలపై కూడా రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంకిల్ల గ్రామ సర్పంచ్ సంపత్ కుమార్, డీఎం పౌర సరఫరాలు రవి, ఏఈవో ఎస్. జగదీశ్వర్‌తో పాటు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# రాబోయే బక్రీద్ పండుగ నేపథ్యంలో జిల్లా సరిహద్దుల్లో విస్తృత తనిఖీలు

### జిల్లా సరిహద్దు చెక్‌పోస్టును ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**జగిత్యాల మే 15 (అక్షర కలం)**




రాబోయే బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లాలో శాంతిభద్రతలు భద్రంగా కొనసాగేందుకు, పశువుల అక్రమ రవాణా మరియు గోవధ నివారణ పై ప్రత్యేక దృష్టి సారించినట్లు జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్ తెలిపారు. జిల్లా సరిహద్దు ప్రాంతాల్లో విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నామని, ఎలాంటి అక్రమ కార్యకలాపాలకు ఆస్కారం లేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా సరిహద్దులో ఏర్పాటు చేసిన రాయపట్నం, రాజారాం పల్లె, చిల్వకోడూర్ చెక్‌పోస్టును జిల్లా ఎస్పీ గారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీల సమయంలో విధుల్లో ఉన్న పోలీస్ అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. జిల్లాలోకి ప్రవేశించే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, ముఖ్యంగా పశువులను తరలిస్తున్న వాహనాల పత్రాలను పూర్తిగా పరిశీలించాలని ఆదేశించారు. ప్రతి వాహనానికి సంబంధించిన వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. పశువులను అక్రమంగా తరలించే వాహనాల తనిఖీల విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం వహించకూడదని ,అనుమానాస్పదంగా సంచరించే వాహనాలు, వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఉంచాలని, రాత్రి వేళల్లో మరింత అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు. అక్రమంగా గోవులను రవాణా చేస్తున్నారనే పేరుతో కొందరు వ్యక్తులు లేదా సంఘాలు బృందాలుగా ఏర్పడి చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవడం, అల్లర్లు సృష్టించడం వంటి చర్యలకు పాల్పడే వారిపై కూడా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. చట్టాన్ని అమలు చేసే బాధ్యత పూర్తిగా పోలీసు శాఖదేనని, ఎవరూ స్వచ్ఛందంగా చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దని అన్నారు. జిల్లాలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ఎలాంటి చర్యలనైనా ఉపేక్షించబోమని, ప్రజలు కూడా పోలీస్ శాఖకు సహకరించి అనుమానాస్పద ఘటనలు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 100 కు సమాచారం అందించాలని కోరారు. ఎస్పి వెంట డిఎస్పి పురుషోత్తం రెడ్డి, ధర్మపురి సి.ఐ రామ్ నరసింహ రెడ్డి, ఎస్. ఐ లు మహేష్, ఉదయ్ కుమార్, కృష్ణ సాగర్, మరియు సిబ్బంది ఉన్నారు.

# రైతుల సమస్య కాంగ్రెస్‌కు, బీజేపీకి పట్టింపు లేదు..

### ఎవరి ధాన్యం వారే తరలించుకోవాల్సిన దుస్థితి నెలకొంది.

### బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి

**జగిత్యాల మే 15 (అక్షర కలం)**

ఆరుగాలం కష్టపడి పండించిన పంట విక్రయించుకో వాడానికి రైతులు పడిగాపులు కాస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి. జిల్లా కేంద్రంలోని బీ ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి మాట్లాడుతూ గత ఏడాది కన్నా మెరుగైన రీతిలో కొనుగోలు చేపట్టాలి. గతేడాది రెండున్నర లక్షల ధాన్యం సేకరిస్తే ఈ ఏడాది లక్ష 20వేలు కొనుగోలు చేశారు. దాన్యం రవాణా చేసేందుకు లారీలు ఎందుకు తగ్గిపోయినాయి. అధికారులకు అవగాహన ఉండాల్సిన అవసరం లేదా..క్వింటాల్ కు అదనపు తూకంతో రైతులు నష్టపోతున్నారు. ధాన్యం రవాణా చేసేందుకు లారీలు కమరుగై,



ట్రాక్టర్లు కనపడుతున్నాయి..తూకం వేసేందుకు గన్ని బ్యాగులు లేవు. ఎవరి ధాన్యం వారే తరలించుకోవాల్సిన దుస్థితి నెలకొంది. జగిత్యాల మార్కెట్ యార్డ్ లో మక్కల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన తర్వాత మంత్రి లక్ష్మణ కుమార్, ఎమ్మెల్యే సైతం సందర్శించారు. వ్యవసాయ మార్కెట్లో మున్సిపల్ నిర్మించిన మూడు మార్కెట్లు అందుబాటులో ఉన్నాయి. ఇక్కడే నిల్వ చేసుకోవచ్చు.. అవసరం ఐతే నేట్టింగ్ వేసుకోవచ్చు అని కలెక్టర్ కు విన్నవించినా..కలెక్టర్ కి పరిస్థితులపై అవగాహన లేకపోతే సలహాలు స్వీకరించండి..మార్కెట్లో వేజ్ నాన్ వెజ్ మార్కెట్ల నిర్మాణం బిల్లులు రాలేదని కాంట్రాక్టర్ సిమెంట్, స్టీల్ నిల్వ చేశారు. ఆరు నెలలు గడుస్తున్న స్పందన లేదు..ప్రైవేట్ కాంట్రాక్టర్ సామాగ్రి నిల్వ చేసేందుకు రైతుల ను ఇబ్బంది పెడతారా అని ప్రశ్నించారు. మార్కెట్ ను మంత్రి లక్ష్మణ్ కుమార్ సైతం పరిశీలించారు. ధాన్యం తూకంలో జాప్యం..రవాణాలో, అన్లోడింగ్ ఆలస్యనికి పాలన అధికార యంత్రాంగమే బాధ్యులు..నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు..ఎంత మంది అధికారుల పై చర్యలు తీసుకున్నారని ప్రశ్నించారు కేంద్రీయ విద్యాలయం కేంద్రం కేటాయించిందిస్థలం కేటాయించడం రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత..రైతుల సమస్య కాంగ్రెస్ కు, బీజేపీ కి పట్టింపు లేదు.. ఎమ్మెల్యే స్థలం కేటాయింపు కోసం మంత్రులకు ఉత్తరాలు రాసినా అంటే.. ప్రేమ సందేశాల లేఖల పెద్ద ఎద్దేవా చేశారు. ఎమ్మెల్యే 24 గంటలు ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో కాపాడుతుంటాడు...వాలంతరీ కి ముఖ్యమంత్రి చైర్మన్..ప్రజా అవసరాల కోసం స్థలాన్ని వినియోగించే అధికారం సీఎం కు ఉంది..సీఎం రేవంత్ రెడ్డి విచక్షణ అధికారంతో రాజేంద్ర నగర్ లోని వ్యవసాయ కళాశాల స్థలాన్నీ జ్యుడిషియల్ కు 100 ఎకరాలు కేటాయించారు. స్థలం కేటాయించాలని నేను మంత్రికి రాసిన..అని జీవన్ రెడ్డి గుర్తు చేశారు. ధన్యం సేకరణ పై ఎం పీ అరవింద దృష్టి పెట్టాలి కలెక్టర్ తో సమీక్షించాలి. కేంద్రీయ విద్యాలయం స్థలం కేటాయించాలని ఎం పీ అరవింద నేరుగా సి ఎం ను కలవాలి..మోదీ రేవంత్ రెడ్డి బడే బాయి.. చోటే భాయి అని మాట్లాడుకుంటున్నారు..ఎమ్మెల్యే లేఖలతో పని కాదు.. సీఎం రేవంత్ రెడ్డి ను కలిస్తే అర నిమిషంలో మంజూరు ఇస్తారు..ఎమ్మెల్యే కేంద్రీయ విద్యాలయం కోసం స్థలం కేటాయింపు పోరాడి సాధించినట్టు ఎమ్మెల్యే వ్యవహరిస్తున్నారు. ఎమ్మెల్యే చిత్తశుద్ధిని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు

# ధన్వాడ మండలం కిష్టాపూర్ గ్రామంలో కొత్త గ్రామ పంచాయతీ భవన్ పనులు పూర్తైనా ప్రారంభం ఆలస్యమే ;

**(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్,మే 15)**

ధన్వాడ, 15 మే 2026: ధన్వాడ మండలం కిష్టాపూర్ గ్రామంలో ఇటీవలే నిర్మించిన గ్రామ పంచాయతీ భవన్ నిర్మాణ పనులు పూర్తయి అయ్యాయని స్థానికులు తెలిపారు. కానీ మెయింటెనెన్స్ లేకపోవడం, భవనం సరిగా శుభ్రపరిచకపోవడం కారణంగా దీనిలో ఉపయోగం తడబడుతూ పడి భవనం బుజు, మట్టితో అలమలై బురదగా మారిందని గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామ వాసుల ప్రకారం అధికారులకు అనేకసార్లు సమస్యను తెలియజేశారు; కానీ ఇప్పటి వరకు స్పందన లేదని ఆవేదన వ్యక్తంగా చెప్పారు. పంచాయతీ కార్యాచరణ అధికారంగా ప్రారంభం కావలసినంతగా శుభ్రత, పరికరాల సరఫరా లేకపోవడంతో కార్యక్రమాలు నిలిపివేయబడటం లేదా అంతరాయాలు కలిగడం వంటి పరిస్థితులు ఎదురవుతున్నాయని ప్రజలు అంటున్నారు. స్థానిక వారు కలెక్టర్, మండల అధికారులు తక్షణమే పరిష్కారం తీసుకోవాలని, భవనాన్ని శుభ్రపరిచి, అవసరమైన మెయింటెనెన్స్ పూర్తి చేసి అధికారికంగా ప్రారంభించడంపై చొరవ చూపాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ మేరకు స్థానిక నేతలు, వలంటీర్ గ్రూపులు కలెక్టర్ కార్యాలయం వంకింపు పత్రాలతో దరఖాస్తు పంపినట్టు సమాచారం. అధికారుల స్పందన కోసం కాల్ చేశాము; సంబంధిత అధికారులు ఇప్పటివరకు వ్యాఖ్యలు ఇవ్వలేదని తెలిపారు. ప్రజలకు ఎప్పుడైనా ప్రారంభ స్వీకారం మరియు సేవలు అందుబాటులోకి రానుందో తదుపరి అధికారిక ప్రకటనలో తెలియజేస్తామని అధికారులు చెప్పతారో లేదో తెలియాలన్నారు.



# ధన్వాడ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నూతన కమిటీ ఎన్నిక...

### నూతన కమిటీకి ఘన సన్మానం..

### యమునోని పల్లి గ్రామ సర్పంచ్ భారతి సచిన్ అధ్వారంలో ఘన సన్మానం....

**(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్,మే 15)**

నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల కేంద్రంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నూతన కమిటీకి శుక్రవారం నాడు సంఘం కార్యాలయం వద్ద సంఘం సభ్యుల ఆధ్వర్యంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ధన్వాడ పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడిగా



అచ్చిబాబు ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా సాయిబాబా, కార్యదర్శిగా సందరాజు ఎన్నికయ్యారు. అదేవిధంగా డైరెక్టర్లుగా రాము, బాలరాజు, బాలయ్య ,అశ్విని మంజుల నీరటి బాబాలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం సంఘం సభ్యుల ఆధ్వర్యంలో శాలువాలో పూలమాలతో ఘన సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ధన్వాడ మండల పరిధిలోని యమునోనిపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ భారతి సచిన్, ఎద్దుల రాఘవేంద్ర, నారాయణ,అదేవిధంగా మాజీ చైర్మన్ రామచంద్రయ్య ఉపాధ్యక్షులకు కమిటీ డైరెక్టర్లకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. సంఘం సభ్యులకు శాలువాలతో పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు పి వెంకటేష్, శివరాములు రామచంద్రయ్య,నరేష్, నాగరాజు కథలప్ప మంజుల లక్ష్మి రాములు బాలరాజు పాల్గొన్నారు.



## ధన్వాడ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం కొత్త కమిటీని ఘనంగా సన్మానించారు.



(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్,మే 15)

ధన్వాడ మండల కేంద్రంలోని సంఘం ఎన్నికల సందర్భంగా, మాజీ గ్రామ సర్పంచ్ సచిన్ భారతి ఆధ్వర్యంలో కొత్త కమిటీ సభ్యులందరికి శాలువులు, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. అనంతరం సంఘం తరఫున సచిన్‌కు కూడా ప్రత్యేకంగా సన్మానం నిర్వహించగా, ఆయనకు సంఘం ప్రతినిధులు ప్రశంసలు తెలిపారు.కార్యక్రమంలో సచిన్, రాఘవేంద్ర, సిపిఎం వెంకటేష్, భారతి (స్కూల్ కరెస్పాండెంట్ నారాయణ), మాజీ కమిటీ ప్రతినిధులు, మత్స్య సహకార సంఘం సభ్యులు మరియు ప్రాంతీయ ప్రజలు పాల్గొన్నారు.

## బండి భగీరథ వెంటనే అరెస్టు చేయాలి




అక్షర కలం సిద్దిపేట మే 15:

బండి భగీరథ అంశంపై సమగ్ర విచారణ జరపాలని సీనియర్ ఉద్యమకారుడు సత్తయ్య మాట్లాడుతూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కొడుకు బండి సాయి భగీరథ పై ఒక మైనర్ బాలికపై లైంగిక వేధింపులు అత్యాచారం ఆరోపణలపై సమగ్ర విచారణ జరపాలని బండి భగీరథ దోషిగా తేలితే కఠినంగా శిక్షించాలని ప్రజా సంఘాలు ఆరోపించారు హైదరాబాద్‌లోని పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఒక 17 ఏళ్ల బాలిక కుటుంబం ఫిర్యాదు చేయడానికి వెళ్తే పిర్యాదు తీసుకోవడానికి తాత్సారం చేయడంతో పాటు కేసు తీవ్రతను నీరుగార్చే ప్రయత్నం చేసిన పోలిసులను సస్పెండ్ చేయాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేశారు.పోక్సో (గూజుూ) చట్టం కింద కేసు నమోదైనట్లు మీడియా సాధనాల్లో వస్తున్న వార్త కథనాల ఆధారంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీనియర్ మహిళా పోలీస్ అధికారితో ప్రత్యేక దర్యాప్తు చేపట్టినట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర డిజిపిని ఆదేశించినట్లు మీడియా సాధనాల్లో వస్తున్న దృష్ట్యా బండి భగీరథ అంశంపై సమగ్ర విచారణ జరపాలని వివిధ ప్రజాసంఘాలు డిమాండ్ చేశారు. ఈరోజు సిద్దిపేట అంబేద్కర్ సర్కిల్లో అన్ని ప్రజా సంఘాలు కలిసి ప్రెస్ మీట్ పెట్టి మాట్లాడుతూ చట్టం భారత పౌరులందరిని సమానంగా చూడాలని భారత రాజ్యాంగం చెపుతుంటే, చట్టం అధికార పార్టీ రాజకీయ కుటుంబాలకు, ధనవంతులకు ఒక న్యాయం ,పేద, మధ్యతరగతి, బహుజన శ్రామిక కులాల ప్రజలకు ఒక న్యాయంగా ప్రభుత్వ యంత్రాంగం చూడడం అత్యంత ఆందోళన కలిగిస్తోందని ప్రజా సంఘాలు ఆందోళన వ్యక్తం చేశారు.బండి భగీరథ అంశంపై తెలుగు రాష్ట్రాలతో పాటు యావత్ భారతదేశం దృష్టిని ఆకర్షించిందని, ఒక అమ్మాయికి సంబంధించిన అంశం కాబట్టి రాజకీయ పార్టీల ఇష్టాఇష్టాలతో సంబంధం లేకుండా వాస్తవాలు ఏమిటో పౌర సమాజానికి తెలియజేసే భాధ్యత రాష్ట్ర ప్రభుత్వం నియమించిన దర్యాప్తు సంస్థ పై ఉందని సీపీఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ పార్టీ నాయకులు ఎస్.వి.శ్రీకాంత్ మరియు ప్రజా సంఘాల నాయకులు కొమ్ము దుర్గరములు, తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు దెబ్బట ఆనంద్,డేవిడ్ లు తెలిపారు.

## ప్రజల పక్షాన ఆరు గ్యారెంటీలపై ప్రశ్నిస్తే కేసుల

అక్షర కలం సిద్దిపేట మే 15:

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల కి ఇచ్చిన ఆరు గ్యారెంటీలు 420 హామీలు అమలు చేయాలని సోషల్ మీడియా కదా ప్రశ్నిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను,ప్రతిపక్ష నాయకులపై చేస్తున్న దాడులను సోషల్ మీడియాలో ప్రశ్నిస్తున్న బి ఆర్ స్ పార్టీ సీనియర్ నాయకులు ఎడ్ల సోమిరెడ్డి పై కేసులుపెట్టిప్రశ్నించేగొంతులనుఅణిచివేయాలని, భయభ్రాంతులకు గురి చేస్తున్న కాంగ్రెస్ నాయకులనుహెచ్చరిస్తున్నాము.మీ ఉడుత



ఊపుల్లకు, పిట్ట బెదిరింపులకు భయపడేది లేదని ప్రతిపక్ష నాయకులుగా ప్రజల సమస్యలపై బారాబర్ ఏప్పటికి పోరాటం చేస్తామని అలాగే ఎడ్ల సోమిరెడ్డిగురించి ఎవరైనా తప్పుగా మాట్లాడితే వారి నాలిక కోస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ స్ పార్టీ సీనియర్ నాయకులు అనగోని పర్శరాములు గౌడ్,కర్ణకంటి వేణు,బి ఆర్ స్ వి నాయకులు చింటు గౌడ్, ఇమ్రాన్, సుండు పర్శ రాములు, ఆకుల రాజు, పాల్గొన్నారు

# తక్షణమే జిలుగు మరియు పచ్చి రొట్ట విత్తనాలను రైతులకు అందుబాటులోకి తేవాలి

అక్షర కలం సిద్దిపేట మే 15:



శుక్రవారం రోజు ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాల సాయిరాం.ఆత్మ కమిటీ తాజా మాజీ చైర్మన్ లక్కరసు ప్రభాకర్ వర్మ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వర్షాకాల సాగు ప్రారంభమవుతున్న తరుణంలో జీలుగు జనుము అందుబాటులో లేక రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో పశువుల మేత కొరత రోజురోజుకూ పెరుగుతోంది.ఈ నేపథ్యంలో రైతులకు ఎంతో ఉపయోగపడే జిలుగు మరియు పచ్చి రొట్ట విత్తనాలు మార్కెట్లో అందుబాటులో లేకపోవడం రైతాంగాన్ని తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోంది. వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఈ విత్తనాలను రైతులకు సబ్సిడీపై సరఫరా చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. జిలుగు మరియు పచ్చి రొట్ట పంటలు కేవలం పశువుల మేతకే కాకుండా భూమి సారాన్ని పెంచడంలో కూడా కీలక పాత్ర పోషిస్తాయి. ప్రస్తుతం రైతులు అధిక ఖర్చులతో వ్యవసాయం చేస్తూ ఇప్పటికే అప్పుల బారిన పడుతున్నారు.ఇలాంటి పరిస్థితుల్లో పశువుల పోషణ కూడా భారంగా మారింది. పశువులకు సరైన మేత లేకపోవడంతో పాల ఉత్పత్తి తగ్గిపోతోంది.గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో పాడి పరిశ్రమ ఒక ప్రధాన ఆధారం కావడంతో ఈ సమస్యను ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతగా తీసుకోవాలి.అనేక మండలాల్లో రైతులు విత్తనాల కోసం వ్యవసాయ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా సరైన సమాధానం లభించడం లేదు.కొంతమంది ప్రైవేట్ వ్యాపారులు ఈ పరిస్థితిని ఆసరాగా చేసుకుని అధిక ధరలకు నాసిరకం విత్తనాలను విక్రయిస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనివల్ల రైతులు ఆర్థికంగా నష్టపోవడంతో పాటు దిగుబడులు కూడా తగ్గే ప్రమాదం ఉంది.ప్రభుత్వం వెంటనే జిల్లా వ్యవసాయ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేసి ప్రతి మండల వ్యవసాయ కేంద్రంలో జిలుగు మరియు పచ్చి రొట్టె విత్తనాలను అందుబాటులో ఉంచాలి. అదేవిధంగా రైతు వేదికలు రైతు భరోసా కేంద్రాల ద్వారా గ్రామ స్థాయిలోనే రైతులకు సమాచారం చేరేలా చర్యలు తీసుకోవాలి. చిన్న మరియు సన్నకారు రైతులకు ప్రత్యేక సబ్సిడీపై ఈ విత్తనాలను అందించాలి. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పొచబోయిన శ్రీహరి యాదవ్,మాజీ సర్పంచ్ ఆంజనేయులు,పడిగే ప్రశాంత్ ముదిరాజ్,సుండు పరశురాములు,నవీన్ లు తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ మోడ్ లో ధాన్యం ఆన్ లోడింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలి....

- ధాన్యం దిగుమతులలో రైస్ మిల్లర్ల నిర్లక్ష్యాన్ని సహించం....
- కొనుగోలు కేంద్రాల దగ్గర స్టాక్ ఉన్న ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలి....
- కేంద్రాలకు వచ్చే ధాన్యాంని బట్టి రవాణా శాఖ అధికారులు సరిపడా ట్రక్లను సమాకూర్చాలి.....
- జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్.....

మెదక్ /కొల్చారం మే15(అక్షరకలం):-



జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యం దిగుమతి ప్రక్రియను మిషన్ మోడ్ లో వేగవంతం జరగాలని జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లాలో సాఫీగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ, కొనుగోలు చేసిన ధాన్యం దిగుమతులు , తదితర అంశాలపై అదనపు కలెక్టర్ నగేష్, అదనపు ఎస్పీ విక్రాంత్ సింగ్ ,ఆర్డీవోలు,సివిల్ సప్లై, కోపరేటివ్, తాసిల్దార్లు, ఎంపీడీవోలు, పోలీస్, డి ఆర్ డి ఓ అధికారులతో కలెక్టరేట్ కార్యాలయం నుండి గూగుల్ మీట్ ఏర్పాటు చేసి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం వరి ధాన్యం కేంద్రాలను ఏర్పాటు చేసి నిబంధనల మేరకు కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో జిల్లాలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు త్రాగునీరు, ఇతర మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసి నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసి కేటాయించిన రైస్ మిల్లులకు, గోదాములకు తరలించడం జరుగుతుందనితెలిపారు.జిల్లాలో రైతులు ఇబ్బందులు పడకుండాకేంద్రాలకు వచ్చే ధాన్యాంని బట్టి రవాణా శాఖ అధికారులు సరిపడా ట్రక్లను సమకూర్చాలన్నారు. వరి కొనుగోలు, దిగుమతి ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని, ప్రస్తుతం కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిషన్ మోడ్ లో మిల్లులకు తరలించాలని, ధాన్యం దిగుమతుల విషయంలో మిల్లర్లు నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం రవాణా విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.కొనుగోలు కేంద్రాల్లో తూకం, రవాణా, గన్నీ బ్యాగుల సరఫరా, హమాలీల ఏర్పాటు వంటి అంశాల్లో అలక్ష్యంగా వ్యవహరించకూడదన్నారు.రైస్ మిల్లులు, గోదాములకు తరలించబడిన ధాన్యాన్ని వేగంగా దిగుమతి చేసుకోవాలని, అవసరమైతే హమాలీల సంఖ్యను పెంపొందించుకోవాలని తెలిపారు. కార్మిక శాఖ సహాయ కమిషనర్ ఆధ్వర్యంలో హమాలీలను ఏర్పాటు చేయడం జరిగిందని, వరి ధాన్యం దిగుమతి త్వరితగతిన చేపట్టాలని తెలిపారు. రోజుకు కనీసం 10 నుంచి 15 లారీల ధాన్యాన్ని దిగుమతి చేయాలని తెలిపారు. ఈ గూగుల్ మీట్లో జిల్లా పౌరసరఫరాల అధికారి నిత్యానంద్, డిఎం సివిల్ సప్లై జగదీష్, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చిల్లపల్లి గ్రామంలో చోరీ ఘటన...

- ఘటనాస్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు.....

మెదక్/ కొల్చారం మే 15(అక్షరకలం):-



మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చిల్లపల్లి గ్రామంలో గురువారం అర్ధరాత్రి చోరీ ఘటన చోటుచేసుకుంది. గ్రామంలోని తాళాలు వేసి ఉన్న నాలుగు ఇండ్లలో గుర్తుతెలియని దుండగులు చోరీకి పాల్పడ్డారు. ఇంట్లో ఉన్న నగదు, బంగారు ఆభరణాలు, విలువైన వస్తువులను అపహరించినట్లు బాధితులు తెలిపారు.ఘటన విషయం తెలుసుకున్న వెంటనే మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఘటనాస్థలానికి చేరుకుని చోరీ జరిగిన ఇండ్లను పరిశీలించారు. ప్రతి ఇంటిని సందర్శించి పరిస్థితులను తెలుసుకున్నారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడి జరిగిన ఘటనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, బాధితులకు పోలీసులు అండగా ఉంటారని, నిందితులను త్వరలోనే గుర్తించి అరెస్ట్ చేస్తామని భరోసా ఇచ్చారు. చోరీ ఘటనపై క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్ సహాయంతో ఆధారాలను సేకరిస్తున్నామని తెలిపారు. గ్రామ పరిసర ప్రాంతాల్లోని సీసీ కెమెరా ఫుటేజ్‌ను పరిశీలిస్తూ ప్రత్యేక బృందాలతో దర్యాప్తు కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. అదేవిధంగా గ్రామాల్లో రాత్రి పహారాను మరింత పెంచాలని అధికారులను ఆదేశించిన ఎస్పీ, అనుమానాస్పద వ్యక్తుల సమాచారం వెంటనే పోలీసులకు అందించాలని ప్రజలను కోరారు. గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎస్పీ సూచించారు. గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా చోరీలు, అనుమానాస్పద వ్యక్తుల కదలికలను గుర్తించడం సులభమవుతుందని తెలిపారు. కావున ప్రతి గ్రామంలో ప్రజలు తమ భద్రత కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అలాగే శుభకార్యాలు లేదా ఇతర పనుల నిమిత్తం ఇంటికి తాళం వేసి వెళ్లే సమయంలో ఇంట్లో నగదు, బంగారు ఆభరణాలు వంటి విలువైన వస్తువులు ఉంచరాదని తెలిపారు. వీలైతే వాటిని తమ వెంట తీసుకెళ్లాలని, లేకపోతే నమ్మకస్తులైన వ్యక్తుల వద్ద గాని లేదా బ్యాంకు లాకర్లలో భద్రపరచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మెదక్ డియస్పీ ప్రసన్న కుమార్, సీఐలు రేణుక రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, కృష్ణమూర్తి, ఎస్ఐలు ప్రవీణ్ రెడ్డి, శంకర్, శంకరంపేట్ పోలీసులు, సిబ్బంది పాల్గొన్నారు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955